మీడియాకు సంబంధించిన అన్ని విషయాల కోసం 9246213493
సహాయ
మీడియా సర్వీసు రి.
3-7-255,మన్సూరాబాద్,ఎల్బీనగర్,హైదరాబాద్-68

www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

నవభూమి

అనుక్షణం
ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక
Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
Navabhoomi daily fallows..
హైదరాబాద్ | 26 శనివారం | అక్టోబర్ 2024 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:3 సంచిక: 40

ట్రంప్ విజయం సాధిస్తే
భారత ఐటీకి కష్టాలు..!

- ఫిలిప్ క్యాపిటల్ సంస్థ నివేదికలో అంశాలు సంచలనం
- రిపబ్లికన్ పార్టీ విజయంతో వీసా విధానాలు కఠినతరం
- ఐటీ కంపెనీలకు పెను సవాళ్లు..భారత్ టెకీలకు కష్టాలు
- భారత్ నుంచి ఆటోమొబైల్ విడిభాగాల ఎగుమతులు నిల్

2

వాషింగ్టన్-నవభూమిబ్యూరో: అమెరికాలో ఎన్నికల తేదీలు దగ్గరపడే కొద్దీ ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లు రానున్న ఫలితాలపై అంచనాలతో అప్రమత్తంగా వ్యవహరిస్తున్నాయి.
తాజాగా ట్రంప్ విజయం భారత్‌పై ఎటువంటి ప్రభావం చూపిస్తుందనే అంశంపై ఫిలిప్ క్యాపిటల్ సంస్థ ఓ నివేదికను విడుదల చేసింది. రిపబ్లికన్ పార్టీ విజయంతో వీసా విధానాలు మరింత కఠినతరంగా మారతాయని.. ఇవి ఐటీ కంపెనీలకు సవాళ్లను విసురుతాయని పేర్కొంది. దీంతో కంపెనీలు ఇబ్బందులు తగ్గించుకోవడానికి అత్యధికంగా ఆన్‌సైట్ మార్కెట్లలో స్థానికులనే నియమించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అభిప్రాయపడింది. దీంతోపాటు నియర్ షోర్ డెలివరీ సెంటర్ల సంఖ్యను పెంచాల్సి ఉంటుందని పేర్కొంది.
ఇక ఆటోమొబైల్ రంగంలో భారత్ నుంచి విడిభాగాల ఎగుమతులు తగ్గుముఖం పట్టొచ్చని పేర్కొంది. ట్రంప్ విద్యుత్తు వాహనాలకు ఇన్సెంటివ్‌లను తగ్గించే అవకాశాలుండటంతో భారత్ నుంచి ఎగుమతి అయ్యే వాటి స్పేర్‌పార్టులపై స్వల్పకాలం పాటు ప్రతికూల ప్రభావం ఉంటుందని అంచనా వేసింది. అదే సమయంలో హైబ్రీడ్ వాహనాల మార్కెట్ వృద్ధి చెందడంతో కుదురుకుంటుందని తెలిపింది. దీంతోపాటు ట్రంప్ భారీ ఇన్ఫ్రాప్లాన్లతో క్లాస్-8 శ్రేణి ట్రక్కులకు డిమాండ్ పెరగడం భారత ఆటోమొబైల్ స్పేర్ పార్టుల రంగానికి కలిసొస్తుందని చెప్పింది. ఇది కమోడిటీలు, లోహరంగానికి ఇన్ఫ్రాప్లాన్లు బలాన్నిస్తాయని తెలిపింది.
ట్రంప్ అత్యధికంగా శిలాజ ఇంధనానికే ప్రాధాన్యం ఇస్తారని ఈ నివేదిక పేర్కొంది. ఫలితంగా అమెరికాలో ముడిచమురు, గ్యాస్ ఉత్పత్తి గణనీయంగా పెరిగి.. ప్రపంచవ్యాప్తంగా వాటి ధరలు పడిపోవచ్చని విశ్లేషించింది. ఇది రిఫైనరీ రంగానికి, వినియోగదారులకు ప్రయోజనకరంగా ఉంటుందని ఫిలిప్ క్యాపిటల్ వెల్లడించింది.

భారీ నష్టాల్లో
సూచీలు

- రూ.7 లక్షల కోట్లు ఆవిరి..
- నష్టాల్లో ఇండస్ ఇండ్, మహీంద్రా, ఎన్టీపీసీ, ఎల్‌అండ్‌టీ, అదానీ పోర్ట్స్ షేర్లు
- అమెరికా ఎన్నికల ప్రభావంతోనే నష్టాలు

2



ముంబయి-నవభూమిబ్యూరో: గత కొన్ని రోజులుగా మదుపర్లకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్న దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నేడు మరోసారి భారీ నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ దాదాపు 800 పాయింట్లకు పైగా, నిఫ్టీ 300 పాయింట్ల చొప్పున నష్టపోయాయి. బలహీన త్రైమాసిక ఫలితాలు, ఎఫ్ఐఐల అమ్మకాలు భారీ నష్టాలకు కారణమవుతున్నాయి. మధ్యాహ్నం 12.50 గంటల

ఏపీలో దీపావళి నుంచే
ఉచిత గ్యాస్

- 29 నుంచి ఉచిత గ్యాస్ బుకింగ్స్ ప్రారంభం
- 48 గంటల్లో నగదు జమ: మంత్రి నాదెండ్ల
- ఆయిల్ కంపెనీలకు రూ.894 కోట్లు అందిస్తాం
- 29న ఆయిల్ కంపెనీలకు చెక్కులు అందజేత

2

అమరావతి-నవభూమిబ్యూరో: ఆంధ్రప్రదేశ్‌లో దీపావళి నుంచి ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ పథకానికి సంబంధించిన వివరాలను పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరించారు. ఈనెల 29 నుంచి ఉచిత గ్యాస్ బుకింగ్స్ ప్రారంభమవుతాయని చెప్పారు. ఆ రోజు ఉదయం 10 గంటల నుంచి బుక్ చేసుకోవచ్చన్నారు.
"సిలిండర్ బుక్ చేసుకోగానే ప్రజలకు ప్రభుత్వం నుంచి సమాచారం వెళ్తుంది. 24 నుంచి 48 గంటల్లో సిలిండర్‌ను అందిస్తామని ఆయిల్ కంపెనీలు చెప్పాయి. పట్టణాల్లో అయితే 24 గంటల్లోనే సరఫరా

'ఫార్మా' ప్రజాభిప్రాయ సేకరణలో
ఉద్రిక్తత

- విలేజ్ ప్రజాభిప్రాయ సేకరణలో ఉద్రిక్త పరిస్థితి
- దుద్యాల మండలం రోటిబండతండాలో
- ఫార్మా విలేజ్‌కు వ్యతిరేకంగా స్థానికులు ధర్నా
- ఫార్మా విలేజ్‌ను వ్యతిరేకిస్తూ ఆత్మహత్యాయత్నం

2

వికారాబాద్-నవభూమిబ్యూరో: ఫార్మా విలేజ్ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. దుద్యాల మండలం రోటిబండతండాలో ఫార్మా విలేజ్‌కు వ్యతిరేకంగా స్థానికులు ధర్నా చేపట్టారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడి కారుపై రాళ్ల దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో ఆయనకు స్వల్ప గాయాలయ్యాయి. మిగతా 2లో

ఉచిత ఇసుక విధానం
మరింత సరళం

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- ఉచిత ఇసుక పాలసీ 2024లో సీనరేజి ఫీజు మాఫీ
- ఎలాంటి రుసుము చెల్లించకుండ ఇసుకను
- నిర్మాణ అవసరాలకు తీసుకు వెళ్ళేలా ఆదేశాలు

2

అమరావతి-నవభూమిబ్యూరో: ఉచిత ఇసుక విధానాన్ని మరింత సరళం చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఉచిత ఇసుక పాలసీ 2024లో సీనరేజి ఫీజు మాఫీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఈ మేరకు మైన్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా జీవో జారీ చేశారు. ఉచిత ఇసుక పాలసీపై ఈ నెల 21న జరిగిన సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలను అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఎటువంటి రుసుము చెల్లించకుండ ఇసుకను నిర్మాణ అవసరాలకు తీసుకు వెళ్ళేలా ఆదేశాలు ఇచ్చారు. నిర్మాణ రంగం వలన ఉపాధి

జగన్‌పై విరుచుకుపడ్డ షర్మిల

- వైఎస్సార్ అభిమానులకు షర్మిల 3 పేజీల బహిరంగ లేఖ
- మీడియా జగన్ చేతిలో ఉంది. కాబట్టి ఏదైనా నమ్మించగలరు
- నలుగురు గ్రాండ్ చిల్డ్రన్‌కూ సమాన వాటా.. అది వైఎస్సార్ మ్యాండేట్
  కేవీపీ, వైవీ సుబ్బారెడ్డి, విజయ సాయిరెడ్డి సహా సన్నిహితులందరికీ తెలుసు
- నాన్న బతికి ఉండగా స్థాపించిన సరస్వతి,భారతి సిమెంట్స్, సాక్షి
  మీడియా, క్లాసిక్ రియాలిటీ, యలహంక ప్రాపర్టీ వాటా ఇవ్వాల్సిందే

2

అమరావతి-నవభూమిబ్యూరో: ఏపీ మాజీ సీఎం జగన్‌పై వైఎస్ షర్మిల మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు వైఎస్సార్ అభిమానులకు 3 పేజీల బహిరంగ లేఖ రాశారు. వైఎస్ అభిమానులకు వాస్తవాలు తెలియజేసే ప్రయత్నంలో భాగంగానే ఈ లేఖ రాసినట్లు పేర్కొన్నారు.
'ఈరోజు పొద్దున సాక్షి పేపర్ చూశాను. సాక్షి మీడియా జగన్ మోహన్ రెడ్డి చేతిలో ఉంది. కాబట్టి ఏదైనా నమ్మించగలరు. అయినా వైఎస్సార్ అభిమానులకు అసలు వాస్తవాలు తెలియజేసే ప్రయత్నం నాది. అమ్మ వైఎస్ విజయమ్మ, నాన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి గురించి ఒక పుస్తకం రాశారు. అందులో నాన్న గురించి ప్రత్యేకంగా ఒక మాట రాశారు. 'రాజశేఖర్ రెడ్డికి లోకం అంతా ఒకెత్తయితే.. తన బిడ్డ షర్మిల ఒకెత్తు అని రాశారు. నాన్నకు నేనంటే ప్రాణం. నాన్న నన్ను ఎప్పుడూ ఆడపిల్ల కదా అని చిన్న చేసో, తక్కువ చేసో చూడలేదు. నాన్న బతికి ఉన్నన్ని రోజులూ ఒకే మాట అనేవారు. 'నా' నలుగురు గ్రాండ్ చిల్డ్రన్ నాకు సమానం.

నలుగురు గ్రాండ్ చిల్డ్రన్‌కూ సమాన వాటా.. అది వైఎస్సార్ మ్యాండేట్

వైఎస్సార్ బతికి ఉండగా స్థాపించిన అన్ని కుటుంబ వ్యాపారాల్లో నలుగురు గ్రాండ్ చిల్డ్రన్‌కూ సమాన వాటా ఉండాలి. రాజశేఖర్ రెడ్డి ఉండగా స్థాపించిన అన్ని వ్యాపారాలు కుటుంబ వ్యాపారాలే. అవి జగన్ మోహన్ రెడ్డి సొంతం కాదు. ఉన్న అన్ని కుటుంబ వ్యాపారాలకు జగన్ 'గార్డియన్' మాత్రమే. అన్ని వ్యాపారాలు నలుగురు చిన్న బిడ్డలకు సమానంగా పంచి పెట్టాల్సిన బాధ్యత ఆయనదే. ఇది రాజశేఖర్ రెడ్డి మ్యాండేట్. వైఎస్సార్ ఈ ఉద్దేశం ఆయన బిడ్డలమైన మాకు, ఆయన భార్యకు, కేవీపీ రామచంద్రరావు, వైవీ

సీఎం రేవంత్‌రెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నాం

- మూసీ సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదు
- పేదల ఇళ్ల కూల్చివేతకు మాత్రమే వ్యతిరేకమని
- మూసీ పరివాహక ప్రాంతాల్లోని పేదల ఇళ్లల్లో ఉండేందుకు
- అందుకు మేం సిద్ధమే: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

2

హైదరాబాద్-నవభూమిబ్యూరో: మూసీ సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదని.. పేదల ఇళ్ల కూల్చివేతకు మాత్రమే వ్యతిరేకమని కేంద్రమంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు.
పేదల ఇళ్లను కూల్చే దుర్మార్గపు అలోచనను సీఎం రేవంత్ రెడ్డి విరమించుకోవాలని సూచించారు. 'ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నాం.. మూసీ పరివాహక ప్రాంతాల్లోని పేద ప్రజల ఇళ్లల్లో ఉండేందుకు మేం సిద్ధమే" అన్నారు. సీఎంకు చిత్తశుద్ధి ఉంటే మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించాలని డిమాండ్ చేశారు.
మూసీ సుందరీకరణ-పునరుజ్జీవం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లను కూల్చుతున్న తీరును వ్యతిరేకిస్తూ.. మూసీ బాధితులకు అండగా నిలిచి వారికి భరోసా కల్పించేందుకు ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద భాజపా చేపట్టిన మహాధర్నాలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. ప్రజల కనీస సౌకర్యాలు ముఖ్యమా.. రూ.లక్షల కోట్లు అప్పు చేసి మూసీ సుందరీకరణ ముఖ్యమో సీఎం తేల్చుకోవాలన్నారు. మూసీకి ఇరువైపులా రిటైనింగ్ వాల్ కట్టాలని సూచించారు.

ఎవరి ప్రమేయంతో భూముల బదిలీ?

- ఐఏఎస్ అమోయ్‌కు ఈడీ ప్రశ్నల వర్షం
- రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారం భూదాన్ భూముల బదిలీ వ్యవహారంలో అక్రమాలపై ఈడీ విచారణ

2

హైదరాబాద్-నవభూమిబ్యూరో: సీనియర్ ఐఏఎస్ అధికారి ఆమోయ్ కుమార్‌ను ఈడీ అధికారులు వరుసగా మూడో రోజూ విచారిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారం భూదాన్ భూముల బదిలీ వ్యవహారంలో అక్రమాలకు సంబంధించి ఆరోపణల నేపథ్యంలో ఆయన్ను అధికారులు విచారిస్తున్నారు.
శుక్రవారం ఉదయం 6గంటలకే అమోయ్ కుమార్ ఈడీ కార్యాలయానికి చేరుకున్నారు. 9గంటల నుంచి ఆయన్ను సుదీర్ఘంగా ప్రశ్నిస్తున్నారు. 42 ఎకరాల భూమి బదిలీ చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. విచారణలో భాగంగా అమోయ్‌ను ఈడీ అధికారులు రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌కు తీసుకెళ్లి... తిరిగి ఈడీ కార్యాలయానికి తీసుకొచ్చారు.

ఈడీకి ఫిర్యాదు చేసిన మధురానగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు

భవిష్యత్తులో అలాంటి వ్యాఖ్యలు చేయొద్దు

- మంత్రి కొండా సురేఖకు కోర్టు ఆదేశం
- కేటీఆర్‌పై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోలను తొలగించాలని గూగుల్, యూట్యూబ్, ఎక్స్, మెటా, మీడియా సంస్థలకు ఆదేశాలు

హైదరాబాద్-నవభూమిబ్యూరో: మంత్రి కొండా సురేఖపై భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వేసిన పరువు నష్టం దావాపై సిటీ సివిల్ కోర్టులో విచారణ జరిగింది. భవిష్యత్తులో అలాంటి వ్యాఖ్యలు చేయొద్దని కొండా సురేఖను న్యాయస్థానం ఆదేశించింది. కేటీఆర్‌పై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోలను తొలగించాలని గూగుల్, యూట్యూబ్, ఎక్స్, మెటా, మీడియా సంస్థలకు ఆదేశాలు ఇచ్చింది. అనంతరం తదుపరి విచారణను కోర్టు వచ్చే నవంబరు 11కి వాయిదా వేసింది. తన పరువుకు భంగం కలిగేలా 2లో

విశ్రాంత ఈఎన్సీ వెంకటేశ్వర్లుపై కాళేశ్వరం కమిషన్ ఆగ్రహం

- 3 ఆనకట్టలకు సంబంధించిన పలు అంశాలపై వెంకటేశ్వర్లును ప్రశ్నించిన కమిషన్
- కాఫర్ డ్యాం వరదలో మునిగిపోవడంతో ఎత్తు పెంచాల్సి వచ్చిందన్న వెంకటేశ్వర్లు
- డిజైన్ల ఖరారులో ఆలస్యం, మార్పుల కారణంగా అంచనా వ్యయం పెరిగిందన్న మాజీ ఈఎన్సీ
- డిజైన్‌లో మార్పులతో అంచనా వ్యయం అంత భారీగా పెరుగుతుందా? కమిషన్ ఆగ్రహం

2

హైదరాబాద్-నవభూమిబ్యూరో: కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టల్లో 2019 నుంచే సమస్యలు ఉత్పన్నమయ్యాయని.. వాటిపై నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి, ఈఎన్సీ జనరల్ సమావేశాలు సైతం నిర్వహించారని విశ్రాంత ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు తెలిపారు.
వరుసగా రెండో రోజు ఆయన కాళేశ్వరం కమిషన్ ముందు హాజరయ్యారు. మూడు ఆనకట్టలకు సంబంధించిన పలు అంశాలపై వెంకటేశ్వర్లును కమిషన్ ప్రశ్నించింది. మొదట నిర్మించిన కాఫర్ డ్యాం వరదలో మునిగిపోవడంతో ఎత్తు పెంచాల్సి వచ్చిందన్న వెంకటేశ్వర్లు... డిజైన్ల తయారీలో ఆలస్యం జరిగిందని చెప్పారు. డిజైన్ల ఖరారులో ఆలస్యం, మార్పుల కారణంగా అంచనా వ్యయం పెరిగిందని కమిషన్‌కు వివరించారు. డిజైన్‌లో మార్పులతో అంచనా వ్యయం అంత భారీగా పెరుగుతుందా? అని కమిషన్ ప్రశ్నించింది.

అల్లు అర్జున్‌కి
హైకోర్టులో ఊరట

- ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారనే కారణంతో నంద్యాల పోలీసులు అల్లు అర్జున్‌పై కేసు
- తమపై నమోదైన కేసులను కొట్టేయాలంటూ అర్జున్ క్వాష్ పిటిషన్
- ఎఫ్ఐఆర్ ఆధారంగా నవంబరు 6 వరకు తదుపరి చర్యలు తీసుకోవద్దని న్యాయస్థానం ఆదేశం

అమరావతి-నవభూమిబ్యూరో: ప్రముఖ సినీ నటుడు అల్లు అర్జున్‌కు ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారనే కారణంతో నంద్యాల పోలీసులు అల్లు అర్జున్ పై కేసు నమోదు చేశారు.
తమపై నమోదు చేసిన కేసులను కొట్టేయాలంటూ అర్జున్, మాజీ ఎమ్మెల్యే రవిచంద్రకిశోర్‌రెడ్డి వేసిన వ్యాజ్యంపై హైకోర్టు విచారణ జరిపింది. ఎఫ్ఐఆర్ ఆధారంగా నవంబరు 6 వరకు తదుపరి చర్యలు తీసుకోవద్దని 2లో

ఐసీఐసీఐ బ్యాంకు స్కామ్‌లో
కీలక పరిణామం

- బ్యాంకు మేనేజర్ నరేశ్ బృందం పెట్టుబడి పెట్టిన సంస్థకు సీఐడీ నోటీసులు
- ఖాతాదారుల నుంచి కాజేసిన డబ్బంతా నరేశ్ బృందం నెక్సస్ గ్రోత్‌లో పెట్టుబడి పెట్టినట్టు సమాచారం
- 3 బృందాలుగా సీఐడీ అధికారులు విజయవాడ, నరసరావుపేట, చిలకలూరిపేట శాఖల్లో తనిఖీలు

విజయవాడ-నవభూమిబ్యూరో: విజయవాడ ఐసీఐసీఐ బ్యాంకు స్కామ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. బ్యాంకు మేనేజర్ నరేశ్ బృందం పెట్టుబడి పెట్టిన సంస్థకు సీఐడీ నోటీసులు ఇచ్చింది. నెక్సస్ సంస్థతో నరేశ్ లావాదేవీలు జరిపినట్లు సీఐడీ గుర్తించింది. ఖాతాదారుల నుంచి కాజేసిన డబ్బంతా నరేశ్ బృందం నెక్సస్ గ్రోత్‌లో పెట్టుబడి పెట్టినట్టు సమాచారం. దీంతో నరేశ్‌తో లావాదేవీలు నిర్వహించినవారిని సీఐడీ అధికారులు విచారించే అవకాశముంది. ఇప్పటికే మూడు బృందాలుగా ఏర్పడిన సీఐడీ అధికారులు విజయవాడ, నరసరావుపేట, చిలకలూరిపేట శాఖల్లో తనిఖీలు నిర్వహించారు.
పల్నాడు జిల్లా చిలకలూరిపేట బ్రాంచిలో నరేశ్ చేసిన మోసాలను జోనల్ మేనేజర్ సందీప్ మెహ్రో గుర్తించారు. అతను పనిచేసిన కాలంలో వివిధ శాఖల్లో కలిపి మొత్తం 72 మంది ఖాతాదారుల నుంచి రూ.28 కోట్లు కాజేసినట్లు విజయవాడలోని సీఐడీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.

వేములవాడ మున్సిపాలిటీ పరిధిలో50 కోతులు మృత్యువాత..విషప్రయోగమే కారణమా?

వేములవాడ– నవభూమి:రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ(మున్సిపల్ పరిధి శాంతినగర్ సమీపంలో కోతుల మంద(అనుమానస్పద స్థితిలో మృత్యువాత పడింది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం శాంతినగర్ శివారులోని ఓ రియల్ ఎస్టేట్ వెంచర్ వైపు వెళ్లిన వ్యక్తులకు దుర్వాసన వచ్చింది. అటుగా వెళ్లి చూస్తే దాదాపు 40 నుంచి 50 కోతులు మృతిచెంది ఉన్నాయి. విష ప్రయోగం చేసిన తర్వాత చనిపోయిన కోతులను ఇక్కడికి తెచ్చి రెండు కుప్పలుగా ఒకదానిపై ఒకటి పడేసినట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.
దాదాపు రెండ్రోజుల కింద ఘటన జరిగినట్లు తెలుస్తున్నదని, కోతుల చంపాల్సిన పని ఏముందని హిందూ సంఘాలు, స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విషప్రయోగం చేసిన వారెవరో అధికారులు కనిపెట్టాలని, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మృత్యువాత పడ్డ కోతులను అక్కడి నుంచి మున్సిపల్ సిబ్బంది వాహనంలో తీసుకెళ్లారు. కాగా, ఘటనపై వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్ విచారణ చేపట్టారు.

బెటాలియన్ కానిస్టేబుళ్లకు ఊరట.. పోలీసు శాఖ కీలక ఉత్తర్వులు

హైదరాబాద్–నవభూమి:బెటాలియన్ పోలీస్ కానిస్టేబుళ్ల కుటుంబాల పోరాటం ఫలించింది. ఎట్టకేలకు దిగొచ్చిన ప్రభుత్వంలో గతంలో ఇచ్చిన జీవోను తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ మేరకు స్పెషల్ అదనపు డీజీపీ శుక్రవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో సెలవుల విషయంలో తెలంగాణ బెటాలియన్ కానిస్టేబుళ్లకు ఊరట లభించింది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు బెటాలియన్ కానిస్టేబుళ్లు 15 రోజులకు ఒకసారి సెలవుపై వెళ్లే అవకాశం ఉండేది. కానీ ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నిబంధనలను మార్చి కొత్త లీవ్ మాన్యువల్‌ను అమలు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు కొత్త జీవోను విడుదల చేసింది. దీని ప్రకారం ఇప్పటివరకు 15 రోజులకు ఒకసారి ఇంటికి వెళ్లిన కానిస్టేబుళ్లు.. ఇకపై 26 రోజులకు ఒకసారి ఇంటికి వెళ్లాల్సి వస్తుంది. ఈ మ్యాన్యువల్‌పై బెటాలియన్ కానిస్టేబుళ్ల కుటుంబసభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే పలు బెటాలియన్ల ముందు ధర్నా చేయగా.. ఇవాళ సెక్రటేరియట్ ముట్టడికి కూడా యత్నించారు. దీంతో రేవంత్ సర్కార్ దిగొచ్చి ఆ జీవోను తాత్కాలికంగా నిలిపివేసింది.

బీరు సీసాలో బల్లి.. వికారాబాద్ జిల్లాలో షాకింగ్ ఘటన

హైదరాబాద్–నవభూమి:వికారాబాద్ జిల్లాలో పార్టీ చేసుకుందామని పెద్ద ఎత్తున బీర్లు కొనుగోలు చేసిన ఓ వ్యక్తికి చేదు అనుభవం ఎదురైంది. బడ్‌వైజర్ బీరు తాగుదామని ఓపెన్ చేయబోయిన వ్యక్తికి అందులో బల్లి అవశేషాలు కనిపించాయి. దీంతో షాకైన వ్యక్తి.. బాటిల్‌ను ఓపెన్ చేయకుండానే తీసుకెళ్లి తనకు మందు అమ్మిన వైన్ షాపు యజమాని ముందుంచాడు. కానీ తనకేమీ సంబంధం లేదని దబాయించడంతో సదరు వ్యక్తి వీడియో తీసి సోషల్‌మీడియాలో పోస్టు చేశాడు.
వివరాల్లోకి వెళ్తే.. వికారాబాద్ జిల్లా ధారూర్ మండలం కేరెల్లి గ్రామానికి చెందిన లక్ష్మీకాంత్ రెడ్డి, అనంతయ్య ఇద్దరూ పార్టీ చేసుకోవడానికి రూ.4వేల విలువైన మద్యాన్ని కొనుగోలు చేశారు. మండల కేంద్రంలోని ఓ వైన్ షాపు నుంచి బీర్లతో పాటు వివిధ బ్రాండ్లకు చెందిన మందును తీసుకున్నారు. తీరా పార్టీ చేసుకుందామని బీరు బాటిల్ ఓపెన్ చేయబోతే అందులో ఏదో తేడాగా కనిపించింది. అదేంటని క్షుణ్ణంగా పరిశీలించగా అతని దిమ్మతిరిగిపోయింది. బడ్‌వైజర్ బీరు బాటిల్లో చనిపోయిన బల్లి అవశేషాలు కనిపించాయి. దీంతో ఒక్కసారిగా షాకైన వాళ్లు.. వెంటనే తమకు మందు అమ్మిన వైన్ షాపునకు వెళ్లారు.బీరు బాటిల్‌లో బల్లి ఉందని చూపిస్తే సదరు వైన్ షాపు యజమాని తమకేమీ సంబంధం లేదని దబాయించాడు. కంపెనీ నుంచే అలా వచ్చి ఉంటుంది.. మేమేం చేస్తామంటూ నిర్లక్ష్యంగా సమాధానమిచ్చాడు. దీంతో లక్ష్మీకాంత్ రెడ్డి బీర్ బాటిల్ వీడియో తీసి సోషల్‌మీడియాలో పోస్టు చేశాడు. ఈ పోస్టు ఇప్పుడు వైరల్‌గా మారింది. దీనిపై మందుబాబులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కేసీఆర్ కుటుంబం గజినీలా మారింది: స్పీకర్ గడ్డం ప్రసాద్

వికారాబాద్– నవభూమి: అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో ఓటమితో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కుటుంబం గజినీలా మారిందని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విమర్శించారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ భవన్లో శుక్రవారం జరిగిన ప్రజా పాలన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.. "ఓటమి దెబ్బతో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు గజినీలా మారిపోయారు. వాళ్లు చేసిన తప్పుల్ని మర్చిపోయి నిత్యం అబద్ధాలు మాట్లాడుతున్నారు. గజినీ సినిమాలో హీరో మాదిరి వాళ్ల ప్రవర్తన ఉంది. బీఆర్ఎస్ పదేళ్లలో ఎన్నడూ రేషన్ కార్డులు ఇవ్వలేదు. కానీ ఇచ్చామని కేసీఆర్ కుటుంబ సభ్యులు ప్రచారం చేసుకుంటున్నారు. దామగుండంలో నేవీ రాడార్ కు భూమి కేటాయించింది కేసీఆర్ ప్రభుత్వమే. ఇప్పుడు తాము కాదంటూ అబద్ధాలు చెబుతున్నారు. ఓటమి దెబ్బతో వారు ఇలా మాట్లాడుతున్నారు.
ఉదయం నుంచి సాయంత్రం వరకు బీఆర్ఎస్ నేతలు అబద్ధాలు చెప్పడం తప్ప నిజాలు చెప్పే పరిస్థితి లేదు. వాటినే పదేళ్లు విన్నాం. ఇకపై ప్రజలు మోసపోవద్దు. కేసీఆర్ తనకోసం తన కుటుంబం కోసం పని చేశారు. ఇప్పుడున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన మాట కోసం పని చేస్తున్నారు. ప్రజలకిచ్చిన హామీలు నేరవేర్చే వరకు కష్టపడతాం. గతంలో కేసీఆర్ గురుకుల పాఠశాలలు పెట్టి కులాల వారిగా విద్యార్థులను విభజించారు. మా సర్కార్ ప్రతి నియోజకవర్గానికి ఒక అంతర్జాతీయ మోడల్ స్కూల్ నిర్మిస్తోంది. అన్ని వర్గాల ప్రజలకు అందులో ప్రవేశాలు కల్పిస్తాం" అని గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.

డ్రగ్స్‌పై వెలుగులోకి సంచలన విషయాలు.. అబ్దుల్ రహమాన్ ఎవరు.. సీపీ ఏమన్నారంటే..

హైదరాబాద్–నవభూమి: భాగ్యనగరంలో మరోసారి భారీగా డ్రగ్స్ పట్టుబడింది. దాదాపు రూ.25 లక్షలు విలువ చేసే డ్రగ్స్‌ను పోలీసులు పట్టుకున్నారు. అలాగే ఇంటర్నేషనల్ ఫడ్లర్, అంతర్రాష్ట్ర ఫడ్లర్‌ను కూడా పోలీసులు అదుపులోకి తీసుకుంది. రెండు ప్రాంతాల్లో భారీగా డ్రగ్స్‌ను ఖాకీలు పట్టుకున్నారు. భారీగా డ్రగ్స్ పట్టుబడటంపై శుక్రవారం సీపీ సీవీ ఆనంద మీడియాకు వివరాలు వెల్లడించారు. మాదక ద్రవ్యాలపై హైదరాబద్ పోలీసుల పోరు కొనసాగుతుందని సీపీ స్పష్టం చేశారు. గత నెల రోజుల్లో నార్కోటిక్ పని తీరుపై సమీక్ష చేసి బలోపేతం చేశామన్నారు.డ్రగ్స్ ముఠాలను అదుపు చేయాలని ఆదేశాలు ఇచ్చామని.. సింథటిక్ డ్రగ్స్ బెంగళూరు, గోవా నుంచి సరఫరా అవుతాయని... న్యాచురల్ డ్రగ్స్ ఒరిస్సా, ఛత్తీస్గఢ్, ఏపీ నుంచి సరఫరా అవుతున్నాయని వెల్లడించారు. బెంగళూర్‌పై ముందుగా దృష్టి పెట్టామని.. ఇందులో రెండు ముఠాలను హెచ్ న్యూ పట్టుకుందని తెలిపారు. వీళ్ళు అందరూ కూడా ఆఫ్రికా దేశానికి చెందినవారన్నారు. మొదటి గ్యాంగ్ లో సుడాన్ దేశస్థులు ఇద్దరు ఉన్నారని తెలిపారు.
డ్రగ్స్ డెలివరీ బాయ్‌లాగా...అబ్దుల్ రెహమాన్ నగరంలో కీలకంగా ఉంటూ లోకల్‌గా డ్రగ్స్ డెలివరీ బాయ్‌లాగా వ్యవహరిస్తున్నాడన్నారు. 2014 లో హైదరాబాదుకు స్టూడెంట్ వీసాపై వచ్చాడని.. అప్పటి నుంచి నగరానికి వస్తూ పోతూ ఉన్నాడన్నారు. గత రెండు సవత్సరాల క్రితం నగరానికి వచ్చి టోలిచౌకీలో ఉంటున్నాడని తెలిపారు. వీసా గడువు ముగిసిన కూడా టోలిచౌకిలో ఉంటున్నాడన్నారు. బెంగళూర్ నుంచి ఖుర్బా అనే సప్లయర్ డ్రగ్స్ ఆర్డర్ తీసుకుంటాడని.. అతనిపై ఇంకా హెవాల్ సేల్ సప్లయర్స్ ఉన్నారని.. వారిని కూడా త్వరలో అరెస్టు చేస్తామని చెప్పారు. రొమేనియా, టాంజానియా, కేరళ , నైసీరియాకు చెందిన మెయిన్ సప్లయర్‌లు ఉన్నారని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా బెంగళూరులో ఖుర్బా డ్రగ్స్ ఆర్డర్లు స్వీకరిస్తాడన్నారు. హానిన్ అనే వ్యక్తికి డెలివరీ చేయాల్సిన అడ్రస్ చేరవేస్తాడని.. హనిన్ ఇచ్చిన అడ్రస్‌కు రెహమాన్ వెళ్లి డ్రగ్స్ సరఫరా చేస్తాడన్నారు. ఒకరికొకరు కలుసుకోకుండా డ్రగ్స్ సప్లై చేస్తున్నారన్నారు. "ఖుర్బాకు నేర చరిత్ర ఉంది. రెహమాన్ ఆపిల్ ఫోన్ సీజ్ చేశాం.. అందులో చాలా వివరాలు ఉన్నాయి. వినియోగదారుల వివరాలు కూడా వచ్చాయి. వారిని త్వరలో అదుపులోకి తీసుకుంటాం. వారి వద్ద నుంచి సమాచారం సేకరిస్తాం... అవసరం అయితే అరెస్ట్ చేస్తాం" అని సీపీ స్పష్టం చేశారు.
మత్తు పదార్థాలకు అలవాటుపడి
ఇక "రెండవ కేసులో కూడా బెంగళూరుకు సంబంధాలు ఉన్నాయి. ఇమ్రాన్ అనే వ్యక్తి బంజారాహిల్స్ ఉంటాడు. మత్తు పదార్థాలకు చిన్నప్పటి నుంచి అలవాటు పడ్డాడు. ఫిబ్రవరిలో యాష్ ఆయిల్ సరఫరా చేస్తూ పట్టుబడ్డాడు. జైలుకు వెళ్లి ఇటీవల తిరిగి వచ్చాడు.. ఎండీఎంఏ డ్రగ్స్ సప్లై చేస్తూ పెట్టుబడ్డాడు. ఇమ్రాన్ బెంగళూరుకు వెళ్లి ఓ నైజీరియాన్‌తో డ్రగ్స్ సేకరిస్తాడు. డెడ్ డ్రాప్ ద్వారా నందకుమార్ అనే వ్యక్తి నుంచి డ్రగ్స్ సేకరిస్తారు. నంద కుమార్‌ను కూడా అరెస్ట్ చేశాం. నైజీరియన్‌తో పాటు నవీన్ అనే కేరళకు చెందిన వ్యక్తి నుంచి కూడా ఇమ్రాన్ డ్రగ్స్ సేకరిస్తాడు . బెంగళూరులో ఉన్న నైజీరియన్‌ను అరెస్టు చేస్తాం. క్యాష్ ఆన్ డెలివరి డెడ్ డ్రాప్ ద్వారా పేమెంట్ తీసుకుని డ్రగ్స్ సరఫరా చేస్తారు" అని తెలిపారు.
సంపన్నుల కుమారులు కూడా
"వినియోగదారుల వివరాలు ఉన్నాయి. వారిని కూడా అదుపులో తీసుకుంటాం. వారి ద్వారా మిగతా కన్స్యూమర్ల వివరాలు కూడా సేకరిస్తాం. నిందితులు డెడ్ డ్రాప్ అండ్ కాంటాక్ట్ లెస్ పద్ధతి ద్వారా డ్రగ్స్ సప్లై చేస్తున్నారు. సోషల్ మీడియా స్నాప్ చాట్ ద్వారా డ్రగ్స్ ఆర్డర్స్ తీసుకుంటున్నారు. డ్రగ్స్ ఆర్డర్స్ ఏ పద్ధతిలో తీసుకున్న మేము గుర్తిస్తాం. మ్యూల్ అకౌంట్ల ద్వారా ఆర్థిక లావాదేవీలు కొనసాగుతున్నట్టు గుర్తించాం. మెయిన్ సప్లయర్లు అందరూ ఫేక్ ఐడెంటీలతో బెంగళూరులో ఉంటున్నారు. ఒరిస్సాలో హ్యాష్ ఆయిల్ తయారు చేస్తున్న ప్రాంతాన్ని గుర్తించాం. ఏపీ పోలీసుల సహకారంతో జాయింట్ ఆపరేషన్ నిర్వహిస్తాం. పట్టుపడ్డ వారిలో సంపన్నుల కుమారులు కూడా ఉన్నారు" అంటూ సీపీ సీవీ ఆనంద పేర్కొన్నారు.

బాబా సిద్ధిఖీ హత్య.. పాకిస్థాన్ నుంచి తుపాకులు!

ముంబయి–నవభూమి: ఎన్సీపీ (అజిత్ పవార్) వర్గం నేత బాబా సిద్ధిఖీ హత్య కేసులో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. సిద్ధిఖీ హత్యకు మూడు తుపాకులు ఉపయోగించినట్లు ప్రాథమికంగా నిర్ధరించిన పోలీసులు..
తాజాగా నిందితులు నాలుగు తుపాకులు వినియోగించినట్లు స్పష్టం చేశారు. అంతేకాకుండా వీటిని పాకిస్థాన్ నుంచి తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. డ్రోన్ సాయంతో సరిహద్దుల్ని దాటించి.. నిందితులు వాటిని చేజిక్కించుకున్నట్లు మహారాష్ట్ర పోలీసులు శుక్రవారం వెల్లడించారు. మరిన్ని వివరాలను సేకరించేందుకు తుపాకుల ఫొటోలను రాజస్థాన్‌కు పంపించారు.
తూర్పు బాంద్రాలోని తన కుమారుడు, ఎమ్మెల్యే జీషన్ సిద్ధిఖీ కార్యాలయం సమీపంలో బాబా సిద్ధిఖీని హత్య చేసిన సంగతి తెలిసిందే. అక్టోబరు 12 జరిగిన ఈ ఘటనకు తామే కారణమని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటించింది. ఈ కేసుకు సంబంధించి ఇప్పటివరకు 14 మందిని అరెస్టు చేయగా.. ముగ్గురు పరారీలో ఉన్నారు.హరియాణాకు చెందిన గుర్‌మైల్ బల్జీత్, ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ధర్మరాజ్ కశ్యప్‌తో శివ్‌కుమార్ గౌతమ్ అనే ముగ్గురు నిందితులు సిద్ధిఖీని కాల్చి చంపారు.

పద్మశ్రీ అవార్డు గ్రహీత కనకరాజు కన్నుమూత

ఎదులాపురం–నవభూమి: గుస్సాడి నృత్యకారుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత కనకరాజు కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శుక్రవారం రాత్రి కుమురంభీం జిల్లా జిల్లా జైనూరు మండలం మార్లవాయిలో తుదిశ్వాస విడిచారు.గుస్సాడి నృత్యానికి జాతీయ గుర్తింపు తెచ్చినందుకు గాను 2021లో కేంద్ర ప్రభుత్వం ఆయన్ను పద్మశ్రీ అవార్డుతో సత్కరించింది.

సీఎం రేవంత్‌రెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నాం

(1వపేజీ తరువాయి)ఈ మహా ధర్నాలో మూసీ బాధితులు, భాజపా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ముఖ్య నేతలు నిరసన తెలిపారు.

విశ్రాంత ఈఎన్సీ వెంకటేశ్వర్లుపై..

(1వపేజీ తరువాయి) ఈ దశలో వెంకటేశ్వర్లుపై కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమచారం.
కాళేశ్వరానికి ముందు ప్రాణహిత – చేవెళ్ల కోసం రూ.14వేల కోట్లకు పైగా విలువైన పనులు చేశారని.. అందులో రూ.750 కోట్ల విలువైన పనులు ఫలితం లేకుండా పోయాయని వెంకటేశ్వర్లు తెలిపారు. సవరించిన అంచనా వ్యయాన్ని అప్పటి నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆమోదించారని చెప్పారు. మేడిగడ్డ విషయంలో సబ్ స్టాన్షియల్ సర్టిఫికెట్, మిగతా రెండు బ్యారేజీలకు పూర్తి సర్టిఫికెట్ ఇచ్చామన్న వెంకటేశ్వర్లు.. స్థానిక అంశాలు, భూసేకరణ వల్లే బ్యారేజీల పనుల్లో ఆలస్యం అయినట్లు వివరించారు. పనులు ఆలస్యం అవుతున్నప్పుడు మౌఖిక ఆదేశాలు ఇచ్చామన్నారు. అత్యవసరం కాబట్టే డ్రాయింగ్స్ ఆలస్యమైనా పనులు చేయాలని చెప్పామని పేర్కొన్నారు.
అఫిడవిట్‌లో ఇచ్చిన సమాచారానికి, చెబుతున్న సమాధానాలకు పొంతన లేదని కమిషన్ మరోమారు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఎవరో చెబితే వారిని సంతృప్తి పరిచేందుకు పనులు చేశారని.. వేరే వాళ్లు చేసిన తప్పులు మీద వేసుకునే ప్రయత్నం చేయొద్దని కమిషన్ సూచించినట్లు తెలిసింది. సాధారణం అంటూ సమాధానాలు చెప్పొద్దని.. మూడు బ్యారేజీలకు సంబంధించి స్పష్టంగా సమాధానాలు ఇవ్వాలని ఆదేశించింది. కొన్ని ప్రశ్నలకు సమాధానాలు, వాటికి ఆధారాలను సోమవారం సమర్పిస్తానని వెంకటేశ్వర్లు చెప్పడంతో.. అందుకు కమిషన్ అనుమతి ఇచ్చింది. మళ్లీ సోమవారం విచారణకు హాజరు కావాలని ఆదేశించింది.

జగన్‌పై విరుచుకుపడ్డ షర్మిల

(1వపేజీ తరువాయి)సుబ్బారెడ్డి, విజయ సాయి రెడ్డి సహా సన్నిహితులందరికీ స్పష్టంగా తెలుసు. నాన్న బతికి ఉండగా స్థాపించిన అన్ని వ్యాపారాల్లో సరస్వతి, భారతి సిమెంట్స్, సాక్షి మీడియా, క్లాసిక్ రియాలిటీ, యలహంక ప్రాపర్టీ, ఇలాంటివి ఏమైనా.. నలుగురు గ్రాండ్ చిల్డ్రన్‌కు సమాన వాటా ఉండాలన్నది వైఎస్ఆర్ మ్యాండేట్.
జగన్ చెబుతున్నవన్నీ కుటుంబ ఆస్తులే..
ఒక్క సండూర్ మినహా రాజశేఖర్ రెడ్డి బతికున్నంత వరకు ఏ ఒక్క ఆస్తి పంపకం కూడా జరగలేదు. వైఎస్సార్ హఠాత్తుగా మరణించారు. తర్వాత కూడా ఏ ఆస్తి పంపకాలు జరగలేదు. ఈరోజు వరకు నాకు న్యాయంగా రావాల్సిన ఒక్క ఆస్తి కూడా నా చేతుల్లో లేదు. స్వార్జితం అని జగన్ మోహన్ రెడ్డి చెబుతున్న ఆస్తులన్నీ కుటుంబ ఆస్తులే. రాజశేఖర్ రెడ్డి బతికి ఉన్నప్పుడే ఆస్తులు పంపిణీ చేశారనేది అవాస్తవం. ఈరోజు సాక్షిలో చూపినట్లుగా మా తాతల ఆస్తి చిన్నప్పుడే నా పేరు మీద పెట్టినంత మాత్రాన, అది నాన్న నాకు పంచిన ఆస్తి కాదు. ఇతరులతో ఒక వ్యాపారంలో చిన్న భాగం నా పేరు మీద పెడితే అది ఆస్తి పంచి ఇచ్చినట్లు కాదు. ఆస్తి పంచడం అంటే ఇవిగో ఈ ఆస్తులు.. నీకు ఇక ఇంతే అని మా నాన్న నాకు చెప్పి ఉంటే అది ఆస్తి పంచేయడమంటే..! నేను జగన్ మోహన్ రెడ్డి ఆస్తుల్లో వాటా అడుగుతున్నాను అనేది హాస్యాస్పదం. ఇవన్నీ కుటుంబ ఆస్తులు కనుక రాజశేఖర్ రెడ్డి నలుగురు చిన్న బిడ్డలకు సమానంగా పంచాలి అనుకున్నారు. కాబట్టే ఈ రోజు వరకు వీటి గురించి మాట్లాడుతున్నాం.
ఏ స్వార్థం లేకుండా ఆయన పార్టీని భుజాలపై మోశాను..
నాకంటూ వ్యక్తిగతంగా ఈ ఆస్తులపై మోజు లేదు. వీళ్లు పెట్టిన హింసలకు ఈ ఆస్తులు కావాలనే కోరిక కూడా లేదు. కేవలం నా బిడ్డలకు ఈ ఆస్తులు చెందాలి అనేది రాజశేఖర్ రెడ్డి అభిమతం గనుక.. ఈ రోజు వరకు కూడా అమ్మైనా, నేనైనా తపన పడుతున్నాం. ఇప్పటికీ అమ్మ వెయ్యి సార్లు వీళ్లను అడిగి ఉంటుంది. వందల కొద్దీ లేఖలు రాసి ఉంటుంది. అయినా నా బిడ్డలకు చెందాల్సిన ఆస్తిలో ఒక్కటి కూడా ఇవ్వలేదు. రాజశేఖర్ రెడ్డి చనిపోయిన తర్వాత 10 ఏళ్లు జగన్ ఇబ్బందులు పడితే, అవి నా ఇబ్బందులు అనుకొని.. నా శక్తికి మించిన సాయం చేశాను. తోడబుట్టిన వాడికోసం నా బిడ్డలను సైతం పక్కనపెట్టి ఆయన్ను, ఆయన పార్టీని ఏ స్వార్థం లేకుండా నా భుజాల మీద మోశాను. ఆ 10 ఏళ్లు నా అవసరం ఉంది అనుకున్నారో.. ఏమో.. నన్ను బాగానే చూశారు. పెద్ద కూతురు అన్నారు. రాజశేఖర్ రెడ్డి ఊహించినట్లుగానే గ్రాండ్ చిల్డ్రన్ నలుగురు సమానం అన్నట్లుగానే వ్యవహరించారు. ఆ 10 ఏళ్లలో రూ. 200 కోట్లు ఇచ్చామని చెప్తున్నది ఇందులో భాగంగానే. ఆ 10 ఏళ్లు నా బిడ్డలకు సమాన వాటా ఉందని గుర్తిస్తూ.. కంపెనీలోని డివిడెండ్‌లో సగం వాటా నాకు ఇవ్వడమే ఈ రూ. 200 కోట్లు. వాళ్లు చేసింది ఉపకారం కాదు. ప్రేమతో ఇచ్చింది అంతకంటే కాదు. నాకు సమాన వాటా ఉంది కాబట్టి డివిడెండ్‌లో సగం వాటా ఇచ్చారు. అది కూడా అప్పుగా చూపించమన్నారు.
సీఎం కాగానే జగన్ మారిపోయారు..
సీఎం కాగానే జగన్ గుర్తుపట్టలేనంతగా మారిపోయారు. నాపై చిన్నచూపే కాదు..

భవిష్యత్తులో అలాంటి వ్యాఖ్యలు చేయొద్దు

(1వపేజీ తరువాయి)కొండా సురేఖ వ్యాఖ్యలు చేశారంటూ ఆమెపై రూ.100కోట్లకు కేటీఆర్ దావా వేసిన విషయం తెలిసిందే.

ఎవరి ప్రమేయంతో భూముల బదిలీ?

(1వపేజీ తరువాయి)ఎవరి ప్రమేయంతో భూములు బదిలీ చేశారు? బదిలీ చేయమని ఎవరైనా ఆదేశించారా? తదితర కోణాల్లో అధికారులు ఆయన్ను ప్రశ్నిస్తున్నారు. ఆయన వాంగ్మూలం కూడా నమోదు చేశారు. మరో వైపు తట్టిఅన్నారం...మధురానగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు అమోయ్‌కుమార్‌పై ఈడీకి ఫిర్యాదు చేశారు. మధురానగర్‌లోని 104 ఎకరాలు భూమి ప్లాట్లు వేయగా, తాము ప్లాట్లను కొనుగోలు చేశామని, రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా ఉన్న సమయంలో అమోయ్‌కుమార్ తమ భూములను ధరణి వచ్చాక రికార్డుల్లో తారుమారు చేసి ఇతరులకు అప్పనంగా కట్టబెట్టారని ఆరోపించారు. గతంలో ఈ విషయమై తాము పోరాటం చేశామని, ఆందోళనలకు సైతం దిగామని తెలిపారు. ఈ విషయంలో అమోయ్‌కుమార్‌పై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని ఈడీకి ఫిర్యాదు చేశారు.

ఏపీలో దీపావళి నుంచే ఉచిత గ్యాస్

(1వపేజీ తరువాయి)చేస్తామని తెలిపాయి. సిలిండర్ అందిన క్షణం నుంచి 48 గంటల్లోపు వారి ఖాతాల్లో నగదు జమ అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆయిల్ కంపెనీలకు రూ.894 కోట్లు అందిస్తాం. సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఈ నెల 29న ఆయిల్ కంపెనీలకు చెక్కు అందిస్తున్నాం' అని మంత్రి వివరించారు.

భారీ నష్టాల్లో సూచీలు

(1వపేజీ తరువాయి)సమయంలో సెన్సెక్స్ 768 పాయింట్ల నష్టంతో 79,296 వద్ద.. నిఫ్టీ 264 పాయింట్ల నష్టంతో 24,135 వద్ద కొనసాగుతున్నాయి. సెన్సెక్స్‌లో ఇండస్ ఇండ్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎన్టీపీసీ, ఎల్అండ్‌టీ, అదానీ పోర్ట్స్ షేర్లు ప్రధానంగా నష్టాల్లో కొనసాగుతున్నాయి. ఐటీసీ, హిందుస్థాన్ యూనిలీవర్, సన్‌ఫార్మా, నెస్లే ఇండియా, యాక్సిస్ బ్యాంక్ షేర్లు స్వల్ప లాభాల్లో కదలాడుతున్నాయి. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.7.15 లక్షలు క్షీణించి రూ.436 లక్షల కోట్లుగా ఉంది.కారణాలు ఇవే..బలహీన త్రైమాసిక ఫలితాలు మదుపర్లను నిరాశపరుస్తున్నాయి. పెద్ద పెద్ద, ప్రధాన కంపెనీల త్రైమాసిక ఫలితాల్లో మెరుపులు లేకపోవడం సూచీల పతనానికి కారణమని అనలిస్టులు చెబుతున్నారు. గతేడాదితో పోలిస్తే లాభంలో 40 శాతం క్షీణత నమోదుచేసిన ఇండస్ ఇండ్ బ్యాంక్.. నేడు ఏకంగా 19 శాతం నష్టాల్లో ట్రేడవుతోంది. సెన్సెక్స్ 130 పాయింట్లు పడడంలో ఈ స్టాక్‌ది కీలక భూమిక.విదేశీ మదుపర్ల అమ్మకాలు కూడా మన సూచీలపై ఒత్తిడి పెంచుతున్నాయి. గత 19 సెషన్లుగా ఎఫ్ఐఐలు విక్రయదారులుగా కొనసాగుతున్నారు. ఈ ఏడాది ఎన్నడూ లేనిరీతిలో అమ్మకాలకు తెగబడుతున్నారు. గురువారం నాటి ట్రేడింగ్‌లో రూ.5,062 కోట్ల విలువైన షేర్లను వీరు విక్రయించగా.. డీఐఐలు రూ.3,620 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు.
త్వరలో జరగనున్న అమెరికా ఎన్నికల ప్రభావం కూడా మన మార్కెట్లపై కనిపిస్తోంది. రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్, డెమోక్రటిక్ అభ్యర్థి కమలాహారిస్‌ల మధ్య గట్టి పోటీ నెలకొన్నప్పటికీ.. ట్రంప్ వైపు మొగ్గు ఉందన్న అంచనాలు అమెరికాలో బాండ్ ఈల్డ్స్, డాలర్ బలపడడానికి కారణమవుతున్నాయని అనలిస్టులు చెబుతున్నారు.

అల్లు అర్జున్‌కి హైకోర్టులో ఊరట

(1వపేజీ తరువాయి)న్యాయస్థానం ఆదేశించింది. నవంబరు 6న తగిన ఉత్తర్వులిస్తామని హైకోర్టు తెలిపింది.సార్వత్రిక ఎన్నికల సమయంలో నంద్యాల వైకాపా అసెంబ్లీ అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి ఇంటికి అల్లుఅర్జున్ వచ్చారు. వైకాపా శ్రేణులు పట్టణ శివారు నుంచే భారీ వాహనాలు, మోటారు సైకిళ్లతో ప్రదర్శనగా పట్టణంలోకి ఆయన్ను తీసుకువచ్చాయి. ఆయన పర్యటనకు అధికారిక అనుమతులూ లేకపోయినా పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఈ విషయాన్ని కొందరు ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో అల్లు అర్జున్, శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డిలపై అప్పట్లో నంద్యాల రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.

ట్రంప్ విజయం సాధిస్తే భారత

(1వపేజీ తరువాయి)ఇక కమల, ట్రంప్ ఇద్దరూ ఇండో–పసిఫిక్ వ్యూహానికి మద్దతు తెలిపారు. ఈనేపథ్యంలో హారిస్ గెలిస్తే.. రక్షణపరమైన సమన్వయం పెంచడంపై దృష్టిపెడతారని.. అదే ట్రంప్ ఆయుధ విక్రయాల వంటి లావాదేవీలను పెంచుకోవడానికి యత్నిస్తారని పేర్కొంది. ఇక చైనాపై ట్రంప్ టారీఫ్ యుద్ధం మళ్లీ మొదలుపెడితే మాత్రం భారత సంస్థలకు సరికొత్త అవకాశాలు లభించనున్నాయి. ముఖ్యంగా టెక్స్‌టైల్స్, ఆటోమొబైల్ విడిభాగాలు, కన్జూమర్ ఎలక్ట్రానిక్స్ సంస్థలు అమెరికా మార్కెట్లోకి బలంగా వెళ్లేందుకు మార్గం లభిస్తుందని ఆ నివేదిక చెప్పింది. అదే సమయంలో ప్రత్యక్ష పెట్టుబడులు భారత్ వైపు మళ్లుతాయని అభిప్రాయపడింది.

'ఫార్మా' ప్రజాభిప్రాయ సేకరణలో ఉద్రిక్తత

(1వపేజీ తరువాయి)ఫార్మా విలేజ్‌ను వ్యతిరేకిస్తూ పలువురు రైతులు

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3 | హైదరాబాద్ శనివారం 26 । అక్టోబర్ । 2024

ఈ నెల చివరికి ఎల్ఏసీ వద్ద పెట్రోలింగ్ పునరుద్ధరణ..!

న్యూఢిల్లీ–నవభూమి: భారత్–చైనా మధ్య తూర్పు లఢక్‌లో వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వద్ద గత కొన్నేండ్ల నుంచి కొనసాగుతున్న ప్రతిష్ఠంభనపై ఇరు దేశాలు ఏకాభిప్రాయానికి వచ్చిన విషయం తెలిసిందే. ఎల్ఏసీ వెంబడి గస్తీని పునరుద్ధరించాలని రెండు దేశాలు అంగీకారం కుదుర్చుకున్నాయి. అందుకు అనుగుణంగానే సరిహద్దుల్లో బలగాల ఉపసంహరణ ప్రక్రియ మొదలైంది. తూర్పు లఢక్ సెక్టార్‌లోని రెండు కీలక ప్రాంతాలైన డెమ్చోక్ డెప్సాన్ నుంచి రెండు దేశాల బలగాలు వెనక్కి వెళ్తున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ఈ ప్రాంతాల్లో పెట్రోలింగ్‌ను ఈ నెల చివరికంతా పునరుద్ధరించనున్నట్లు తెలిసింది. ఈ మేరకు సంబంధిత అధికారులను ఊటంకిస్తూ జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. వాస్తవానికి గాల్వాన్ లోయలో ఇరుదేశాల సైనికుల మధ్య ఘర్షణ చోటు చేసుకున్న విషయం తెలిసిందే. అప్పటి నుంచీ ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఆ తర్వాత ఇరుదేశాల 50–60వేల మంది సైనికులను ఎల్ఏసీలో మోహరించాయి. చైనాను ఎదుర్కొనేందుకు డోక్లామ్ తరహాలో భారత్ వ్యూహాలను సిద్ధం చేసింది. చైనా సైన్యాన్ని ఉపసంహరించుకోవాల్సిందేనని భారత్ స్పష్టం చేసింది. 2020 నాటి పరిస్థితిని పునరుద్ధరించాల్సిందేనని చెప్పింది. దాదాపు నాలుగున్నరేళ్ల తర్వాత చైనా మెట్టుదిగి వచ్చింది. జూన్ 15, 2020న గాల్వాన్ లోయలో భారత్, చైనా సైనికుల మధ్య ఘర్షణలో కల్నల్‌తో సహా 20 మంది సైనికులు అమరులయ్యారు. చైనాకు చెందిన 40 మంది సైతం ప్రాణాలు కోల్పోయారు. అయితే, సైనికుల మరణాలను చైనా ధ్రువీకరించలేదు. 1962 యుద్ధం తర్వాత ఇరుదేశాల మధ్య ఘర్షణ చోటు చేసుకున్నది.

ఇద్దరు పిల్లలను కిడ్నాప్ చేసిన వ్యక్తులు.. కాల్పులు జరిపి రక్షించిన పోలీసులు

బెంగళూరు: –నవభూమి: ఇద్దరు వ్యక్తులు ఒక వ్యాపారి ఇంట్లోకి ప్రవేశించారు. ఆడుకుంటున్న ఇద్దరు పిల్లలను కిడ్నాప్ చేశారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. కిడ్నాపర్ల వాహనాన్ని అడ్డుకున్నారు. నిందితులు పోలీసులపై దాడి చేయడంతో వారిపై కాల్పులు జరిపారు. కిడ్నాపైన ఇద్దరు పిల్లలను రక్షించారు. కర్ణాటకలోని బెలగావి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. అక్టోబర్ 23న బుధవారం మధ్యాహ్నం ఇద్దరు వ్యక్తులు అథని పట్టణంలోని రియల్ ఎస్టేట్ వ్యాపారి ఇంట్లోకి బలవంతంగా ప్రవేశించారు. స్కూల్ నుంచి తిరిగి వచ్చి నానమ్మ వద్ద ఆడుకుంటున్న నాలుగు, మూడేళ్ల తోబుట్టువులైన ఇద్దరు చిన్నారులను ఎత్తుకెళ్లారు. కారులో అక్కడి నుంచి పారిపోయారు. కాగా, ఇది చూసి షాకైన పిల్లల నానమ్మ వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చింది. దీంతో పోలీసులు రంగంలోకి దిగారు. సీసీటీవీ ఫుటేజ్ ద్వారా ఆ కారును గుర్తించారు. ఒక చోట ఆ వాహనాన్ని అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించగా నిందితులు దాడి చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు కాల్పులు జరిపారు. కాల్పుల్లో గాయపడిన ఒక వ్యక్తిని హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తు న్నారు. మరోవైపు కిడ్నాపైన పిల్లలను పోలీసులు రక్షించి వారి కుటుం బానికి అప్పగించారు. ఈ కేసులో ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారైన పిల్లల తండ్రి నిందితులకు ఏడు కోట్లు బాకీ పడినట్లు పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆ డబ్బు కోసం అతడి పిల్లలను వారు కిడ్నాప్ చేశారని చెప్పారు. ఈ సంఘట నపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. కాగా, పిల్లల కిడ్నాప్‌నకు సంబంధించిన సీసీటీవీ వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

టెస్లా కారులో చెలరేగిన మంటలు.. నలుగురు భారతీయులు మృతి

న్యూఢిల్లీ–నవభూమి: కెనడా లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. టొరంటో సమీపంలో అర్ధరాత్రి సమయంలో ఓ టెస్లా కారు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు భారతీయులు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఇద్దరు గుజరాత్ లోని గోధ్రాకు చెందిన వారిగా గుర్తించారు. గోధ్రాకు చెందిన 30 ఏళ్ల కేతా గోహిల్, 26 ఏళ్ల నిల్ గోహిల్.. మరో ఇద్దరు వ్యక్తులతో టెస్లా కారులో ప్రయాణిస్తున్నారు. అయితే, వీరు ప్రయాణిస్తున్న టెస్లా కారు టొరంటో సమీపంలో డివైడర్‌ను ఢీ కొట్టింది (%వంశ్రీఖ ఎతీఖంష్ఠవం అత్శీ ఎఱజఱుఎవతీ%). అనంతరం కారులో మంటలు చెలరేగాయి . ప్రమాదం అనంతరం కారు బ్యాటరీకి మంటలు అంటుకున్నట్లు గుర్తించారు. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వారంతా ప్రాణాలు కోల్పోయారు. అటుగా వెళ్తున్న వాహనదారులు కారులోని వారిని రక్షించేందుకు ఎంత ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. మంటల దాటికి వారి ప్రయత్నాలు ఫలించలేదు. ఫలితంగా నాలుగు నిండు ప్రాణాలు గాల్లో కలిసిపోవాల్సి వచ్చింది. మృతుల్లో ఇద్దరు ఇటీవలే కెనడా పౌరసత్వం పొందినట్లుగా తెలిసింది.

భారతీయ ఉద్యోగులకు జర్మనీ గుడ్ న్యూస్.. భారీగా పెంచిన వీసాల జారీ సంఖ్య

న్యూఢిల్లీ–నవభూమి: భారతీయులకు జర్మనీ గుడ్ న్యూస్ చెప్పింది. నైపుణ్యం కలిగిన భారతీయ కార్మికుల వీసాలను 20,000 నుంచి 90,000కు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం వెల్లడించారు. న్యూఢిల్లీలో జరిగిన 18వ ఆసియా–పసిఫిక్ కాన్ఫరెన్స్ ఆఫ్ జర్మన్ బిజినెస్ 2024లో ప్రధాని మాట్లాడుతూ.. ఈ విషయాన్ని తెలియజేశారు. ఈ సదస్సులో జర్మనీ ఛాన్సలర్ ఓలాఫ్ షోల్జ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. రాబోయే 25 ఏళ్లలో వికసిత్ భారత్‌కు రోడ్ మ్యాప్ రూపొందించినట్లు చెప్పారు. ఈ ముఖ్యమైన సమయంలో జర్మన్ క్యాబినెట్ 'ఫోకస్ ఆన్ ఇండియా' పేరిట డాక్యుమెంట్‌ను విడుదల చేయడం సంతోషంగా ఉందన్నారు. నైపుణ్యం కలిగిన భారతీయ ఉద్యోగుల వీసాల సంఖ్యను 20 వేల నుంచి 90 వేలకు పెంచాలని జర్మనీ నిర్ణయించినట్లు ఈ సందర్భంగా మోదీ ప్రకటించారు. ఈ నిర్ణయం జర్మనీ వృద్ధికి దోహదపడుతుందని ప్రధాని అభిప్రాయపడ్డారు.

పాకిస్థాన్‌కు వార్నింగ్ ఇచ్చిన ఫారూక్ అబ్దుల్లా

న్యూఢిల్లీ–నవభూమి: పాకిస్థాన్ వల్లే జమ్మూకశ్మీర్‌లో ఉగ్రదాడులు జరుగుతున్నట్లు నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫారూక్ అబ్దుల్లా తెలిపారు. నిరంతర దాడులను ఆపేయాలని ఆ దేశానికి వార్నింగ్ ఇచ్చారు. స్నేహితులుగా కలిసి ఉండేందుకు పాకిస్థాన్ దారులు వెతుకాలని, లేదంటే పరిస్థితులు ప్రమాదకరంగా మారుతాయని ఫారూక్ అబ్దుల్లా తెలిపారు. కొన్ని రోజుల నుంచి కశ్మీర్‌లో ఉగ్రదాడులు పెరిగిపోయాయి. బారాముల్లాలో గురువారం రాత్రి ఆర్మీ వాహనంపై జరిగిన దాడిలో ఇద్దరు సైనికులు, ఇద్దరు పౌరులు మృతిచెందారు. అంతకు మూడు రోజుల ముందు ఆరుగురు నిర్మాణ కార్మికులు, ఓ డాక్టర్‌ను కాల్చివేశారు. దాడులకు పరిష్కారం కనుగొనే వరకు ఇవి జరుగుతూనే ఉంటాయని, వీటికి మూలాలు తమకు తెలుసు అని, అమాయక ప్రజల్ని చంపే ఘటనలను 30 ఏళ్లుగా చూస్తున్నానని, ఎందుకు పాకిస్థాన్ ఈ దాడులకు పాల్పుడుతోందని, స్వంత భవిష్యత్తునే ఎందుకు నాశనం చేసుకుంటున్నారని, తామేమీ పాకిస్థాన్‌లో భాగం కాదు అని ఫారూక్ అబ్దుల్లా తెలిపారు.

చెన్నై మెట్రో రైల్ మరో రికార్డు..

న్యూఢిల్లీ–నవభూమి: దేశంలోనూ అత్యాధునిక టెక్నాలజీ రోజురోజుకూ విస్తరిస్తోంది. దేశంలోని మెట్రో రైలు వ్యవస్థ మరో అరుదైన ఘనత సాధించింది. ఒకప్పుడు ఏదైనా పని నిమిత్తం కాలినడకన వెళ్లే వాళ్లం. ఆ తదుపరి జంతువుల సహకారంతో గమ్యస్థానాలకు చేరేవాళ్లం. అనంతరం సైకిళ్లు వచ్చాయి. ఆ తరువాత చిన్న చిన్న బండ్లు వచ్చాయి. అనంతరం కార్లు దర్శనమిచ్చాయి. ఇక ట్రాఫిక్ నుంచి బయటపడేందుకు ప్రభుత్వాలు రైళ్లను ప్రవేశపెట్టాయి. బ్రిటిష్ కాలం నాటి నుంచే రైల్వే మార్గం ఉన్నప్పటికీ దానిని మన ప్రభుత్వాలు మరింత విస్తరించాయి. ఆ తరువాత లోకల్ ట్రైన్స్ కూడా అందుబాటులోకి వచ్చాయి. ! ఇక.. ట్రాఫిక్ బాధల నుంచి మరింత చెక్ పెట్టేందుకు దేశంలో మెట్రో రైలు వ్యవస్థను తీసుకొచ్చారు. దేశంలో ప్రధాన నగరాల్లో ఈ మెట్రో వ్యవస్థను తీసుకొచ్చారు. దాంతో రోజూ వేలాది సంఖ్యలో రైళ్లు పట్టాలపై పరిగెడుతూనే ఉన్నాయి. లక్షలాది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చుతూనే ఉన్నాయి. ట్రాఫిక్‌లో గంటల తరబడి ఎదురుచూసే పనిలేకుండా నిమిషాల్లోనే గమ్యస్థానాలకు చేర్చుతున్నాయి. మెట్రో రైళ్లు పరిగెడుతుండగానే దేశంలో బుల్లెట్ ట్రైన్స్ కూడా అందుబాటులోకి వచ్చాయి. కళ్లు మూసి తెరిచే లోపే వందల కిలోమీటర్ల వేగాన్ని అందుకునే టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది. సంజయ్ హాట్ కామెంట్స్ అయితే.. ఈ రైళ్లన్నీ ఇప్పటివరకు డ్రైవర్లు నడిపిస్తేనే నడిచాయి. కానీ.. తాజాగా డ్రైవర్ రహిత మెట్రో రైళు ్లు కూడా అందుబాటులోకి వచ్చాయి. పైలెట్లు అవసరం లేకుండానే లెటెస్ట్ టెక్నాలజీతో పరిగెడుతాయి. దీంతో పరిజ్ఞానంలో భారత్ అగ్ర రాజ్యాల సరసన నిలిచింది. ఇప్పటికే ఢిల్లీ మెట్రో రైలు వ్యవస్థలో దీనిని అమల్లోకి తీసుకొచ్చారు. పశ్చిమ జనక్‌పురి–బొటానికల్ గార్డెన్ మధ్య ఈ రైలు నడుస్తోంది. తాజాగా.. చెన్నై మెట్రో రైల్ ప్రాజెక్టులో భాగంగా ఈ డ్రైవర్ రహిత రైళ్లను అందుబాటులోకి తెస్తున్నారు. దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాన్ని చెన్నై కూడా ఒకటి. దాంతో ఇక్కడ కూడా డ్రైవర్ రహిత రైళ్లను మెట్రో అందుబాటులోకి తీసుకురాబోతోంది. ఇందులో భాగంగా ఈనెల 26న తొలి డ్రైవర్ రహిత రైలును టెస్ట్ డ్రైవర్ ప్రారంభిస్తోంది. పూందమల్లిలోని టెస్ట్ డ్రైవింగ్ ట్రాక్‌లో ఈ రైళ్లను పరీక్షించబోతున్నారు. నిత్యం ట్రాఫిక్‌తో సతమతం అవుతున్న చెన్నై నగర ప్రజలకు మరింత ఊరటనిచ్చేలా మెట్రో రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చారు. తాజాగా.. డ్రైవర్ రహిత రైళ్లను నడపనున్నారు. దీంతో మెట్రో రెండో దశ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మరికొద్ది రోజుల్లోనే పనులు పూర్తయి ఈ రైళ్లు అందుబాటులోకి రాబోతున్నాయి.

కెనడాలో ఏం జరుగుతోంది?

న్యూఢిల్లీ–నవభూమి: ఒక వేర్పాటువాది.. ఒక ఉగ్రవాది హత్య జరిగితే.. నానా యాగీ చేస్తున్న కెనడాలో అసలేం జరుగుతోంది? ఒక వేర్పాటువాదానికి వంత పలుకుతూ భారత్ లాంటి ప్రజాస్వామ్య దేశంపై దాడి చేసేందుకు కెనడా ఎందుకు బరితెగిస్తోంది? ఈ అనైతిక వ్యవహారం వెనుకున్న అసలు సంగతేంటి? కెనడాలో ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య ఎపిసోడ్ లో ఆరోపణలు ఎదుర్కోవటం.. అక్కడి ప్రభుత్వ విచారణను ఎదుర్కోవాల్సి ఉంటుందన్న ప్రకటనల నేపథ్యంలో భారత్ కు తిరిగి వచ్చిన కెనడా భారత హైకమిషనర్ సంజయ్ వర్మ తాజాగా పీటిఐ వార్తా సంస్థకు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా కెనడాలో అసలేం జరుగుతోంది? అన్న అంశంపై సంచలన నిజాల్ని వెల్లడించారు. భారత్ – కెనడా దౌత్య బంధంలో భారీ బీటలు వారిన వేళ సంజయ్ చెప్పిన కీలక అంశాల్ని చూస్తే.. కెనడా వైఖరిలో మార్పునకు కారణాలు స్పష్టంగా అర్థమవుతాయి. ఆయన చేసిన సంచలన వ్యాఖ్యల్లో ముఖ్యాంశాల్ని చూస్తే.. – కెనడాలో ప్రభుత్వం మొదలు రక్షణ బలగాలు.. చివరకు పార్లమెంట్ వరకు అన్ని రాజ్యాంగబద్ధ సంస్థల్లోకి ఖలిస్తానీ సానుభూతిపరులు చొరబడ్డారు. దీంతో..ఖలిస్తానీవాదులు తమ అజెండాను బలంగా ముందుకు వస్తున్నారు. – భారత సార్వభౌమత్వాన్ని సైతం సవాలు చేసే సాహసం చేస్తున్నారు. మన సమగ్రతను అక్కడి ఎంతో మంది కెనడియన్ పార్లమెంటేరియన్లు బహిరంగంగా ప్రశ్నిస్తున్నారు. మిత్రదేశంగా కెనడా... భారత సమగ్రతను గౌరవిస్తుందని తాను భావించానని.. వాళ్లు మాత్రం వెన్నుపోటు పొడిచారు. అత్యంత అనైతికంగా వ్యవహరించారు. – ఖలిస్తానవాదుల కారణంగా కెనడా విదేశాంగ విధానం తప్పుడు పద్ధతుల్లోకి వెళుతోంది. ఓటు బ్యాంక్ ను రక్షించుకోవటానికి రాజకీయ నేతలకు ఖలిస్తానీ వాదుల మద్దతు అవసరమైంది. ఇదే ఇరు దేశాల దౌత్య సంబంధాల క్షీణతకు కారణమవుతోంది. – రోజురోజుకు కెనడా రాజకీయ ముఖచిత్రంలో ఖలిస్తానీ ఉగ్రవాదుల పాత్ర ఎక్కువ అవుతోంది. అక్కడి భారత సంతతి ప్రజలు ప్రశాంత జీవనాన్ని గడుపుతుంటే.. ఖలిస్తానీవాదులు మాత్రం తమ అనైతిక డిమాండ్ల కోసం తెగిస్తున్నారు. %ూశ్రీంశీ =ఘుఽ% – సీజేఐ నోట షాకింగ్ మాట.. అందుకే మార్నింగ్ వాక్ ఆపేశా – ఖలిస్తాన్ వాదనను కెనడాలో ఒక వ్యాపారంగా మార్చేశారు. ఆయుధాలు.. మత్తుపదార్థాల అమ్మకాలు.. అక్రమ రవాణా .. వ్యభిచారం.. బెదిరింపులు లాంటి అనైతిక చర్యలకు పాల్పడుతున్నారు. – అక్టోబరు 12 సాయంత్రం టొరంటో ఎయిర్ పోర్టులో ఉన్నప్పుడు తనకో మెసేజ్ వచ్చిందని.. అర్జెంట్ గా కెనడా విదేశాంగ శాఖకు వచ్చి అధికారులను కలవాలన్న సందేశం అందులో ఉందన్నారు. 13న గ్లోబల్ అఫైర్స్ కెనడా ఆఫీసుకు తాను.. డిప్యూటీ హైకమిషనర్ వెళ్లామని.. నిజ్జర్ హత్య కేసులో మా ప్రమేయం ఉందని.. మమ్మల్ని ఇంటరాగేషన్ చేయాల్సి ఉందని చెప్పారు. రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీసులు మిమ్మల్నివిచారిస్తారు.. విచారణకు అవరోధంగా ఉండి.. మిమ్మల్ని కాపాడుతున్న దౌత్య రక్షణను తీసేస్తామని కెనడా అధికారులు తమతో చెప్పినట్లు పేర్కొన్నారు. – వారి మాటల్ని విన్న తర్వాత మాకో విషయం అర్థమైంది. దౌత్యనీతిని అవహేళన చేస్తూ..నిబంధనలకు నీళ్లు వదిలేస్తూ హైకమిషనర్ ను ప్రశ్నిస్తామని చెప్పటంతో నిర్ఘాంతపోయాం. పలుదేశాల్లో దౌత్యవేత్తగా పని చేసిన తనకు.. గడిచిన 36 ఏళ్ల కెరీర్ లో ఇలాంటి అవమానాన్ని తాను దేశంలోనూ ఎదుర్కోలేదన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు తాము పాల్పడలేదని.. అయినా దౌత్యవేత్తలతో వ్యవహరించాల్సిన పద్ధతి ఇది కాదన్నారు.

సీజేఐ నోట షాకింగ్ మాట.. అందుకే మార్నింగ్ వాక్ ఆపేశా

న్యూఢిల్లీ–నవభూమి: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ తాజాగా ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి 4.15గంటల వేళలో తనకు మార్నింగ్ వాక్ చేసే అలవాటు ఉందన్న ఆయన.. ఈ మధ్యనే తానీ అలవాటుకు చెక్ చెప్పినట్లుగా చెప్పారు. ఇటీవల వైద్యులు తనకు చేసిన హెచ్చరిక కారణంగా మార్నింగ్ వాక్ నిలిపేసినట్లుగా చెప్పారు. శ్వాసకోస సంబంధిత వ్యాధులు రాకుండా ఉండాలంటే ఇంటికే పరిమితం కావాలని.. పొద్దుపొద్దున్నే ఢిల్లీలో మార్నింగ్ వాక్ ఏ మాత్రం మంచిది కాదని చెప్పారని.. అందుకే తానీ రోజు నుంచే మార్నింగ్ వాక్ కు మంగళం పలికినట్లుగా పేర్కొన్నారు. దేశ రాజధానిలో పెరిగిన వాయుకాలుష్యం ఎంత ఎక్కువన్న విషయాన్ని చీఫ్ జస్టిస్ తన మాటలతో చెప్పకనే చెప్పేశారని చెప్పాలి. ఇదిలా ఉండగా.. సుప్రీంకోర్టులో వార్తల్ని కవర్ చేసే జర్నలిస్టులకు సంబంధించి కీలక నిర్ణయాన్ని తీసుకున్నారు. ఇప్పటివరకు సుప్రీంకోర్టులో వార్తల్ని సేకరించేందుకు అధికారిక అక్రిడేషన్ అవసరం. ఇది కావాలన్న వారు తప్పనిసరిగా లా గ్రాడ్యుయేట్ అయి ఉండాలి. అయితే.. ఈ నిబంధనపై ఆశ్చర్యం వ్యక్తం చేసిన ఆయన.. సుప్రీంకోర్టు వార్తల్ని కవర్ చేసే రిపోర్టర్లకు లా డిగ్రీ ఉండాలన్న నిబంధన ఎందుకు పెట్టారో తనకు అర్థం కాలేదన్నారు. అందుకే.. ఆయన ఆ రూల్ ను ఎత్తేస్తూ తాజాగా సంతకం చేశారు. దీంతో..సుప్రీంకోర్టులో వార్తల్ని కవర్ చేసేందుకు లా డిగ్రీ అవసరం లేకుండా పోయింది. ఈ నిర్ణయంతో మరింత మంది జర్నలిస్టులు సుప్రీంకోర్టు అక్రిడేషన్ ను పొందే వీలు కలగనుంది. నవంబరు 10న సీజేఐగా పదవీ విరమణ చేయనున్న ఆయన.. తన హయాంలో పలు సంస్కరణల్ని తీసుకురావటం తెలిసిందే. ప్రత్యక్ష విచారణతో పాటు ఆన్ లైన్ విచారణను కూడా తీసుకురావటం తెలిసిందే.

కాలేజీలో కొట్టుకున్న టీచర్లు, విద్యార్థులు..

పాట్నా: –నవభూమి: కాలేజీలో పరీక్షల నేపథ్యంలో టీచర్లు, విద్యార్థులు కొట్టుకున్నారు. ఈ దాడిలో కొందరు విద్యార్థులు, ఒక స్టూడెంట్ తల్లి తీవ్రంగా గాయపడ్డారు. దీంతో విద్యార్థులు ఆగ్రహించారు. కాలేజీ ప్రిన్సిపాల్, టీచర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీహార్‌లోని బెగుసరాయ్‌లో ఈ సంఘటన జరిగింది. ఎంఆర్‌జేడీ కాలేజీలో జరుగుతున్న పరీక్షలకు కొందరు విద్యార్థులు హాజరయ్యారు. సోదరుడి బదులు ఒక మహిళ బీఏ పార్ట్ 2 ఎగ్జామ్ రాసింది. టీచర్ వద్దకు వెళ్లి సంతకం చేయాలని అడిగింది. దీని గురించి వారిద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఆగ్రహించిన ఆ టీచర్ ఆ తోబుట్టువులను కొట్టాడు. ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు ఎగ్జామ్ హాల్ వద్దకు రాగా వారిని కూడా టీచర్లు కొట్టారు. కాగా, ఆ కుటుంబంపై టీచర్లు దాడి చేయడంపై విద్యార్థులు ఆగ్రహంతో రగిలిపోయారు. వారు ప్రతిఘటించారు. ఈ నేపథ్యంలో టీచర్లు, విద్యార్థులు కొట్టుకున్నారు. ఈ దాడిలో విద్యార్థులైన అభిషేక్ కుమార్, జనక్ నందనీ కుమారి, నిధి భారతి గాయపడ్డారు. అభిషేక్ తల్లి లక్ష్మీదేవి, సోదరుడు కరణ్ కుమార్ తీవ్రంగా గాయపడ్డారు. వారిని హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. మరోవైపు ఈ సంఘటనపై విద్యార్థులు ఆగ్రహంతో రగిలిపోయారు. ఆ కాలేజీ వద్ద నిరసన చేపట్టారు. ప్రిన్సిపాల్, టీచర్లపై చర్యలు తీసుకోవాలని స్టూడెంట్స్ డిమాండ్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు కాలేజీ వద్దకు చేరుకున్నారు. అలాగే హాస్పిటల్‌కు వెళ్లి బాధిత విద్యార్థుల స్టేట్‌మెంట్లను రికార్డ్ చేశారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, కాలేజీ టీచర్లు, విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షణకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

తీవ్ర వాయు కాలుష్యం.. కేంద్రం కీలక సూచనలు

న్యూఢిల్లీ–నవభూమి: దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రంగా ఉన్న విషయం తెలిసిందే. పొరుగు రాష్ట్రాల్లో వ్యర్థాలను తగలబెట్టడానికి తోడు.. పొగ మంచు రాజధాని ప్రాంతాన్ని కమ్మేయడంతో రోజురోజుకూ కాలుష్యం పెరిగిపోతోంది. రాజధానిలో మాత్రమే కాకుండా దేశంలోని పలు ప్రాంతాల్లో వాయు కాలుష్యం తీవ్రంగా పెరిగిపోతోంది. ఈ నేపథ్యంలో కేంద్రం అప్రమత్తమైంది. శీతాకాలం, పండుగలు సమీపిస్తుండటంతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించింది. ఈ మేరకు వివిధ రాష్ట్రాల్లోని వైద్య ఆరోగ్య శాఖలకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖపలు హెచ్చరికలు జారీ చేసింది. వాయు కాలుష్యం తీవ్రతరం అవుతోందని.. ఇది అనారోగ్య పరిస్థితులకు దారి తీస్తుందని ఆందోళన వ్యక్తం చేసింది. బహిరంగ ప్రదేశాల్లో వాకింగ్‌కు వెళ్లడం, ఆటలు ఆడటం వంటి వాటికి ప్రజలు దూరంగా ఉండాలని తెలిపింది. ముఖ్యంగా గర్భిణి స్త్రీలు, పిల్లలు, వృద్ధులు, ట్రాఫిక్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అంతేకాకుండా పంట వ్యర్థాలను తగలపెట్టడం, పండగ సమయంలో బాణాసంచా కాల్చడం వంటివి తగ్గిచడం అతిముఖ్యమైన చర్యలుగా కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రభుత్వ యాప్ ద్వారా ఎప్పటికప్పుడు గాలి నాణ్యతను పర్యవేక్షించాలని సూచించింది. శ్వాసకోశ, గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారు కాలుష్యానికి దూరంగా ఉండాలని.. అలాంటివారు బహిరంగ ప్రదేశాల్లో తిరగడం తగ్గించాలని పేర్కొంది.

ఇదేం విడ్డూరం.. రిటైరయ్యాక క్రికెటర్ కెప్టెన్సీపై నిషేధం ఎత్తివేత

న్యూఢిల్లీ – నవభూమి: ఎవరైనా అంతర్జాతీ య/జాతీయ క్రికెటర్ ను రిటైరయ్యాక సస్పెండ్ చేస్తే ఎలా ఉంటుంది..? చనిపోయిన వ్యక్తికి మరణ శిక్ష వేస్తే ఎలా ఉంటుంది..? ఇప్పుడు ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) చేసిన పని అలానే ఉంది.. ఆరేళ్ల కిందటి ఘటన.. ఐదేళ్ల కిందటే శిక్ష పూర్తి.. ఏడాది కిందటే ఆ క్రికెటర్ రిటైర్ అయ్యాడు.. ఇక అతడు మైదానంలోకి దిగే చాన్సే లేదు.. ఎందుకంటే వయసు కూడా పైబడింది.. అలాంటి క్రికెటర్ పై 'కెప్టెన్సీ' నిషేధాన్ని ఎత్తివేసింది. వినడానికి విడ్డూరంగా ఉన్నప్పటికీ ఇది నిజం. ఇంతకూ ఏం జరిగిందంటే..? ఆరేళ్ల కిందట సంచలనం 2018లో ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు దక్షిణాఫ్రికా టూర్ కు వెళ్లింది. అప్పుడు స్టీవ్ స్మిత్ కెప్టెన్. డేవిడ్ వార్నర్ వైస్ కెప్టెన్. అయితే, దక్షిణాఫ్రికా నుంచి గట్టి పోటీ ఎదురైంది ఆ సిరీస్ లో. దీంతో నాలుగు టెస్టుల సిరీస్ లో చెరో టెస్టు గెలుచుకున్నాయి. అయితే, మూడో టెస్టులో దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్ సాగుతుండగా ఆస్ట్రేలియా ఓపెనర్ కామెరాన్ బాన్ క్రాఫ్ట్ జేబులోంచి ఏదో వస్తువు తీసి బంతిని రుద్దుతున్నట్లు కనిపించాడు. గరుకుగా ఉన్న ఆ వస్తువును సాండ్ పేపర్ గా తర్వాత తేల్చారు. బంతి ఆకారాన్ని మార్చి.. స్వింగ్ కు అనుకూలించేలా చేసేందుకు ఆస్ట్రేలియా పన్నాగ పన్నిందనే ఆరోపణలు వచ్చాయి. దీనివెనుక ఉన్నది డేవిడ్ వార్నర్ అని.. బాన్ క్రాఫ్ట్ ను అలా చేయమని చెప్పింది అతడేనని తర్వాత తేలింది. ఆట ముగిశాక ఆ రోజు సాయంత్రం మీడియాతో బాన్ క్రాఫ్ట్ తాను సాండ్‌పేపర్ ను ఉపయోగించినట్లు ఒప్పుకొన్నాడు. దీనిపై విచారణ చేపట్టిన క్రికెట్ ఆస్ట్రేలియా స్మిత్ ను కెప్టెన్సీ నుంచి తప్పించింది. బాన్‌క్రాఫ్ట్ పై ఆరు నెలల నిషేధం వేసింది. అప్పటికి వైస్ కెప్టెన్ అయిన వార్నర్ ను ఇక 'జీవిత కాలం'లో కెప్టెన్సీ చేపట్టకుండా చేసింది. స్మిత్, వార్నర్ లు ఏడాది నిషేధం ఎదర్కొన్నారు. ఆ తర్వాత ఐపీఎల్ లోనే పునరాగమనం చేశారు. %ూశ్రీంశీ =ఘుఽ% – టీమ్ ఇండియాలో ఇంగ్లిష్ క్రికెటర్.. ఎవరీ వాషింగ్టన్? స్మిత్, వార్నర్ 2019 నుంచి వన్డే, టి20 ప్రపంచ కప్ లు ఆడారు. 2023లో భారత్ లో జరిగిన వన్డే ప్రపంచ కప్ తర్వాత వార్నర్ వన్డేలకు, ఈ ఏడాది ప్రారంభంలో టెస్టులకు, జూన్ లో జరిగిన టి20 ప్రపంచ కప్ తర్వాత టి20లకూ వీడ్కోలు పలికాడు. మొత్తానికి అంతర్జాతీయ క్రికెట్ లో అన్ని ఫార్మాట్ల నుంచి తప్పుకొన్నాడు. అయితే, మళ్లీ ఏమనుకున్నాడో ఏమో.. ఇటీవల టెస్టు రిటైర్మెంట్ ను వెనక్కి తీసుకుంటానని ప్రకటించాడు. కెప్టెన్సీ బ్యాన్ ఎత్తివేత ఎందుకు? క్రికెట్ నుంచి తప్పుకొన్నాక.. అతడిపై ఉన్న 'కెప్టెన్సీ' నిషేధాన్ని ఎత్తివేస్తున్నట్లు ఆస్ట్రేలియా క్రికెట్ బో

సరైకెల్లాలో బీజేపీ అభ్యర్థిగా జార్కండ్ మాజీ సీఎం చంపాయ్ సోరెన్

జార్కండ్-నవభూమి: మాజీ ముఖ్యమంత్రి చంపాయ్ సోరెన్ సరైకెల్లా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. శుక్రవారం ఉదయం పార్టీ స్థానిక నేతలతో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వెళ్లిన చంపాయ్ సోరెన్.. రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని అన్నారు.

జార్కండ్‌లోకి బంగ్లాదేశీ చొరబాటుదారుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నదని, ఈ నేపథ్యంలో కేవలం బీజేపీ మాత్రమే స్థానికులకు, రాష్ట్రంలోని గిరిజనులకు న్యాయం చేయగలదని సోరెన్ అన్నారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 81 సీట్లలో విజయం సాధించబోతున్నదని ఆయన జోస్యం చెప్పారు. కేవలం జార?ండ్‌లోనేగాక, దేశమంతటా బీజేపీ హవా నడుస్తున్నదని అన్నారు. బీజేపీ ప్రభంజనాన్ని అడ్డుకోవడం ఎవరి తరంకాదని ఆయన వ్యాఖ్యానించారు.

డొనాల్డ్ ట్రంప్‌ను నరేంద్ర మోదీతో పోల్చవచ్చు

అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారం ఉత్కంఠభరితంగా సాగుతున్నది. అమెరికాలో ఈ మధ్య నెల రోజులు గడిపిన నాకు భారత్, అమెరికాల మధ్య ఎన్నికల ప్రచార తీరులో అనేక పోలికలు ఉన్నట్టుగా అనిపించింది. ఆరోపణలు, ప్రత్యారోపణలు, బురదజల్లడాలు, విషం కక్కడాల వంటివి ఉమ్మడి లక్షణాలుగా భావించవచ్చు. అయితే అక్కడ కొంచెం ఇంకా మర్యాదామన్ననలు పాటిస్తుంటే, ఇండియాలో మాత్రం ప్రత్యర్థిని తక్కువచేసి చూపడానికి హద్దులుండవు.

రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌ను మన దేశ ప్రధాని నరేంద్ర మోదీతో సులభంగానే పోల్చవచ్చు. ఇద్దరూ డెబ్బయ్యో వడిలో ఉన్నారు. కాకపోతే ట్రంప్ ఓ నాలుగేండ్లు పెద్ద. మోదీ రోజూ యోగా లాంటివి చేస్తూ ఆరోగ్యంతో ఉంటారు. కానీ, 75 ఏండ్ల ట్రంప్ అంత దిట్టంగా కనిపించరు. ఆసక్తికర విషయం ఏమంటే ట్రంప్, మోదీ ఇద్దరూ ఎన్నికల్లో దేవుని ప్రస్తావన తెస్తారు.ఇక ఎన్నికలకు కొన్ని రోజులే ఉన్నాయి. ఎవరు వైట్‌హౌస్ విజేత అవుతారో అప్పుడే చెప్పగలిగే పరిస్థితి లేదు. ప్రత్యర్థులు ఇద్దరూ చురుకైన వాళ్లే. తక్షణ ప్రతిస్పందనను ఇస్తున్నవాళ్లే. వారి తరహాలోనే నరేం ద్ర మోదీ, రాహుల్‌గాంధీ ముఖాముఖి ఎప్పుడైనా వచ్చే అవకాశం ఉన్నదా అని ఆలోచిస్తే గమ్మత్తుగా అనిపిస్తుంది. వారంత నిశ్చయంగా నిబ్బరంగా ఒకరినొకరు విమర్శించుకుంటూ చర్చను కొనసాగించగలరా? జాతీయత, భద్రత, ప్రజా ప్రాముఖ్యానికి సంబంధించిన అంశాలను వారు చర్చించగలరా? కానీ, ఇద్దరూ అందుకు సిద్ధపడతారని చెప్పలేం. గత లోక్‌సభ ఎన్నికల సమయంలో మోదీని రాహుల్ గాంధీ చర్చకు పిలిచినా ఏమీ జరగలేదు.అమెరికా అధ్యక్ష అభ్యర్థులు ఒకరినొకరు దారుణంగానే తిట్టుకుంటున్నారు. కమలా హ్యారిస్ బైడెన్ కన్నా ఘోరమని, బలహీనురాలు, అసమర్థురాలు అని ట్రంప్ విమర్శిస్తున్నారు. కాగా, కమల తన ప్రత్యర్థిని అబద్ధాలకోరు అంటున్నారు. రాహుల్ గాంధీ, నరేంద్ర మోదీ రెండున్నర గంటల పాటు ఒకే వేదికపై ఏకబిగిన చర్చించగలరా? లోక్‌సభలోనే ఇద్దరూ ముఖాముఖిగా ఎక్కువసేపు కూర్చున్న దాఖలాలు అయితే లేవు. ఇక భారతదేశంలో ఆయా రాష్ట్రాన్ని బట్టి, ప్రాంతాన్ని బట్టి అంశాల ఎంపిక జరుగుతుంటుంది. ప్రసంగాలలో అత్యధిక సమయం అవతలివారిపై బురద చల్లడానికే కేటాయిస్తుంటారు. మిగిలినది ఏదైనా ఉంటే చెంచాలు దానిని విజయవంతంగా పూర్తిచేస్తారు. అమెరికాలోని మీడియా సంస్థలు మన ఛానళ్ల తరహాలోనే తమ తమ పక్షపాత ధోరణులు కలిగి ఉన్నాయి. కమలా హ్యారిస్ 60 నిమిషాల పాటు సీబీఎస్ న్యూస్‌కు ఇంటర్వ్యూ ఇచ్చారు. పండివార్చారని ట్రంప్ ఆరోపిస్తున్నారు. అంతేకాదు కాంగ్రెస్ ముందు విచారణకు సీబీఎస్ న్యూస్‌ను రప్పిస్తానని కూడా బెదిరిస్తున్నారు. ఇక భారతదేశంలోనూ టీవీ ఛానళ్లు ఏదో ఒక పార్టీ వైపు మొగ్గడం, అత్యధికం పాలక పక్షానికే జై కొట్టడం తెలిసిందే.అతి పురాతన ప్రజాస్వామ్యమైన అమెరికాకు, అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారత్‌కు ఎన్నికల ప్రచా రం విషయంలో చాలా పోలికలున్నాయి. రెం డు దేశాల్లో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ప్రమాదం లో పడ్డాయనే మాటలు పదేపదే వినిపిస్తుంటాయి. బీజేపీ ఎన్నికల్లో అక్రమాలు చేస్తున్నదని, రాజ్యాంగం మార్చేందుకు ఎత్తుగడలు వేస్తున్నదని కాంగ్రెస్ ఆరోపిస్తుంది. అదే తరహాలో డొనాల్డ్ ట్రంప్ గత ఎన్నికల తీర్పును ఇప్పటికీ ఒప్పుకోనేలేదు.ఇండియాలో లాగే అమెరికాలోనూ తాయిలాలు ప్రకటించే సంస్కృతి బాగానే వర్ధిల్లుతున్నది. సమాజంలోని చిన్న వ్యాపారులు, యువత, మహిళలకు, ఇండ్లు లేనివారికి అన్నీ సమకూరుస్తామని అభ్యర్థులు ఇద్దరు హామీలు గుప్పించేస్తున్నారు. కమల హ్యారిస్ అయితే కొత్తగా వ్యాపారాలు ప్రారంభించే వారికి 50 వేల డాలర్లు రాయితీగా ఇస్తానని వాగ్దానం చేశారు. మొదటిసారిగా ఇల్లు కొంటున్నవారికి 25 వేల వరకు సహాయం అందజేస్తామని చెప్తున్నారు. భారత్‌లో ఎక్కువ ఓట్లు పొందేందుకు పార్టీ నేతలు సరిహద్దుల్లో చొరబాట్లకు మీరు కారణమంటే మీరు కారణమని ఒకరి మీద ఒకరు నిందలు వేసుకోవడం మనం చూస్తుంటాం. ఈ చొరబాటు అనేది బంగ్లాదేశ్‌లోని పరిస్థితుల కారణంగా ఇండియాలోకి శరణార్థులుగా వచ్చిన రోహింగ్యాల చుట్టూనే తిరుగుతుంది. వారు మనదేశంలో భద్రతకు ముప్పుగా పరిణమిస్తున్నారనే వాదనలూ వినిపిస్తుంటాయి. అమెరికా అంతకంటే పెద్ద సమస్యను ఎదుర్కొంటున్నది. చట్ట విరుద్ధమైన చొరబాట్లు బైడెన్ పరిపాలనలో తారస్థాయికి చేరాయని ట్రంప్ ఆరోపిస్తున్నారు. కోటి పది లక్షల మంది కాందిశీకులను ఎలా వెనుక పంపిస్తారని నిలదీస్తున్నా రు. వెనిజులా తదితర దేశాల నుంచి అమెరికాకు నేర స్థులు వలస రావడం వల్ల ఆయా దేశాల్లో నేరాలు తగ్గాయని ఆయన వాదన. ఓట్ల కోసమే డెమొక్రాట్లు కాందిశీకులను రానిస్తున్నారని అంటారాయన. అది చాలదన్నట్టుగా స్ప్రింగ్ ఫీల్డ్‌లో స్థిరపడిన కాందిశీకులు అక్కడి ప్రజలు పెంచుకునే కుక్కలు, పిల్లులను తినేస్తున్నారని వింతైన ధోరణిలో మాట్లాడారు. అయితే ఈ విషయాన్ని మీడియా తిరస్కరించింది. ఈలోగా చొరబాటుదారులు, జంతువులకు సంబంధించిన అనేక మీమ్‌లు సోషల్ మీడియాను ముంచెత్తాయి.ఇక చీలిక రాజకీయాల గురించి ప్రత్యర్థి పార్టీలు ఆరోపించుకోవడమనేది అమెరికాలో, భారత్‌లోనూ ఉన్నది. ఇండియాలో కులవ్యవస్థ అయితే అమెరికా లో జాతి వివక్ష అంశాలుగా ఉంటాయి. కమలా హ్యారిస్ తండ్రి ఆఫ్రో-జమైకన్, తల్లి భారతీయ మూలాలున్న వ్యక్తి. తాను సాధారణ స్థాయి నుంచి పైకి వచ్చానని ఆమె చెప్పుకుంటుంటారు. ట్రంప్ విధానాలు వివక్షపూరితమైనవని, నల్లజాతి వారి పట్ల ఆయనకు వ్యతిరేకత ఉన్నదని, తాను గనుక అమెరి కా అధ్యక్ష పదవిని గెలిస్తే వారందరి సంక్షేమం కోసం విధానాలు, కార్యక్రమాలు తీసుకొస్తానని వాగ్దానం చేస్తున్నారు. మోదీ తాను చాయ్‌వాలా అని గతంలో పదేపదే చెప్పుకున్న సంగతి ఈ సందర్భంగా గుర్తుకు రాక మానదు. ఇలా ఎన్నో పోలికలు ఉన్నట్టుగా కనిపిస్తున్నప్పటికీ భిన్నత్వాలకూ కొదవేం లేదు. అయితే మన దేశంలో ఎన్నికల ఫలితాలు సత్వరమే, అంటే అమెరికా కన్నా చాలా ముందుగా వెలువడుతుంటాయి. ఇది మనం కొద్దిగా గర్వించాల్సిన విషయం. అమెరికా ఇన్నాళ్లయినా ఆ స్థాయికి మాత్రం రాలేకపోయింది.

అనర్హులకు 'ఉపాధి హామీ' వద్దు

మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పల్లెలకు పండగ తేవాలన్నా, పంచాయతీలను నిజంగా బలోపేతం చెయ్యాలన్నా, రాష్ట్ర ప్రభుత్వ తక్షణం చేయాల్సింది- జాబ్ కార్డులు పొంది ఉన్న లక్షలమంది అనర్హులను తొలగించటం, దుర్వినియోగమవుతున్న కోట్ల నిధులు అసలైన గ్రామాభివృద్ధికి దోహదపడేలా చర్యలు చేపట్టటం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖామాత్యులు పవన్ కళ్యాణ్ గ్రామాలలో సామాజిక, ఆర్థిక మార్పు జరగాలని గ్రామ సభలకూ, ఉపాధి హామీ పథకానికీ ఇస్తున్న ప్రాధాన్యత హర్షణీయం. కాని, వారు నిజాయతీగా చేస్తున్న కృషి సత్ఫలితాలను ఇవ్వాలంటే, నిజంగా ఉపాధి - ఆర్థిక ఆలంబన అవసరమైన, అర్హత గలిగిన నిరుపేద కుటుంబాల -వ్యక్తులకు మాత్రమే జాబ్ కార్డులకు దక్కే దిశగా అడుగులు వెయ్యాలి.

ప్రతీ గ్రామంలో అర్హత లేని వేలమంది ఈ పథకానికి రిజిస్టర్ అవ్వటంతో, నిజంగా సంవత్సరంలో వంద రోజుల ఉపాధి అవసరమైన పేదవారికి 35%-%40 రోజులు కూడా పని కల్పించ లేకపోతున్నారు. అంతేకాదు, గ్రామ పంచాయతీ స్థాయిలో, ప్రతీ ఏటా కొన్ని కోట్ల రూపాయల నిధులు ఖర్చవుతున్నప్పటికీ నాణ్యమైన పనులు చేపట్టలేకపోతున్నారు. వేలమంది అనర్హులతో ఉపాధి హామీ పనులను సమన్వయం చేయటం అధికారులకూ పెద్ద తలనొప్పిగా మారింది.

గ్రామీణ ప్రాంతాలలో పద్దెనిమిది సంవత్సరాలు పైబడిన, అత్యంత నిస్సహాయ ప్రజలకు, నైపుణ్యం లేని శ్రామిక పని చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చే ప్రతీ గ్రామీణ పేద కుటుంబానికి ఐదు కిలోమీటర్ల పరిధిలోనే, ఒక ఆర్థిక సంవత్సరంలో కనీసం వంద రోజుల పని కల్పించి, కనీస వేతనానికి హామీ ఇస్తూ ఈ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం 2005లో ప్రవేశపెట్టింది. దేశంలో 200 జిల్లాలలో 2006లో మొదట ఈ పథకాన్ని అమలు చేసినా, ఆంధ్రప్రదేశ్‌లో 2008 నుండి మాత్రమే అమలులోకి వచ్చింది.

అప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ పథకం ద్వారా లబ్ధి పొందటానికి ఎలాంటి వారు దరఖాస్తు చేసుకుని జాబ్ కార్డులను పొందారు అనే విషయాలను పరిశీలిస్తే విస్తు గొలిపే నిజాలు వెలుగులోకి వచ్చాయి. సాపేక్షంగా అభివృద్ధి చెందిన ఒక గోదావరి జిల్లాలోని ఒక గ్రామ పంచాయతీని కేస్ స్టడీగా తీసుకోగా-2011 జనాభా లెక్కల ప్రకారం 8,925 పూర్తి జనాభాతో, 2,744 కుటుంబాలు నివసిస్తున్న ఈ గ్రామంలో, 2008-2011 సమయంలోనే 4,185 మంది, అంటే సుమారు 46.8శాతం గ్రామ జనాభా, ఉపాధి హామీ పథకానికి రిజిస్టర్ అయ్యారు. ఈ పథకం కేవలం 18ఏళ్ళు పై బడిన, శారీరక శ్రమ చేయగల వయోజనుల కోసమని ప్రకటించినప్పటికీ%-% 2008 నుంచి 2024 వరకు కూడా పిల్లలు, అలాగే వృద్ధాప్య పింఛన్లు పొందుతున్న వృద్ధులు సైతం ఉపాధికి జాబ్ కార్డ్ పొందారు. వ్యాపారస్తులు, పంచాయతీ సిబ్బంది, లక్షల ఆస్తులున్న గ్రామస్తులే కాదు, ఊరి బయట హైదరాబాద్ వంటి నగరాలలో ఐటీ ఉద్యోగాలు, ప్రైవేట్ ఉద్యోగాలు చేస్తున్నవారు కూడా ఎంతోమంది ఉపాధి హామీ పథకానికి కూలీలుగా రిజిస్టర్ అయ్యారు. వీరు ఎలాంటి పని చేయకుండానే ఇంట్లోనే ఉండి, లేదా కేవలం మస్టర్ వేయించుకోవటానికి కాలక్షేపానికి వచ్చి వెళ్ళేవారితో, లేదా వారి బదులు వారి పిల్లలను కూడా పనికి పంపి, హాజరు వేయించుకుంటూ లబ్ధి పొందుతున్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఈ ఒక్క గ్రామంలోనే 2,059 కుటుంబాల నుంచి 3,929 మంది గ్రామస్తులు ఉపాధి పనులలో వేతనంగా, సుమారు రూ.243 చొప్పున, కోటి డెబ్బై లక్షల రూపాయలకు పైగా పొందారు. కాని, ఇన్ని కుటుంబాలకు సగటున పని కల్పించింది 34 రోజులు మాత్రమే. 2023-24లో 100 రోజుల పని కలిపించగలిగింది కేవలం తొమ్మిది కుటుంబాలకు అయితే, 2022--23లో రెండు కుటుంబాలకు మాత్రమే. 2022-23లో 396 కొత్త - పాత పనులను గుర్తిస్తే, 99 పనులను మాత్రమే పూర్తిగా చేయగలిగారు. కనీసం ఈ దశాబ్ద కాలంలో, ఇలా ప్రతీ ఏటా లక్షలు, కోట్లు వేతనాలకు ఖర్చు పెడుతూ 99శాతానికి పైగా చేసిన అభివృద్ధి పనులు ముఖ్యంగా ఏంటీ అంటే%-% గ్రామంలోని పంట బోదెలు, కాలువలు, చెరువుల సమీపంలో పూడికతీత, కలుపును తొలగించే పనులు మాత్రమే. కాని ఇందులో మెటీరియల్ నిమిత్తం ఉన్న నిధులను వినియోగించి రాజకీయ కార్యకర్తలు కాంట్రాక్టర్లుగా గ్రామంలో సిమెంట్ రహదారులు, మురుగునీటి కాలువలు, డంపింగ్ షెడ్, ప్రభుత్వ గృహాల కాలనీని చదును చేయటం వంటి పనులు ఈ పదేళ్ళల్లో చేపట్టారు. గత నాలుగేళ్ళల్లో ప్రతీ ఏటా 50 లక్షల నుంచి కోటి 30 లక్షల రూపాయలకు పైగా ఈ కాంట్రాక్ట్ పనుల నిమిత్తం ఖర్చు అయ్యాయి. ఉపాధి హామీ పథకానికి లబ్ధిదారుల ఎంపిక, క్షేత్రస్థాయి సిబ్బంది ఎంపిక మొదలుకొని గ్రామంలో పనులను గుర్తించి అమలు చేసే వరకు రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ గ్రామ పార్టీ కార్యకర్తలు -వ్యక్తిగత లబ్ధి పొందటం కోసం అధికారులపై ఒత్తిడి పెంచి నిబంధనలను అతిక్రమించటంతో ఉపాధి హామీ పథకం నిర్దేశిత లక్ష్యాలను చేరలేకపోతుంది. ఈ పథకంతో పంచాయతీలు-, ప్రజాస్వామ్యం బలోపేతం అవ్వటం కాదు, రాజకీయ కార్యకర్తలు బలోపేతం అయ్యారు. సంక్షేమ పథకాలు, ప్రభుత్వ నిధులు, నిర్ణయాధికారం వారి గుప్పెట్లోకి చేరి ప్రజాస్వామ్య వ్యవస్థలను మరింత బలహీనపరచాయి.మార్చి 2024లో ఉపాధి వేతనం రూ.300కు పెంచాక రిజిస్టర్ చేసుకునే అనర్హుల సంఖ్య మరింత ఎక్కువ పెరిగింది. అంతేకాదు%-% ఉపాధి హామీ పథకం ద్వారా ఒక కూరగాయల మార్కెట్, గ్రంథాలయం, ఆసుపత్రి, కంపోస్ట్ షెడ్, గ్రామ వనం వంటి స్థిరమైన ఆస్తులు నిర్మించాలన్నా పంచాయతీకి భూములూ ఉండాలి. గ్రామాలు పార్టీ కార్యకర్తల సామ్రాజ్యాలుగా మారిపోయాక ప్రభుత్వ భూములు, వనరులన్నీ అక్రమార్కుల సొంతం అయ్యాయి. స్థానిక ప్రభుత్వాలకు ఎన్నికైన ప్రజాప్రతినిధులు సైతం, అత్యంత కీలకమైన ప్రభుత్వ స్థలాలను అమ్మి లాభం పొందుతున్నారు. ఇది ఒక్క గ్రామ పంచాయతీ కథ కాదు, రాష్ట్రంలో, దేశంలో ఉపాధి హామీ పథకం ఏ విధంగా దుర్వినియోగం అవుతుందో తెలియచెప్పే.. ప్రతీ గ్రామ కథ.

గ్రామసభల ద్వారా, పంచాయతీ వ్యవస్థ ద్వారా, గ్రామస్థాయిలో ప్రజలే నేరుగా పాల్గొని గ్రామానికి సంబంధించిన నిర్ణయాలు తీసుకోవాలనే దృక్పథంతో పవన్ కళ్యాణ్ ప్రభుత్వం ఏర్పడగానే రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే వైపు తొలి అడుగులు వేసారు. శుభపరిణామం. ఆ అడుగులు విజయం వైపు చేరాలంటే, మొదట ఉపాధి హామీ వంటి సంక్షేమ పథకాలలో రాష్ట్రవ్యాప్తంగా ఎటువంటి అర్హత లేని లక్షలాదిమంది లబ్ధిదారులను పూర్తిగా తొలగించాలి. 18 సంవత్సరాలు దాటిన వయోజనులకు మాత్రమే అర్హత ఇవ్వటమే కాకుండా, జాబ్ కార్డ్ పొందటానికి, ముఖ్యంగా వృద్ధాప్య పింఛనులు పొందుతున్నవారికి ఈ పథకం వర్తించకుండా, వయోపరిమితి కూడా ఉండేలా నిబంధనలను రూపకల్పన చెయ్యాలి. క్షేత్రస్థాయిలో అనర్హులు లబ్ధిపొందుతున్నా, కాలక్షేపం చేసి ఎటువంటి పని చేయనివారైనా, గుర్తించి తొలగించటానికి, సామాన్య ప్రజలు సైతం, వాచ్ డాగ్‌గా ఉండి రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం అందించటానికి వీలుగా, ఒక వెబ్ పోర్టల్ లేదా వాట్సాప్ నంబర్‌ను అందుబాటులోకి తేవాలి. పంచాయతీ భూములలో విచ్చలవిడిగా పెరుగుతున్న ఆక్రమణలను వెంటనే తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఏపీ హైకోర్టు 2022లో ఇచ్చిన ఆదేశాలను వెనువెంటనే అమలుచెయ్యాలి.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ గ్రామ పంచాయితీనీ వాట్సాప్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లోకి తీసుకురావాలి. ఓటర్లు అందర్నీ సభ్యులుగా చేర్చాలి. రోజూవారీ గ్రామాభివృద్ధి పనులు, తీర్మానాలు, కార్యకలాపాలు, పంచాయతీ ఆదాయవ్యయాలు, ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక, పంచాయతీల పనితీరు, పూర్తి పారదర్శకతతో, ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేలా, అన్ని నిర్ణయాలను వెంటనే ప్రచురించేలా పబ్లిక్ వెబ్ పేజీ, సామాజిక మాధ్యమాల్లో పేజీలు ఏర్పాటు చేయాలి. అసెంబ్లీ, పార్లమెంట్ సమావేశాల మాదిరిగానే ప్రతీ గ్రామపంచాయతీ తమ బోర్డు సమావేశాలను, గ్రామసభలను ప్రత్యక్ష ప్రసారం చేయాలి. పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంచుతుంది, అవినీతిని కట్టడి చేస్తుంది, ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తుంది. ప్రజాస్వామ్యంలో ప్రజలనే ప్రభువులను చేస్తుంది. పల్లెల్లో నిజమైన పండుగ తెస్తుంది.

భారతీయులకు విదేశాలపై మోజు

చదువు కోసం, ఉపాధి కోసం, సమాజంలో గుర్తింపు కోసం అనేకమంది ఇతర దేశాల వైపు చూస్తున్నారు. పాశ్చాత్య దేశాల్లో ఉండటాన్ని ఓ హోదాలాగా భావిస్తున్నారు. పై కారణాల వల్లనే ఏటా లక్షల మంది భారత్‌ను వీడుతున్నారు. అయితే ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా గొప్పలు చెప్పుకొనే పాలకులు దేశంలోని యువతకు ఉపాధి చూపకపోవడమే భవిష్య భారతం తరలిపోవడానికి ప్రధాన కారణం.

భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రకారం.. 3.21 కోట్ల మంది భారతీయులు వివిధ దేశాల్లో ఉంటున్నారు. వీరే కాకుండా ఏటా సుమారుగా 25 లక్షల మంది మన దేశాన్ని వీడుతున్నారు. విదేశాల బాట పట్టేవారిలో భారతీయులే అత్యధికం కావడం గమనార్హం. ఈ విషయంలో భారత్ ప్రథమ స్థానంలో ఉన్నది. విదేశాలకు వెళ్తున్నవారిలో అనేకమంది కొన్నేండ్లకు భారత పౌరసత్వాన్ని వదిలేస్తున్నారు. విదేశీ వ్యవహారాల శాఖ ప్రకారం.. 2020లో 85,256 మంది పౌరసత్వాన్ని వదిలేసుకున్నారు. 2021లో 1,63,370 మంది, 2022లో 2,25,650 మంది పౌరసత్వాన్ని వదులుకున్నారు. వీరిలో కోటీశ్వరుల సంఖ్య సుమారు 8 వేలు. 2011 నుంచి చూసుకుంటే 17 లక్షల మందికి పైగా భారతీయులు విదేశీయులుగా మారారు. అంటే సుమారుగా ఒక్కరోజుకు 604 మంది అన్నమాట. 2014లో ఈ సంఖ్య 304 మాత్రమే. యూఏఈ, యూఎస్ఏ, సౌదీ అరేబియా, ఆస్ట్రేలియా, కెనడా, యూకే, కువైట్, ఒమన్ తదితర దేశాల్లో ఎక్కువమంది సెటిల్ అవుతున్నారు.మన దేశంలో జనాభాకు తగ్గట్టుగా విశ్వవిద్యాలయాలు లేకపోవడం, జేఈఈ, నీట్‌కు పోటీ ఎక్కువగా ఉండటం తదితర కారణాల వల్ల విద్యార్థులు విదేశాలకు తరలిపోతున్నారు. మన దేశంతో పోలిస్తే విదేశీ యూనివర్సిటీల్లో నాణ్యమైన విద్య అందడం, వసతులు, ఉపాధి అవకాశాలు తదితర కారణాల వల్ల భారతీయ విద్యార్థులు పాశ్చాత్య దేశాలవైపు చూస్తున్నారు. విద్యార్థులతో పాటు ఇతర వయసుల వారు దేశాన్ని వీడుతున్నారు. ఎక్స్‌ప్యాక్ట్ ఇన్‌సైడర్ 2021 ప్రకారం.. విదేశాలకు వెళ్తున్న భారతీయుల సగటు వయస్సు 38.7 ఏండ్లు. అత్యధికులు పురుషులే. కెరీర్ కోసం విదేశాలకు వెళ్లేవారి ప్రపంచ సగటు 47 శాతం ఉండగా, ఈ విషయంలో భారతీయుల సగటు 59 శాతంగా ఉన్నది.

భారతీయులు ఎక్కువగా విదేశాలకు ఎందుకు వెళు న్నారనే అంశంపై 'టైమ్స్ ఆఫ్ ఇండియా' 2023లో సర్వే చేసింది. ఆ సర్వే ప్రకారం.. విదేశాల్లో 8 గంటలే పని చేయాలన్న నిబంధనను కచ్చితంగా అమలుచేయడం, ఎక్కువ గంటలు పనిచేస్తే అందుకు నగదు చెల్లింపులు, తక్కువ ట్రాఫిక్, తక్కువ గాలి కాలుష్యం, అవినీతి తక్కువగా ఉండటం తదితర కారణాలను సర్వేలో పాల్గొన్నవారు చెప్పారు. అదే సమయంలో భారత్‌లో ప్రభుత్వాలు రాజకీయ నాయకుల నిర్ణయాలపై నడవటం.. కులం, మతం, ప్రాంతం ప్రాతిపదికన అభివృద్ధికి విరోధం కలిగించడం.. అవినీతి, లంచం తదితర కారణాల వల్ల విదేశాల బాట పడుతున్నట్టు మరి కొంతమంది చెప్పుకొచ్చారు.ఉపాధి అవకాశాలు లేకపోవడం కూడా మరో కారణం. 'సెంటర్ ఫర్ మానిటర్ ఇన్ ఇండియన్ ఎకానమీ- 2022' నివేదిక ప్రకారం.. ఆ ఏడాది మొదటి 9 నెలల నిరుద్యోగ రేటు 7 శాతంగా ఉంటే డిసెంబర్‌లో 8.3 శాతానికి పెరిగింది. అర్బన్ నిరుద్యోగ రేటు 10.9 శాతంగా ఉండటం గమనార్హం. పత్రికా స్వేచ్ఛ లేకపోవడం, పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ అమలుతో ఆర్థికవ్యవస్థ మందగమనం కూడా వలసలకు కారణాలే. ఎంతో ప్రతిభ ఉన్నవారు వలసలు పోవడం వల్ల మన దేశం భారీగా నష్టపోతున్నది. నాణ్యమైన విద్య, ఉపాధి, ఉద్యోగాలను కల్పించి ప్రజల జీవన ప్రమాణాలను పెంచి వలసలను తగ్గించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపై దృష్టిసారించాలి.

ధన త్రయోదశి రోజు బంగారం కొంటే మేలా, వెండి కొంటే బెస్టా

భక్తి



భారతదేశ హిందూ క్యాలెండర్లో చాలా తిథులకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ధన త్రయోదశి రోజు ఆయుర్వేదానికి మూల పురుషుడు అయిన ధన్వంతరి భూమి మీద ఉద్భవించాడని చెబుతారు. ఆయుర్వేదంలో ప్రతి వైద్యుడు ఔషధాన్ని ఇచ్చేముందు ధన్వంతరిని స్మరించుకునే రోగులకు ఇస్తుంటారు కూడా. అయితే చాలామందికి ధన త్రయోదశి రోజు బంగారం లేదా వెండి, లేదా మరింకేదైనా విలువైన వస్తువులు కొనడం అలవాటుగా ఉంటుంది. ఎక్కువ మంది బంగారం లేదా వెండి వైపు మొగ్గు చూపుతారు. ఈ రెండింటిలో ఏది కొంటే మంచిది తెలుసుకుంటే..

బంగారం..భారతీయులు బంగారాన్ని విలువైన లోహం గానే కాకుండా సంపదకు, సమాజంలో గౌరవానికి చిహ్నంగా భావిస్తారు. ఆభరణాలు, నాణేలు, దేవతా మూర్తి విగ్రహాలు మొదలైనవి బంగారంతో చేసినవి చాలామంది వినియోగిస్తుంటారు.

ఆర్థిక కోణంలో చూస్తే బంగారాన్ని కొనడం అంటే మంచి మార్గంలో పెట్టుబడి పెట్టడమే. బంగారానికి ఎప్పుడూ విలువ ఉంటుందని అంటున్నారు. అయితే ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సంక్షోభం నెలకొనడం వల్ల చాలామంది బంగారంలో పెట్టుబడులు పెట్టడానికి వెనుకడుగు వేస్తున్నారు.బంగారాన్ని ఇబ్బంది లేకుండా కొనుగోలు చేయడం, తిరిగి విక్రయించడం సులభం. ఆర్థిక మాంద్యం సమయాలలో బంగారం ధరలు సానుకూలంగా పెరుగుతుంటాయి.

బంగారం రేట్లు మరింత పెరగడం లేదా స్థిరంగా ఉండటం జరుగుతుందే తప్ప తగ్గడం అంటూ ఉండదట. కాబట్టి ఆసక్తి ఉన్నవారు బంగారం కొనడం మేలట.

వెండి..బంగారం తో పోలిస్తే వెండి ధర తక్కువ. డబ్బులు ఎక్కువగా లేకపోయినా వెండిని కొనుగోలు చేయవచ్చు.సిల్వర్ ను ఎలక్ట్రానిక్స్ , సోలార్ ప్యానెల్స్ తో పాటు చాలా వైద్య పరికరాలలో కూడా ఉపయోగిస్తుంటారు. వెండికి డిమాండ్ పెరగడానికి ఇది కూడా కారణం. కాబట్టి వెండి కూడా క్రమంగా రేటు పెరుగుతూ ఉంటుంది. వెండి కొనుగోలులో కూడా పెట్టుబడి పెట్టడం మంచిదే. బుల్ మార్కెట్లలో వెండి ధర వేగంగా పెరుగుతుంది. ఆర్థిక వ్యవస్థ బాగున్న సమయంలో వెండి ధరలు స్పైక్ లో ఉండవచ్చు.

ప్రయోజనం..బంగారం, వెండి కేవలం కొనుగోలు చేసి పెట్టుబడులు పెట్టడం గానే కాకుండా వస్తు రూపంగా కూడా చేతిలో ఉంటాయి. ఆర్థిక వృద్ధిని దృష్టిలో ఉంచుకుని బంగారం, వెండిని కొనుగోలు చేయడం మంచిది.

బంగారాన్ని కొంటే ఎక్కువ కాలం స్థిరంగా ఉన్న పెట్టుబడులు పెట్టినవారు అవుతారట.

వెండిని కొంటే ఎక్కువ ఖర్చు లేకుండా మంచి మార్గంలో పెట్టుబడి పెట్టినట్టు అని అంటున్నారు.

కాబట్టి ధన త్రయోదశి రోజు బంగారం, వెండి లను ఆర్థిక పరిస్థితిని బట్టి కొనుగోలు చేయడం మంచిది.

ఒత్తిడిని జయించండి ఇలా

పని ఒత్తిడి.. ఈ మాట ప్రతి రోజూ వింటూ ఉంటాం. ఆఫీసు పనితో పాటుగా ఇంటి పని కూడా ఉంటుంది కాబట్టి మహిళా ఉద్యోగులకు ఈ ఒత్తిడి మరింతగా ఉంటుంది. ఈ ఒత్తిడిని నియంత్రణలో పెట్టుకోకపోతే అనేక రకాల మానసిక సమస్యలతో పాటుగా శారరీక సమస్యలు కూడా వస్తాయంటున్నారు నిపుణులు. ఈ ఒత్తిడిని నియంత్రించటానికి కొన్ని మార్గాలను కూడా సూచిస్తున్నారు.పని చేస్తూనే మధ్యలో బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్‌లు వంటివి చేస్తే ఒత్తిడి తగ్గుతుంది. ఇలా క్రమం తప్పకుండా ప్రతి రోజు చేయటం వల్ల దీర్ఘకాలిక ప్రయోజనాలు ఎన్నో ఉంటాయి.మనకు ఇష్టమైన వ్యక్తుల ఫోటోలు లేదా బొమ్మలను డెస్క్ మీద పెట్టుకోవటం వల్ల- వాటిని చూసినప్పుడల్లా మన ఆలోచనలు మారతాయి. దీని వల్ల ఒత్తిడి తగ్గుతుంది.సమయం చిక్కినప్పుడు కుటుంబ సభ్యులతోను.. స్నేహితులతోను ఫోన్‌లో మాట్లాడితే పని ఒత్తిడి తగ్గుతుంది. అయితే పని వదిలేసి ఫోన్లలో మాట్లాడటం మొదలెడితే ఒత్తిడి తగ్గదు సరికదా.. పెరుగుతుంది.ఎక్కువ సేపు ఆఫీసులోనే గడుపుతారు కాబట్టి రోజుకు కనీసం రెండు లీటర్ల నీళ్లైనా తాగాలి. దీని వల్ల శరీరానికి అదనంగా ఆక్సిజన్ లభిస్తుంది. ఒత్తిడి నుంచి కొంత ఉపశమనం లభిస్తుంది.ఉదయాన్నే లేచిన వెంటనే యోగా చేయటం వల్ల కూడా ప్రయోజనం ఉంటుంది.ఆఫీసులో చేయగలిగిన ఎక్సర్‌సైజ్‌లుకుర్చీలో కూర్చోండి. కళ్లు మూసుకొని మీ తల పైభాగంలో ఒక అద్భుతమైన శక్తి ఉన్నట్లు భావించండి. అది శరీరంలోని అన్ని భాగాలకు వ్యాపిస్తున్నట్లు ఊహించుకోండి. ఇలా రోజుకు నాలుగైదు సార్లు చేస్తే ఒత్తిడి గణనీయంగా తగ్గుతుంది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in

రూ.5వేలతో మీరు ఈ బిజినెస్ ప్రారంభించి నెలకు రూ.60వేల వరకు సంపాదించవచ్చు..!

ప్రస్తుత తరుణంలో ఉద్యోగం లభించడం ఎంత కష్టంగా మారిందో అందరికీ తెలిసిందే. అందుకనే చాలా మంది స్వయం ఉపాధి మార్గాల వైపు దృష్టి సారిస్తున్నారు. అయితే స్వయం ఉపాధి విషయానికి వస్తే అందుకు భారీ ఎత్తున పెట్టుబడి అవసరం అవుతుంది. కానీ చాలా తక్కువ పెట్టుబడితో చేసే వ్యాపారాలు కూడా చాలానే ఉన్నాయి. వాటిల్లో మట్టి కప్పుల బిజినెస్ కూడా ఒకటి. మట్టి కప్పులను మీరు చాలా చోట్ల చూసే ఉంటారు. టీ తయారీ దారులు, రెస్టారెంట్లు, హోటల్స్ తదితర ప్రాంతాల్లో మట్టి కప్పుల్లో టీని అందిస్తుంటారు. అలాగే లస్సీని కూడా ఇలాంటి కప్పుల్లో అందిస్తుంటారు. అయితే ఇలాంటి మట్టి కప్పులను తయారు చేసి విక్రయిస్తే నెల నెలా చక్కని ఆదాయం పొందవచ్చు.

మట్టి కప్పుల తయారీని ప్రారంభించాలంటే కేవలం రూ.5వేల పెట్టుబడి సరిపోతుంది. మీ ఇంట్లోనే కాస్త ఖాళీ ప్రదేశం ఉంటే చాలు, అందులోనే వీటిని తయారు చేయడం ప్రారంభించవచ్చు. మట్టికప్పులకు ప్రస్తుతం డిమాండ్ బాగానే ఉంది. టీ తయారీదారులు, హోటల్స్‌తో ఒప్పందం చేసుకుంటే మీరు తయారు చేసే మట్టి కప్పులను నేరుగా వారికే విక్రయించవచ్చు. దీంతో మీకు మార్కెటింగ్ చేసుకునే అవసరం ఉండదు. నెల నెలా వారికి కావల్సిన సంఖ్యలో మట్టి కప్పులను తయారు చేసి సరఫరా చేయవచ్చు. దీంతో నెల నెలా చక్కని ఆదాయం వస్తుంది.

ఒక్కో కప్పుకు రూ.30 నుంచి రూ.100 వరకు వస్తుంది..

చిన్న సైజులో ఉండే మట్టి కప్పులకు రూ.30 నుంచి రూ.60 వరకు వసూలు చేయవచ్చు. అదే లస్సీ కోసం మట్టి కప్పులను కాస్త పెద్ద సైజులో తయారు చేస్తే రూ.60 నుంచి రూ.100 వరకు వసూలు చేయవచ్చు. ఈ క్రమంలోనే రోజుకు కనీసం రూ.2వేల వరకు బిజినెస్ జరిగేలా చూసుకోవాలి. దీంతో నెలకు రూ.60వేల ఆదాయం వస్తుంది.

అయితే మార్కెటింగ్ చేసుకుని ఇంకాస్త పెద్ద ఎత్తున కప్పులను తయారు చేయగలిగితే నెలకు రూ.1 లక్ష వరకు కూడా సంపాదించవచ్చు. ప్రస్తుతం పర్యావరణంపై అవగాహన పెరిగి ప్లాస్టిక్‌ను వాడడం లేదు. అందుకు బదులుగా మట్టి కప్పులను చాలా చోట్ల టీకి, లస్సీకి ఉపయోగిస్తున్నారు. అందువల్ల మట్టి కప్పులను తయారు చేసి విక్రయించగలిగితే నెల నెలా మంచి ఆదాయం పొందవచ్చు. దీనికి పెద్దగా పెట్టుబడి కూడా అవసరం ఉండదు. కప్పులను తయారు చేసేందుకు అవసరం అయ్యే సామగ్రితోపాటు అందుకు వాడే మట్టి ఉంటే చాలు. సులభంగా మట్టి కప్పులను తయారు చేయవచ్చు.

చక్కని లాభాలను గడించవచ్చు.

మట్టి కప్పుల తయారీకి పెద్దగా అనుభవం కూడా అవసరం లేదు. యూట్యూబ్‌లో అనేక రకాల వీడియోలు అందుబాటులో ఉన్నాయి. వీటిని ఎలా తయారు చేయాలో, అందుకు కావల్సిన సామగ్రిని ఎలా తెచ్చుకోవాలో కూడా చూపిస్తారు. వాటి సహాయంతో ఈ బిజినెస్‌ను సులభంగా ప్రారంభించవచ్చు. ఉద్యోగం లేని వారు, స్వయం ఉపాధి మార్గాల వైపు చూస్తున్నవారు మట్టి కప్పులను తయారు చేసి విక్రయించవచ్చు. దీంతో డబ్బు సంపాదించవచ్చు.

పరిమళం వాడేముందు...



వేసవి వచ్చిందంటే చెమట బెడద బాధిస్తుంది. అందుకే చాలామంది రకరకాల పరిమళ ద్రవ్యాలను ఎంచుకుంటారు. అయితే ఏదో ఒకటని కాకుండా... కాలానికీ, సందర్భానికీ తగినట్టుగా ఎంచుకోవడం తెలిసుండాలి.లి ఎండాకాలంలో చెమట సమస్య ఎక్కువే. అందుకే బయటకు వెళుతున్నప్పుడు చాలామంది గాఢత ఉన్న పరిమళాలను ఎంచుకుంటుంటారు. కానీ ఇలా చేయడం వల్ల చెమటా, పరిమళద్రవ్యం రెండూ కలిసిన వాసన ఇబ్బందిగా అనిపిస్తుంది. సాధ్యమైనంత వరకు గాఢత తక్కువ ఉన్నవి ఎంచుకుంటే మంచిది. అలానే కొద్ది కొద్దిగా, అప్పుడప్పుడూ రాసుకోవడం మంచిది.

– వేసవిలో నిమ్మ, పూలూ, పండ్ల ఆధారితంగా తయారు చేసిన పరిమళద్రవ్యాలు చక్కని ఎంపిక. శరీరం తాజాగా ఉండటమే కాదు, మెదడు మీదా ఆ ప్రభావం పడుతుంది. ఇవి ఎక్కువ సమయం పని చేస్తాయి కూడా.

– రాత్రిపూట వేడుకలకు వెళ్లే అమ్మాయిలకు పండ్లూ, పూరేకలతో తయారు చేసిన సెంట్లు బాగుంటాయి. ఇవి గాఢత కాస్త ఎక్కువ ఉన్నా ఫర్వాలేదు. వీటి సువాసన చాలా ఆహ్లాదంగా ఉంటుంది.

– పగటి పూట వేడుకలకు వెళ్లేవాళ్లు నిమ్మ, నారింజ, మల్లె... పరిమళాలని ఎంచుకోవాలి. శరీరాన్ని తాజాగా ఉంచుతాయి.

– ఎప్పుడైనా పరిమళ ద్రవ్యాలను ఎంచుకునేటప్పుడు వాసన విషయంలోనే కాదు.. చర్మతత్వం మీదా దృష్టి పెట్టాలి. పరిమళాలు రకరకాల నూనెలతో తయారవుతుంటాయి. జిడ్డు చర్మం వారు నూనెల ప్రభావం లేని వాటిని చూసుకోవాలి.– ఖరీదైన పరిమళాలు తీసుకునేటప్పుడు వాటి వాసన పడుతుందో లేదో కూడా చూసుకోవాలి. కొందరు రెండుమూడు రకాలను కలిపి వాడుతుంటారు. అలాంటప్పుడూ ఒకసారి పరీక్షించుకుంటే మంచిది.

కళ్లు పెద్దవిగా కనపడాలంటే...

కనురెప్పలకు లైట్ కలర్ ఐ షాడో వాడాలి. కన్ను ఒక చివర నుంచి అంటే ముక్కువైపు నుంచి లైట్‌గా మొదలు పెట్టి వెలుపలి చివరి వరకు క్రమంగా డార్క్ చేస్తూ వేయాలి. చూపుడు వేలితో కాని కాటన్ బాల్‌తో కాని ఐ షాడోను కనురెప్ప మీద రాసి అప్‌వార్డ్, అవుట్‌వార్డ్ డైరెక్షన్‌లో సరిగ్గా ఉండేటట్లు అప్లయ్ చేయాలి.

పోటు..వీలైనంత తగ్గించుకోండి!

సాధారణంగా రక్తపోటు ఎంత ఉండాలని ఎవరిని అడిగినా ఒకటే సమాధానం చెబుతారు. 120/80

ఒకవేళ రక్తపోటు అంతకు మించి పెరుగుతుంటే మాత్రం తక్షణం జాగ్రత్తపడాలి. అది 140/90 వరకూ పెరిగితే తప్పనిసరిగా మందులు వాడాల్సిందే.

ఇదీ ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వైద్యరంగం అనుసరిస్తున్న ప్రామాణిక సూత్రం.

అయితే వీటిలో పైఅంకె '140' వచ్చే వరకూ మనకేం ఫర్వాలేదని ధీమాగా ఉండిపోవటానికి వీల్లేదని తాజా అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. రక్తపోటును వీలైనంత వరకూ 120/80 కంటే కూడా తక్కువగా ఉంచుకోవటమే ఉత్తమమని వైద్య పరిశోధనా రంగం గుర్తిస్తుండటం విశేషం. ఈ విషయాన్ని నొక్కి చెబుతూ విఖ్యాత అమెరికా వైద్య పత్రిక 'జామా' తాజాగా విస్తృత స్థాయి అధ్యయనాన్ని ప్రచురించింది.

ప్రపంచ వ్యాప్తంగా ప్రజల్లో నానాటికీ రక్తపోటు పెరిగిపోతోంది. మారిపోతున్న జీవనశైలి నుంచి అనారోగ్యకర ఆహారపుటలవాట్ల వరకూ.. కారణమేదైనా 'రక్తపోటు' పెరిగిపోతుండటం మాత్రం వాస్తవం. తాజాగా పరిశోధకులు 154 దేశాల్లో జరిగిన 844 అధ్యయనాలను క్రోడీకరించి చూసినప్పుడు ఈ వాస్తవం మరింత ప్రస్ఫుటంగా బయటపడింది. మనం రక్తపోటును సాధారణంగా రెండు సంఖ్యల్లో (120/80) చెబుతుంటాం. వీటిలో మొదటి సంఖ్య మరింత కీలకం. దీన్ని 'సిస్టాలిక్ రక్తపోటు' అంటారు. ఈ సంఖ్య ఎంత పెరిగితే వ్యాధుల ముప్పు కూడా అంతగా పెరుగుతుంటుంది. గత 25 ఏళ్లుగా నమోదైన వైద్య సమాచారాన్ని విశ్లేషిస్తే.. ప్రపంచ వ్యాప్తంగా ప్రజల్లో ఈ సిస్టాలిక్ రక్తపోటు నానాటికీ చాలా ఎక్కువగా పెరిగిపోతోందని అర్థమవుతోంది. ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటికే దాదాపు 87 కోట్ల మందికి 'హైబీపీ' ఉంది. మరో 350 కోట్ల మందికి బీపీ– పూర్తిగా హైబీపీ అని చెప్పేంతగా లేకున్నా... రకరకాల ముప్పులు తెచ్చిపెట్టేంతటి స్థాయిలోనే ఉంటోందని ఈ అధ్యయనాల్లో గుర్తించటం విశేషం. బీపీ ఎక్కువగా ఉంటే గుండె జబ్బులు, పక్షవాతం, కిడ్నీ వ్యాధుల ముప్పు పెరుగుతుంది. ముఖ్యంగా పైసంఖ్య ఎంత ఎక్కువగా ఉంటే ఈ ముప్పు అంతగా పెరుగుతుంది. కాబట్టి యుక్త వయసు నుంచే ప్రతి ఒక్కరూ బీపీ మీద దృష్టి పెట్టటం, దాన్ని సాధ్యమైనంత తక్కువగా ఉంచుకోవటం ఉత్తమమని ఈ అధ్యయనం నిర్ధారణకు రావటం తప్పకుండా చెప్పుకోవాల్సిన అంశం. ఇందుకోసం మనం తీసుకునే ఆహారం మీద శ్రద్ధ పెట్టటం, బరువు ఎక్కువగా ఉంటే తగ్గటం, నిత్యం వ్యాయామం చెయ్యటం కీలకమైన అంశాలు. యుక్తవయసు నుంచే ఈ జాగ్రత్తలు తీసుకోవటం అవసరం.

కనిపించకుండానే.. కబళిస్తోంది!

అధిక రక్తపోటు (హైబీపీ) ఒకసారి వచ్చిందంటే దీరికాలం

వేధిస్తుంది. నిర్లక్ష్యం చేస్తే ఆపాద మస్తకాన్ని తొలిచేస్తుంది. గుండె, మెదడు, కిడ్నీలు.. ఇలా కీలక అవయవాలన్నింటినీ నిరంతరం దెబ్బతీస్తుంటుంది. ప్రాణాంతక సమస్యలకు బీజం వేస్తుంది. పైకేమీ కనిపించకుండానే లోలోపల విలయాన్ని సృష్టిస్తుంది. మన దేశంలో హైబీపీ ఉంటున్నప్పటికీ చాలామందికి ఆ సంగతే తెలియటం లేదు. సమస్య ఉన్నట్టు తెలిసినవారు కూడా 'చాలా మైల్డ్‌గా ఉందిలే' అని తోసేసేవారు ఎందరో. ఇది పెద్ద పొరపాటు. పైకి అంతా బాగానే ఉన్నట్టు అనిపిస్తున్నా.. హైబీపీ తీవ్ర అనర్థాలను తెచ్చిపెడుతుంది. అందుకే దీన్ని 'సైలెంట్ కిల్లర్'.. అంటే 'కానరాని ముప్పు' అనీ అంటారు. కాబట్టి తరచుగా బీపీ చూపించుకోవటం, ఒకవేళ హైబీపీ ఉంటే వైద్యుల సిఫార్సు మేరకు దాన్ని కచ్చితంగా అదుపులోనే ఉంచుకోవటం చాలా అవసరం.

అసలు రక్తపోటు అంటే..?

మనం ఏ సమస్యతో డాక్టరు దగ్గరికి వెళ్లినా రక్తపోటు (బీపీ) పరీక్ష చేస్తుంటారు. రక్తపోటుకు ఉన్న ప్రాధాన్యం అది! అసలు రక్తపోటు అంటే ఏమిటో చూద్దాం. మన గుండె బలంగా రక్తాన్ని పంప్ చేస్తూ.. శరీరంలోని ప్రతి కణానికీ రక్తం అందేలా చూస్తుంది. ఇలా గుండె బలంగా కొట్టుకుని.. రక్తనాళాల్లో రక్తం ప్రవహించేటప్పుడు రక్తనాళాల గోడల మీద పడే ఒత్తిడినే 'రక్తపోటు' అంటారు. సాధారణంగా బీపీ చూసిన తర్వాత డాక్టర్లు '120/80'.. '130/100'.. ఇలా రెండు సంఖ్యలు చెబుతుంటారు. వీటిల్లో పై సంఖ్య 'సిస్టాలిక్ ప్రెషర్'కు.. కింది సంఖ్య 'డయాస్టాలిక్ ప్రెషర్'కు గుర్తు. గుండె బలంగా కొట్టుకున్నప్పుడు రక్తనాళాల్లో తలెత్తే పీడనాన్ని 'సిస్టాలిక్ ప్రెషర్' అంటారు. గుండె ఒకసారి కొట్టుకున్న తర్వాత.. తిరిగి మళ్లీ కొట్టుకోవటానికి మధ్య కాలంలో రక్తనాళాల్లో ఉండే పీడనాన్నే 'డయాస్టాలిక్ ప్రెషర్' అంటారు. వీటిలో సిస్టాలిక్ పోటు పెరగటమన్నది చాలా కీలకం. ఇది పెరిగిన కొద్దీ వ్యాధుల ముప్పులూ పెరుగుతాయి.

ఎవరికి వస్తుంది?

అధిక రక్తపోటు ఎవరికి వస్తుందో కచ్చితంగా చెప్పలేం. ఎవరికైనా, ఏ వయసులోనైనా రావచ్చు. ఇటీవలి కాలంలో ఉప్పు ఎక్కువగా తినటం, మద్యం అధికంగా తీసుకోవటం, శారీరక శ్రమ లేకపోవటం, అధిక బరువు, పొగ అలవాటు వంటి జీవనశైలి అంశాలు దీనికి దోహదం చేస్తున్నట్టు అధ్యయనాల్లో తేలింది. నిజానికి హైబీపీ రావటానికి 95% మందిలో ఎలాంటి కారణాలూ కనబడవు. కొద్దిమందిలో మాత్రం– మూత్రపిండాల వ్యాధులు, థైరాయిడ్ సమస్యల వంటి ఇతరత్రా కారణాల వల్ల రక్తపోటు పెరగొచ్చు. ప్రత్యేకించి ఇలాంటి వ్యాధుల వంటివేం లేకుండా హైబీపీ బారినపడే వారి సంఖ్యే ఎక్కువ. కాబట్టి అందరూ ఆర్నెల్లకోసారైనా బీపీ పరీక్ష చేయించుకోవటం తప్పనిసరి.

కీలక అవయవాలకు చేటు

బీపీ నియంత్రణలో లేకపోతే ఒంట్లో కీలక అవయవాలు దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. అందుకే హైబీపీని ఏమాత్రం విస్మరించకూడదు.

హైబీపీతో కళ్లు, కాళ్లలోని రక్తనాళాలు దెబ్బతింటాయి. కంట్లో రెటీనా పొరలోని సూక్ష్మ రక్తనాళాలు దెబ్బతింటే చూపు మందగిస్తుంది. ఇక కాళ్లల్లోని రక్తనాళాలు సన్నబడితే రక్త ప్రసరణ తగ్గుతుంది. దీంతో నడుస్తున్నప్పుడు కాలి కండరాలు నొప్పి పెడతాయి. కొద్ది దూరం నడకకే విశ్రాంతి తీసుకోవాల్సి రావొచ్చు. కొన్నిసార్లు నడక కూడా కష్టం కావొచ్చు.

గుండెకు రక్త సరఫరా దెబ్బతింటే గుండెనొప్పి (యాంజైనా) రావొచ్చు. అలాగే గుండె బలహీనపడితే ఆయాసం, కాళ్లకు నీరు పట్టటం వంటివి కనబడొచ్చు.

లి కిడ్నీలకు రక్త సరఫరా తగ్గిపోయి మూత్రపిండాల పనితీరు దెబ్బతింటుంది. ఇది దీరికాల కిడ్నీ వైఫల్యానికి దారితీయొచ్చు. దీంతో మూత్రం సరిగా తయారుకాదు. మూత్రంలోని మలినాలు రక్తంలోకి చేరి.. ఆయాసం, రక్తహీనత, కాళ్లవాపులు వేధిస్తాయి.

లి మెదడులోని రక్తనాళాల్లో అవరోధాలు ఏర్పడటం, రక్తనాళాలు చిట్లటం సంభవించొచ్చు. ఇది పక్షవాతం, మాట పడిపోవటం, ఒకోసారి స్పృహ తప్పటం, ఫిట్స్ వంటి వాటికి దారితీయొచ్చు.

లి అధిక రక్తపోటు వల్ల స్త్రీపురుషులు ఇరువురిలోనూ లైంగిక సామర్థ్యం సన్నగిల్లిపోవచ్చు. పురుషుల్లో స్తంభన సమస్యలు, స్త్రీలలో ఆసక్తి కొరవడటం వంటి సమస్యలు ఎదురవుతాయి.

మందులు మానొద్దు

హైబీపీ మందులను ఒకసారి మొదలుపెడితే ఇక జీవితాంతం వేసుకోక తప్పదనీ, శరీరం వీటికి అలవాటుపడిపోతుందనీ.. కాబట్టి సాధ్యమైనంత వరకూ మందులు మొదలు పెట్టకుండా మంచిదని చాలామంది భయపడుతుంటారు. కానీ ఇది ప్రమాదకరమైన ఆలోచన.

కిడ్నీల్లో రాళ్లు... నివారణ ఇలా..!

సమ్మర్‌లో మనం నీళ్లు ఎక్కువగా తాగినా సరే... చెమట వల్ల ఒంట్లో నీళ్లు తగ్గుతాయి. దీనివల్ల ఏర్పడే అనర్థాల్లో ప్రధానమైనది మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడటం. రోజుకు తప్పనిసరిగా రెండు నుంచి రెండున్నర లీటర్ల యూరిన్‌ను విసర్జిస్తారు. కాబట్టి శరీర కణాల నిర్వహణకు, ఆ మోతాదులో మూత్ర విసర్జన చేయడానికి గాను రోజుకు కనీసం మూడు నుంచి నాలుగు లీటర్ల నీటిని తాగాలి. ఆహారంలో ఉప్పు పాళ్లు తక్కువగా ఉండాలి. ఆగ్సలేట్ ఎక్కువగా ఉండే గింజలు, సోయాబీన్స్, పాలకూర, చాక్లెట్ల వంటి వాటిని వీలైనంతగా తగ్గించాలి. ఇవి రాళ్లు ఏర్పడే కారకాలు.క్యాల్షియం సప్లిమెంట్లు కూడా తగిన మోతాదులో ఉండేలా చూసుకోవాలి. క్యాల్షియం సిట్రేట్‌కు కిడ్నీలో రాళ్లు ఏర్పడకుండా నివారించే లక్షణం ఉంది కాబట్టి వైద్యుల స్రూచనల మేరకు ఆహార నియమాలను పాటించడం మంచిది.ఆల్కహాల్ వల్ల మూత్రం ఎక్కువగా వస్తుంది. దాంతో దేహంలో నీటి శాతం తగ్గిపోయి డీహైడ్రేషన్‌కు దారి తీస్తుంది. ఫలితంగా క్రమేణా మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడడానికి అవకాశం ఎక్కువ.కూల్‌డ్రింకులు కూడా అలాంటి ప్రమాదాలనే కలిగిస్తాయి. కాబట్టి వాటిని మానేయాలి.

బాదం ప్రయోజనాలు!

బాదంలో విటమిన్–ఈ ఎక్కువగా ఉంటుంది. చెడుకొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండెకు మేలు చేస్తుంది. మన ఆహారనాళాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. జీరా?శయానికి మంచి పెరుగు ఎంత మేలు చేస్తుందో, బాదం చేసే మేలు అంతకు తక్కువేమీ కాదు.శరీరంలో ఎక్కడైనా మంట, వాపులతో ఇన్‌ఫ్లమేషన్ ఉంటే బాదం తింటే తగ్గిపోతుంది. అందులోని ఒమెగా–3 ఆలా్ఫ లినోలిక్ యాసిడ్ ఆ ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తుంది. కరోనరీ గుండెజబ్బులను కూడా నివారిస్తుంది. బాదంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ వంటి జబ్బులను సమర్థంగా నివారిస్తాయి.ఇందులో కార్బోహైడ్రేట్స్ తక్కువ. పైగా వీటిలో ఉండే మెగ్నీషియమ్ రక్తంలో షుగర్‌ను సమర్థంగా నియంత్రిస్తుంది. కాబట్టి డయాబెటిస్ రోగులు తినడానికి అనువైన నట్స్‌గా వీటిని పరిగణించవచ్చు.మెగ్నీషియమ్ రక్తపోటు నివారణకు సైతం బాగా ఉపయోగపడుతుంది. కాబట్టి అధిక రక్తపోటుతో బాధపడుతున్న వాళ్లు బాదం తీసుకుంటే మంచిది. బాదంలో ఆకలిని తగ్గించే గుణం ఉంది. కాబట్టి స్థూలకాయులు బరువు పెరగకుండా నియంత్రించుకోడానికి ఇది అనువైన నట్.ఎప్పుడు తినాలి : వీటిని ఎప్పుడైనా తినవచ్చు. డిన్నర్‌లో వేటమాంసం తిన్న తర్వాత కొన్ని బాదం గింజలు తినడం మంచిది. ఎందుకంటే ఇవి కొవ్వు అత్యధికంగా ఉండే పదార్థాల వల్ల గుండెకు కలిగే నష్టాన్ని నివారిస్తాయి.

బంగారం కొనాలనుకుంటున్నవారికి అదిరిపోయే గుడ్‌న్యూస్



న్యూఢిల్లీ-నవభూమి: బంగారం కొనాలని ఎదురుచూస్తున్నవారికి గుడ్‌న్యూస్. దీపావళికి ముందు పసిడి, వెండి ధరలు శుక్రవారం భారీగా తగ్గాయి. 99.9 శాతం స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారం ధర రూ.1,150 మేర క్షీణించింది. దీంతో ధర రూ.80,050లకు దిగి వచ్చింది. ఈ భారీ తగ్గింపుతో దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల బంగారం ధర రూ.80,050కి తగ్గిందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది. ఇక 99.5 శాతం స్వచ్ఛత గల పసిడి రూ.350 తగ్గి రూ.80,450కి చేరిందని పేర్కొంది. పండుగల సీజన్ కావడంతో బంగారం, వెండిలకు డిమాండ్ ఉంటుందని, ఇటీవల భారీగా పెరుగుదల నేపథ్యంలో తాజాగా తగ్గింపు కొనుగోళ్లు పెరిగేందుకు దోహదపడవచ్చని పేర్కొంది. బంగారు ఆభరణాల కొనుగోలుకు మొగ్గుచూపవచ్చని తెలిపింది.

రూ.2000 తగ్గిన వెండి

బంగారంతో పాటు వెండి ధర కూడా భారీగా తగ్గింది. ఇవాళ (శుక్రవారం) కిలో వెండి రూ.2,000 మేర క్షీణించి రూ.99,000కి పడిపోయింది. క్రితం ముగింపు సెషన్ గురువారం నాడు కిలో వెండి ధర రూ.1.01 లక్షలుగా ఉన్న విషయం తెలిసిందే. కాగా ప్రస్తుతం భారీ ధరల నేపథ్యంలో స్థానిక మార్కెట్‌లలో నగల వ్యాపారులు, రిటైలర్ల నుంచి డిమాండ్ అంతంత మాత్రంగానే ఉంది.

కస్టమర్లకు రిలయన్స్ జియో దీపావళి ధమాకా ఆఫర్లు.. ఇవీ డిటెయిల్స్..!

న్యూఢిల్లీ- నవభూమి:ప్రముఖ టెలికం కంపెనీ రిలయన్స్ జియో.. దీపావళి సందర్భంగా తన కస్టమర్లకు 'దీపావళి దమాకా' ఆఫర్ ప్రకటించింది. దేశవ్యాప్తంగా జియో యూజర్లు జియో ట్రూ 5జీ త్రైమాసికం నుంచి వార్షిక ప్రీ పెయిడ్ ప్లాన్లపై ట్రావెల్స్ పోర్టళ్లు, ఫుడ్ డెలివరీ ప్లాట్ ఫామ్స్, ఆన్ లైన్ షాపింగ్ వెబ్ సైట్ల ద్వారా రూ.3,350 వరకూ ఫ్రీ ఓచర్లు అందుకోవచ్చు. కొత్త జియో, ప్రస్తుత జియో కస్టమర్లు ఏదేనీ రిలయన్స్ డిజిటల్ లేదా మై జియో స్టోర్‌లో రూ.20 వేల పైచిలుకు ఖర్చు చేస్తే వార్షిక సబ్ స్క్రిప్షన్ ఫ్రీ ఆఫర్ చేస్తోంది.జియో దీపావళి దమాకా ఆఫర్లలో భాగంగా రూ.899లకే త్రైమాసికం ప్రీ పెయిడ్ ప్లాన్ ఆఫర్ చేసింది. దీంతో ట్రూ అన్ లిమిటెడ్ 5జీ బెనిఫిట్లు పొందొచ్చు. అన్ లిమిటెడ్ కాలింగ్, రోజూ 2జీబీ డేటా, 90 రోజుల్లో అదనంగా 20 జీబీ డేటా లభిస్తుంది. రూ.3599లతో కూడిన వార్షిక ప్లాన్ 365 రోజులు పని చేస్తుంది. దీనిపై రోజూ 2.5 జీబీ డేటా అందిస్తుంది.దీపావళి దమాకా ఆఫర్ లో భాగంగా రూ.3,350 విలువైన బెనిఫిట్లు ఆఫర్ చేస్తోంది రిలయన్స్ జియో. ఇందులో హోటళ్లలో బస చేసినా, విమాన ప్రయాణం చేసినా వినియోగించుకునేందుకు రూ.3000 విలువైన ఈజ్ మై ట్రిప్ వోచర్ అందిస్తుంది. రూ.999, అంత కంటే ఎక్కువ ప్లాన్ కొనుగోలు జేస్తే అజియో నుంచి రూ.200 విలువైన కూపన్, సెలెక్టెడ్ రీచార్జీ ప్లాన్లతో రూ.150 విలువైన స్విగ్గీ ఓచర్ పొందొచ్చు. ఈ ఓచర్లు, కూపన్లు ప్రీపెయిడ్ ప్లాన్లు రీచార్జి చేసుకున్న తర్వాత వారి ఖాతాలో క్రెడిట్ అవుతాయి. వాటిని రీడిమ్ చేసుకోవాల్సి ఉంటుంది.అందుకోసం మైజియో యాప్ ఓపెన్ చేసి ఆఫర్ సెక్షన్ లోకి నేవిగేట్ కావాలి. అటుపై మై విన్నింగ్స్ ఆప్షన్ ఓపెన్ చేయాలి. తర్వాత మీకు వచ్చే కూపన్ టాప్ చేసి రీడిమ్ చేసుకోవాలి. తదుపరి కూపన్ కోడ్ కాపీ చేసి పార్టనర్ వెబ్ సైట్ ను సందర్శించి పేమెంట్ టైంలో కూపన్ అప్లయ్ చేయాలి. ఈ ఆఫర్లు నవంబర్ ఐదో తేదీ వరకూ అందుబాటులో ఉంటాయి.

రాష్ట్రంలో 'షూఆల్స్' స్మార్ట్ బూట్ల తయారీ!

300 కోట్లతో ఏర్పాటుకు ముందుకొచ్చిన కొరియా సంస్థ



హైదరాబాద్- నవభూమి: మెడికల్, స్మార్ట్ బూట్ల తయారీలో అగ్రగామి సంస్థయైన కొరియాకు చెందిన 'షూఆల్స్'..తెలంగాణలో ప్లాంట్ ఏర్పాటు చేయడానికి ఆసక్తి కనబరుస్తున్నది. ఈ విషయాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఈ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి 750 ఎకరాల స్థలం కావాలని, దీంట్లో రూ.300 కోట్ల పెట్టుబడితో అత్యాధునిక షూ ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పుతామని షూఆల్స్ ప్రతినిధులు కోరినట్టు ఆయన వెల్లడించారు. 87 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే 'గిగా ఫ్యాక్టరీ' ప్రతిపాదన కూడా కంపెనీ ప్రతినిధులు చేసినట్లు మంత్రి చెప్పారు.

అడుగు భాగాన మెడికల్ చిప్ ఉండే బూట్లతో పదివేల అడుగులు వేస్తే గంటకు 25 వాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేసే షూతోపాటు డయాబెటీస్, ఆర్థరైటిస్ ఉన్నవారికి ఉపశమనం కలిగించే పలు రకాల ఉత్పత్తుల తయారీకోసం 750 ఎకరాల భూమి అవసరమవుతుందని ప్రతిపాదించారని తెలిపారు. ఈ ప్లాంట్లో తయారుకానున్న ఉత్పత్తులు దేశీయ అవసరాలతోపాటు అమెరికాతోపాటు ప్రపంచ దేశాలకు ఎగుమతి చేయాలనుకుంటున్నది. బూట్ల అడుగు భాగాన జీపీఎస్ ఉండే షూలతో పిల్లలు, వృద్ధులు తప్పిపోకుండా ట్రాక్ చేయవచ్చని తెలిపారు. ఈ షూ ధరించిన వారు ప్రమాదానికి గురైనా, మరే ఆపదలో చికుకున్నా కుటుంబ సభ్యులకు సిగ్నల్స్ వెళ్లనున్నాయి.

5000 ఎకరాల్లో స్మార్ట్ హెల్త్ సిటీ ఏర్పాటు

అమెరికాలోని జాన్ హాపిన్స్ లాంటి ప్రఖ్యాత హాస్పిటళ్లను తీసుకురావడంతో పాటు పరిశోధన కేంద్రాలు, బయో మెడికల్ సెంటర్లు, యాన్సిలరీ పరిశ్రమల కోసం 5,000 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తే ఆసియాలో ఎకడా లేని విధంగా స్మార్ట్ హెల్త్ సిటీని నెలకొల్పే ప్రతిపాదన కూడా కొరియా బృందం చేసిందని శ్రీధర్ బాబు తెలిపారు.

పెట్టుబడులకు రైన్‌ల్యాండ్ రాష్ట్రం ఆసక్తి

రాష్ట్రంలో పెట్టుబడులు, వ్యాపార భాగస్వామ్యాలకు జర్మనీలోని రైన్‌ల్యాండ్ రాష్ట్రం ఆసక్తి కనబరుస్తున్నదని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. రైన్‌ల్యాండ్‌కు చెందిన ఉన్నతస్థాయి ప్రతినిధుల బృందంతోపాటు చెన్నైలోని జర్మనీ కాన్సుల్ జనరల్ మైకేలా కలిసి సచివాలయంలో శ్రీధర్ బాబుతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు.

సైయెంట్ లాభంలో వృద్ధి

హైదరాబాద్- నవభూమి:ప్రముఖ ఐటీ సేవల సంస్థ సైయెంట్ ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికిగాను పన్నులు చెల్లించిన తర్వాత రూ.177 కోట్ల నికర లాభాన్ని గడించింది.క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో వచ్చిన లాభంతో పోలిస్తే 2.3 శాతం వృద్ధిని కనబరిచింది. సమీక్షకాలంలో కంపెనీ రూ.1,450 కోట్ల ఆదాయాన్ని గడించింది. గత త్రైమాసికంలో ఆశాజనక పనితీరు కనబరిచినట్లు సైయెంట్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్, ఎండీ కృష్ణ బొడనపు తెలిపారు.

2024 సంవత్సరం 3వ త్రైమాసికంలో పారిశ్రామిక, లాజిస్టిక్స్ సెక్టార్ రికార్డు స్థాయి 53.5% డిమాండ్ వృద్ధి: సావిల్స్ ఇండియా

	Supply (%)					Absorption (%)				
	Q3 24	Q2 23	YTD Q3 24	YTD Q3 23		Q3 24	Q2 23	YTD Q3 24	YTD Q3 23	
Ahmedabad	2%	1%	3%	4%		1%	3%	3%	5%	
Bangalore	18%	7%	14%	7%		17%	11%	14%	10%	
Chennai	12%	8%	12%	9%		9%	11%	7%	10%	
Delhi-NCR	22%	31%	19%	24%		17%	14%	19%	14%	
Hyderabad	2%	6%	3%	4%		7%	4%	8%	6%	
Kolkata	12%	6%	9%	7%		13%	8%	10%	6%	
Mumbai	6%	12%	9%	12%		8%	13%	8%	16%	
Pune	11%	8%	11%	10%		8%	14%	10%	11%	
Tier II & III Cities	**15%**	**21%**	**20%**	**23%**		**20%**	**22%**	**21%**	**22%**	

మూలం: సావిల్స్ ఇండియా రీసెర్చ్

న్యూఢిల్లీ- నవభూమి: భారతదేశంలోని పారిశ్రామిక మరియు లాజిస్టిక్స్ రంగం 2024 మూడవ త్రైమాసికంలో ప్రత్యేకమైన స్థితిస్థాపకతను కనబరుస్తూ, డిమాండ్‌లో ఏడాది నుంచి ఏడాదికి పోల్చితే 53.5% వృద్ధిని నమోదు చేసింది. సావిల్స్ ఇండియా తాజా నివేదిక ప్రకారం, ఈ రంగానికి సంబంధించిన మొత్తం శోషణ 17.5 మిలియన్ చదరపు అడుగులకు చేరుకోగా %ూ%3 2023లో 11.4 మిలియన్ చదరపు అడుగుల మేర ఉంది. పారిశ్రామిక మరియు లాజిస్టిక్స్ మార్కెట్‌లో భారతదేశం పెరుగుతున్న ప్రాముఖ్యతను ఇది చాటి చెబుతుంది. ప్రధానంగా థర్డ్-పార్టీ లాజిస్టిక్స్ ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్ , ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్ డ్యూరబుల్స్ మరియు మాన్యుఫ్యాక్చరింగ్ సెక్టార్‌లలో డిమాండ్ కొనసాగుతుండగా, ఇవి మొత్తం శోషణలో 71% వాటాను కలిగి ఉన్నాయి. అదే విధంగా, 3 రంగం ఒక్కటే డిమాండ్‌లో 38%ని కలిగి ఉండగా, ఇది లాజిస్టిక్స్ కార్యకలాపాలలో బలమైన ఉత్తేజాన్ని ప్రతిబింబిస్తుంది.సరఫరా పరంగా, %Q%3 2024లో 19.3 మిలియన్ చ.అడుగుల జోడింపు ఉండగా, ఇది %ూ%3 2023తో పోలిస్తే 9% వార్షిక వృద్ధిని సూచిస్తుంది. టైర్ %I% నగరాలు మొత్తం సరఫరాలో 16.4 మిలియన్ చ.అడుగులు మార్కెట్‌లో ముందున్నాయి. టైర్ %II% మరియు నగరాలు 2.9 మిలియన్ చ.అడుగులు (15%) విస్తీర్ణంలో ఉన్నాయి."తయారీ మరియు గోదాములలో పంపిణీ సౌకర్యాలలో ఫ్యాక్టరీ భవనాలకు అధిక-నాణ్యత సరఫరా కోసం డిమాండ్ కొనసాగుతోంది. ఈ అసెట్ క్లాస్ ఇతరులను అధిగమిస్తుండగా, మూడేళ్ల వ్యవధిలో సుమారుగా 17 వద్ద వృద్ధి చెందుతోంది. వ్యాపారాలు విలువ సృష్టి మరియు వృద్ధి వైపు తమ వ్యూహాలను పునర్నిర్వచించుకుంటున్నాయి. ముఖ్యంగా %FMCG, FMCD, EV% మరియు ఆటో, ఎలక్ట్రానిక్స్, డిఫెన్స్ మరియు దుస్తులు వంటి రంగాలలో డిమాండ్ పెరిగింది. లాజిస్టిక్స్ సేవల రంగం, 3%PL% కంపెనీల మద్దతుతో, వారి ప్రణాళికాబద్ధమైన ఏకీకరణ మరియు వ్యాపార అవసరాలతో పాటు మెజారిటీ రంగాల అవసరాలను తీరుస్తోంది. అర్బన్ లాజిస్టిక్స్, ప్రత్యేకంగా శీఘ్ర వాణిజ్యం, "న్యూ కిడ్ ఆన్ ది బ్లాక్"గా అభివృద్ధి చెందుతోంది, అనేక ఇ-కామర్స్ కంపెనీలు కాంట్రాక్ట్ తయారీదారుల మాదిరిగానే "ఇన్-టైమ్" విధానాన్ని అమలు చేయడం ద్వారా మార్కెట్ వాటాను పొందేందుకు నమూనాలను పైలట్ చేస్తున్నాయి. సారాంశంలో, భారతదేశం ప్రకాశిస్తూనే ఉండగా, ప్రభుత్వం పీఎల్ఐ పథకం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, తయారీ మరియు లాజిస్టిక్స్ రంగాలకు మద్దతు ఇచ్చే వివిధ విధానాల మద్దతుతో కొనసాగుతున్నాయి" అని సావిల్స్ ఇండియా ఇండస్ట్రియల్ మరియు లాజిస్టిక్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ శ్రీనివాస్ వివరించారు.ఢిల్లీ-ఎన్‌సీఆర్ అగ్ర మార్కెట్‌గా ఉద్భవించగా, మొత్తం సరఫరాలో 22% మరియు శోషణలో 17% తోడ్పడింది. బెంగళూరు 18% వద్ద, , కోల్‌కతా మరియు చెన్నై ఒక్కొక్కటి సరఫరాలో 12% వాటాను కలిగి ఉన్నాయి.అదే విధంగా 2024 చివరికి పారిశ్రామిక మరియు లాజిస్టిక్స్ రంగం గణనీయమైన విస్తరణను చూసే అవకాశం ఉండగా, 2024 చివరి నాటికి డిమాండ్ 60 మిలియన్ చదరపు అడుగులను అధిగమించే అవకాశం ఉంది. ఈ రంగం 3%లూ, ఖీవీజ+/ఖీవీజణ% మరియు ఇ-కామర్స్‌లో కొనసాగుతున్న వృద్ధి నుంచి ప్రయోజనం పొందేందుకు సిద్ధంగా ఉంది. వాణిజ్య రంగాలు, ప్రత్యేకించి టైర్ %II% మరియు %III% నగరాల్లో గోదాములు మరియు లాజిస్టిక్స్ మౌలిక సదుపాయాల విస్తరణకు మద్దతునిచ్చే చురుకైన ప్రభుత్వ

ఎల్ అండ్ టి ఫైనాన్స్ లిమిటెడ్ పన్ను తర్వాత లాభం రూ. 696 కోట్లు (ఏకీకృత)తో, సంవత్సరానికి 17% వృద్ధిని సూచిస్తుంది

ముంబై: - నవభూమి:ఎల్ అండ్ టి ఫైనాన్స్ లిమిటెడ్ , భారతదేశంలోని ప్రముఖ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలలో ఒకటి సెప్టెంబరు 30, 2024తో ముగిసిన రెండవ త్రైమాసికంలో 17% పెరిగి రూ. 696 కోట్ల (కన్సాలిడేటెడ్) %PAT%ని నమోదు చేసింది. రిటైల్ బుక్ రూ. 88,975 కోట్లుగా, 28% వృద్ధిని ప్రతిబింబిస్తుంది.

ఏకీకృత లోన్ బుక్ 18% పెరిగింది, మార్చి 31, 2020తో ముగిసిన ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికం నుండి అత్యధిక స్థాయికి చేరుకుంది. సెప్టెంబర్ 30, 2024తో ముగిసిన రెండవ త్రైమాసికంలో కంపెనీ త్రైమాసిక రిటైల్ చెల్లింపులు రూ.15,092 కోట్లు నమోదు చేసింది, ఇది సంవత్సరానికి 12% పెరిగింది.అదనంగా, కంపెనీ యొక్క కస్టమర్-ఫేసింగ్ PLANET యాప్ వినియోగదారులకు శక్తివంతమైన డిజిటల్ మార్గంగా ఉంది, ఇప్పటి వరకు 1.25 కోట్ల డౌన్‌లోడ్‌లను అధిగమించింది, వీటిలో 13.5 లక్షలకు పైగా డౌన్‌లోడ్‌లు గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చాయి. ఈ ఛానెల్ ఇప్పటివరకు కలెక్షన్ల ద్వారా దాదాపు రూ.2,400 కోట్లు మరియు సోర్సింగ్ (వెబ్‌తో సహా) ద్వారా రూ.8,600 కోట్లకు పైగా వసూలు చేసింది.

ఆర్థిక ఫలితాలపై వ్యాఖ్యానిస్తూ, మిస్టర్. సుదీప్తా రాయ్, మేనేజింగ్ డైరెక్టర్ %& CEO, LTF%, ఇలా అన్నారు, "మా కంపెనీ ప్రోయాక్టివ్ పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ మరియు నిరంతర సేకరణ వ్యూహాల ద్వారా స్థిరమైన వృద్ధిని మరియు లాభాలను ప్రదర్శించగలిగింది. అనేక రంగాల సవాళ్లు మరియు అల్లకల్లోలమైన స్థూల వాతావరణం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికాన్ని కష్టతరం చేసింది.

భవిష్యత్తు దిశగా ఆలోచిస్తే, వచ్చే రెండు త్రైమాసికాల వరకు ఈ రంగంలో సవాళ్లు కొనసాగుతాయని మేము భావిస్తున్నాము. ప్రతిస్పందనగా, మేము మా వ్యాపార లక్ష్యాలను తదనుగుణంగా సర్దుబాటు చేయవచ్చు, నిర్వహణలో మా ఆస్తులను పెంచుకోవడం కంటే సానుకూల క్రెడిట్ ఫలితాలను సాధించడంపై ఎక్కువ దృష్టి పెడతాము.

సెప్టెంబర్ 30, 2024తో ముగిసిన త్రైమాసికంలో మా తదుపరి తరం క్రెడిట్ అండర్ రైటింగ్ ఇంజిన్ 'ప్రాజెక్ట్ సైక్లోప్స్' టూ-వీలర్ లోన్ సెగ్మెంట్‌లో అందుబాటులోకి వచ్చింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థంలో, ఇది అదనపు ముఖ్యమైన ఉత్పత్తులకు విస్తరించబడుతుందని అంచనా వేయబడింది. దీన్ని ఆర్థిక సేవల రంగంలో ప్రధాన పోటీ ప్రయోజనంగా మేము చూస్తున్నాము. అత్యుత్తమ క్రెడిట్ నాణ్యతను కొనసాగిస్తూ తక్కువ-ధర సముపార్జనను నిర్ధారించడానికి పెద్ద-టెక్ భాగస్వామ్యాల ద్వారా డిజిటల్-ఎనేబుల్డ్ అక్విజిషన్ ఇంజన్లు విస్తరించబడతాయి.

రంగాల వారీ సవాళ్లు కొనసాగుతున్నప్పటికీ, మేము మా భవిష్యత్తు ప్రణాళిక పట్ల ఉత్సాహంగా ఉన్నాము మరియు గ్రాన్యులర్ ఎగ్జిక్యూషన్ నిరాటంకంగా కొనసాగిస్తూ, మా మొత్తం పరివర్తన లక్ష్యంపై దృష్టి సారిస్తూనే ఉన్నాము.

సెప్టెంబర్ 30, 2024తో ముగిసిన రెండవ త్రైమాసికానికి సంబంధించిన ఆరోగ్యకరమైన రిటైల్ పంపిణీలు మరియు బుక్:

✓ గ్రామీణ వ్యాపార ఫైనాన్స్:

రంగాల వారీ సవాళ్లు మరియు రిస్క్-సర్దుబాటు విధానం ఉన్నప్పటికీ, చెల్లింపులు 5% తక్కువగా రూ. 5,435 కోట్లతో పోలిస్తే రూ. 5,741 కోట్లుగా నమోదు చేయబడ్డాయి

బుక్ సైజు 22%తో రూ. 26,539 కోట్ల నుండి రూ. 21,672 కోట్లకు పెరిగింది.

సమన్వయ ప్రయత్నాలు, సమర్థవంతమైన సోర్సింగ్ మరియు పోర్ట్‌ఫోలియో పర్యవేక్షణ భద్రతల కారణంగా ఈ త్రైమాసికంలో 99.45% ఉత్తమ-తరగతి సేకరణ సామర్థ్యాన్ని కొనసాగించింది.

రైతు ఫైనాన్స్:

చెల్లింపులు రూ. 1,534 కోట్లు నుండి రూ. 1,782 కోట్లు, 16% పెరుగుదల

బుక్ సైజు రూ. 13,351 కోట్లు నుండి రూ. 14,488 కోట్లు, 9% పెరుగుదల

మంచి రుతుపవనాలు, ఖరీఫ్ పంట మరియు స్థిరమైన రిజర్వాయర్ స్థాయిలు వృద్ధికి సహాయపడ్డాయి

ప్యూర్ ఈవీ దివాళీ ఆఫర్లు

హైదరాబాద్- నవభూమి: ప్యూర్ ఈవీ.. దీపావళి పండుగను దృష్టిలోపెట్టుకొని ఇటీవల మార్కెట్లోకి విడుదల చేసిన సరికొత్త మోటర్‌సైకిళ్లపై రూ.20 వేల వరకు తగ్గింపు ధరకు విక్రయిస్తున్నది. వచ్చే నెల 10 వరకు అందుబాటులో ఉండనున్న ఈ ఆఫర్లతో ఈ బైకుల ప్రారంభ ధర రూ.99,999కి తగ్గనున్నది.

అడ్వాన్స్ ఫీచర్లతో రూపొందించిన ఎకోడ్రైఫిట్, ఈట్రైస్ట్ ఎక్స్‌లో క్లౌడ్ అలర్ట్, స్మార్ట్ బ్యాటరీ మేనేజ్‌మెంట్, సింగిల్ చార్జింగ్‌తో 171 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. ఈ సందర్భంగా కంపెనీ ఫౌండర్, ఎండీ నిశాంత్ దొంగారి మాట్లాడుతూ..కాలుష్యాన్ని తగ్గించడానికి అధిక ప్రాధాన్యతనివ్వడంలో భాగంగా ఈవీల కొనుగోళ్లను ప్రోత్సహించడానికి ఈ ఆఫర్లను తీసుకొచ్చినట్లు చెప్పారు.

ప్రోత్సాహకం తగ్గినప్పటికీ.. 63 శాతం పెరిగిన మైక్రోసాఫ్ట్ సీఈవో వేతనం.. ఇప్పుడు ఎంతంటే..?



న్యూఢిల్లీ- నవభూమి: కార్పొరేట్ సంస్థల్లో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ (సీఈఓ)లు అత్యంత కీలకం. వ్యూహ రచనలోనూ, ఆదాయం పెంపులోనూ, సిబ్బంది పనితీరు మెరుగు పర్చడంతోపాటు సాధక బాధకాలు తీర్చడంలోనూ సీఈఓలే కీలకం. ఇక ఐటీ, టెక్ సంస్థల సీఈఓలైతే వేరే చెప్పనక్కర్లేదు. సంస్థ పురోగతి సాధించడంలో ఎంతో ముఖ్య భూమిక పోషించే సీఈఓల వేతన భత్యాలు కూడా అదే స్థాయిలో ఉంటాయి. కంపెనీ షేర్లు లాభపడే కొద్దీ వారి జీత భత్యాలు కూడా అదేస్థాయిలో పెరుగుతుంటాయి. తాజాగా మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల వేతనం భారీగా పెరిగింది.

2024 ఆర్థిక సంవత్సరంలో ఆయన వేతనం 79.1 మిలియన్ డాలర్లకు చేరింది. ఇది మన భారత కరెన్సీలో రూ.664 కోట్లతో సమానం. ఈ విషయాన్ని కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్ లో పేర్కొంది. 2023 ఆర్థిక సంవత్సరంలో ఆయన 48.5 మిలియన్ డాలర్లు అందుకోగా.. దాంతో పోలిస్తే ఇది 63 శాతం అధికం జూన్‌లో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో మైక్రోసాఫ్ట్ వృద్ధిలో దూసుకెళ్లింది. దాంతో కంపెనీ షేర్లు సుమారు 31.2 శాతం లాభపడ్డాయి. ఈ కారణంగా మైక్రోసాఫ్ట్ మార్కెట్ విలువ 3 ట్రిలియన్ డాలర్లను అధిగమించింది. ఫలితంగా, నాదెళ్ల స్టాక్ అవార్డులు 39 మిలియన్ డాలర్ల నుంచి 71 మిలియన్ డాలర్లకు పెరిగాయి.ఇక సంస్థకు ఆయన అందించిన సేవలకు గానూ సత్య నాదెళ్లకు 5.2 మిలియన్ డాలర్లు నగదు ప్రోత్సాహకం అందనున్నట్లు కంపెనీ ఫైలింగ్‌లో తెలిపింది. అయితే ఆయనకు రావాల్సిన 10.7 మిలియన్ డాలర్ల కంటే ఇది తక్కువ. ఈ ఆర్థిక సంవత్సరంలో అనేక సైబర్ సెక్యూరిటీ ఉల్లంఘనల కారణంగా ప్రోత్సాహకం తగ్గినట్లు తెలుస్తోంది. మైక్రోసాఫ్ట్ సీఈఓగా గత పదేళ్ల కాలంలో సత్య నాదెళ్ల వినూత్న ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టారు. అనేక విషయాల్లో కీలక పాత్ర పోషించారు.1975లో ప్రారంభించిన మైక్రోసాఫ్ట్‌లో నాదెళ్ల సీఈవోగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మైక్రోసాఫ్ట్‌లో కీలక మార్పులు జరిగాయి. క్లౌడ్ కంప్యూటింగ్, మొబైల్ అప్లికేషన్స్, కృత్రిమ మేధస్సు వంటి అంశాలపైనే ప్రధానంగా మైక్రోసాఫ్ట్ కేంద్రీకరించింది. దీంతో మైక్రోసాఫ్ట్ మార్కెట్ విలువ శరవేగంగా పెరిగింది. అసాధారణ రీతిలో కోవిడ్-19 ప్రభావం చూపినా నాదెళ్ల హయాంలో మైక్రోసాఫ్ట్ మంచి ఫలితాలు సాధించింది.

దీపావళి ముహూరత్ ట్రేడింగ్ సందర్భంగా టాప్ 5 స్టాక్స్

న్యూఢిల్లీ- నవభూమి:దీపావళి రోజు కూడా భారతీయ స్టాక్ మార్కెట తెరిచే ఉంటుంది. ఈ సందర్భంగా ఇన్వెస్టర్లు కొత్త పెట్టుబడులను ప్లాన్ చేస్తుంటారు. ముఖ్యంగా ముహూరత్ ట్రేడింగ్ చేయడం శుభప్రదంగా పరిగణిస్తారు. ఈ రోజున పెట్టిన పెట్టుబడులు భవిష్యత్తులో మంచి లాభాలను ఇస్తాయని చాలా మంది పెట్టుబడిదారులు భావిస్తారు. అయితే ఈసారి నవంబర్ 1న శుక్రవారం సాయంత్రం 6.15 గంటల నుంచి 7.15 గంటల వరకు ముహూరత్ ట్రేడింగ్ 2024 నిర్వహించనున్నట్లు స్టాక్ ఎక్స్ఛేంజ్ ప్రకటించింది.

గత దీపావళి 2023లో భారతీయ ఈక్విటీ మార్కెట్లు పెట్టుబడిదారులకు మంచి రాబడిని అందించాయి. నవంబర్ 12, 2023న బెంచ్‌మార్క్ సెన్సెక్స్ 25% లాభపడగా, అదే కాలంలో మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు వరుసగా 47%, 45% లాభపడ్డాయి. ఈ నేపథ్యంలో ఈసారి ముహూరత్ ట్రేడింగ్ కోసం ఎలాంటి స్టాక్స్ ఎంచుకోవాలనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం.ఈ కంపెనీ భారతదేశంలోని ప్రముఖ ఏరోస్పేస్, డిఫెన్స్ కంపెనీ. 1940లో ఏర్పాటైన హెచ్ఏఎల్ దేశంలోని ఏరోస్పేస్ సామర్థ్యాలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించింది. ఈ కంపెనీ మొత్తం ఆర్డర్ బుక్ రూ. 1,20,000 కోట్లుగా ఉంది. అయితే ఇది రాబోయే 1.5 నుంచి 3 సంవత్సరాలలో రూ. 2,00,000 కోట్ల అదనపు ఆర్డర్‌లను పొందే ఛాన్స్ ఉందని నిపుణులు చెబుతున్నారు. దీంతో ఈ సంస్థ స్టాక్ ధర దీర్ఘకాలంలో మరింత పెరిగే ఛాన్స్ ఉంది.

ఇర్కాన్ ఇంటర్నేషనల్ ..రైల్వే మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 1976లో ఇండియన్ రైల్వే కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్‌గా స్థాపించబడిన ఈ సంస్థ, భారతదేశంలోని ప్రముఖ ప్రభుత్వ రంగ సంస్థ (%ూఖ%)గా ఉంది. ఇది సెప్టెంబర్ 30, 2024 నాటికి రూ. 26,784 కోట్ల బలమైన ఆర్డర్ కల్గి ఉంది.

గోల్డ్ ఈటీఎఫ్‌లు భళా.. మదుపరులకు సిరులు కురిపిస్తున్న పెట్టుబడులు

న్యూఢిల్లీ- నవభూమి: బంగారం, వెండి ఎక్సేంజ్ ట్రేడెడ్ ఫండ్లు (ఈటీఎఫ్) పెట్టుబడిదారులకు సిరులు కురిపిస్తున్నాయి. మదుపరులకు తమ ఇన్వెస్ట్‌మెంట్ పోర్ట్‌ఫోలియోల్లో వైవిధ్యానికి బాగా కలిసొస్తున్న ఈ గోల్డ్-సిల్వర్ ఈటీఎఫ్‌లు.. అందుకు తగ్గట్టుగానే ఆకర్షణీయ రాబడులను పంచి పెడుతున్నాయి మరి. దీంతో దేశీయంగా ఇప్పుడు ఎక్కువమంది ఇన్వెస్టర్లు వీటిల్లోనే పెద్ద ఎత్తున మదుపునకు దిగుతున్నారు. మార్కెట్‌లో ఒడిదొడుకులు, ఆర్థిక అస్థిరతల మధ్య ఇన్వెస్టర్లకు సురక్షితమైన పెట్టుబడి సాధనంగా గోల్డ్-సిల్వర్ ఈటీఎఫ్‌లే కనిపిస్తున్నాయి. పారిశ్రామిక రంగాల నుంచైతే సిల్వర్ ఈటీఎఫ్‌లకు భారీగా ఆదరణ లభిస్తున్నది.

గోల్డ్ ఈటీఎఫ్‌లు అంటే?

గోల్డ్ ఎక్సేంజ్ ట్రేడెడ్ ఫండ్ అనేది ఓ కమోడిటీ ఆధారిత మ్యూచువల్ ఫండ్. ఇది బంగారంపై పెట్టుబడులు పెడుతుంది. వ్యక్తిగత స్టాక్స్ తరహాలోనే వీటి ప్రదర్శన ఉంటుంది. అలాగే బాంబే స్టాక్ ఎక్సేంజ్ (బీఎస్ఈ), నేషనల్ స్టాక్ ఎక్సేంజ్ (ఎన్ఎస్ఈ)ల్లో ఇవి ట్రేడ్ అవుతాయి. డీమెటీరియలైజ్డ్ (డిజిటల్ లేదా ఎలక్ట్రానిక్

బాలీవుడ్ సింగర్‌కి గూగుల్ గౌరవం

న్యూఢిల్లీ– నవభూమి: దిగ్గజ సింగర్ క్రిష్ణ కుమార్ కున్నాత్ అంతే తెలియనివారు పెద్దగా ఉండకపోవచ్చు. ఎందుకంటే హిందీలో 500లకుపైగా పాటలు, ఇతర భారతీయ భాషల్లో 200లకు పైగా పాటలు పాడి అలరించారు. ప్రక్షకుల హృదయాల్లో నిలిచిపోయారు. ఆయనను గౌరవిస్తూ గూగుల్ ప్రత్యేక ఇవాళ డూడుల్ యానిమేషన్‌ను ప్రచురించింది. చారిత్రాత్మక ఘట్టాలను, ప్రముఖ వ్యక్తులను ప్రత్యేక రోజుల్లో డూడుల్ ద్వారా గుర్తుచేసే సెర్చింజన్ దిగ్గజం గూగుల్ ఇవాళ (శుక్రవారం) బాలీవుడ్ ప్రముఖ సింగర్ కేకేని (క్రిష్ణ కుమార్ కున్నాత్) ప్రత్యేకంగా గౌరవించింది. డూడుల్ యానిమేషన్‌ను విడుదల చేసింది. 1996లో సరిగ్గా ఇదే రోజున (అక్టోబర్ 25) బాలీవుడ్‌లో ఆయన తొలి పాడిన తొలి పాట విడుదలైంది. 'ఛోడ్ ఆయే హమ్' అనే పాటను ఆయన పాడారు. ఈ పాట పొలిటికల్ థ్రిల్లర్ అయిన 'మాచిస్' సిని మాలో ఉంది. కాగా డూడుల్‌లో కేకే నిలుచొని పాట పాడుతున్న ట్టుగా, అతడి చేతిలో మైక్ ఉన్నట్టుగా రూపొందించింది. బ్యాక్‌డ్రాప్‌లో గూగుల్ పేరు కనిపించింది. మ్యూజిక్ సింబల్స్, స్టార్ ఎమోజీలను ఉంచింది. ఇక వెబ్‌సైట్‌లో అతడిని ప్రశంసిస్తూ ఒక నోట్ రాసింది. "బహుముఖ ప్రజ్ఞశాలి, ప్రసిద్ధ భారతీయ నేపథ్య గాయకుడు కృష్ణకుమార్ కున్నాత్(కేకే) విజయాన్ని గూగుల్ సెలబ్రేట్ చేసింది. హిందీ, తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడియా, బెంగాలీ, అస్సామీ, గుజరాతీ వంటి అనేక భాషలలో ఆయన పాటు పాడారు.

బాంబు ఉందంటూ 169 ఫేక్ కాల్స్.. విమానాలతో ఆటాడుకుంటున్న ఆకతాయిలు

న్యూఢిల్లీ– నవభూమి: విమానానికి బాంబు బెదిరింపు.. ఈ మధ్య తరచుగా వినిపిస్తోన్న మాట. విమానాలు, రైళ్లు, స్కూళ్లకు ఈ బాంబు బెదిరింపులు ఎక్కువయ్యాయి. గత రెండు వారాల నుంచి విమానాలకు వస్తున్న బెదిరింపు కాల్స్‌తో అధికారులు తర్జనభర్జన పడుతున్నారు. ఒకటి రెండు కాదు.. వారం రోజుల వ్యవధిలో ఏకంగా 169 ఫేక్ కాల్స్ వచ్చాయి. ఈ ఫేక్ కాల్స్‌ను కేంద్ర పౌరవిమానయాన శాఖ సీరియస్‌గా తీసుకుంది. నిందితులను కచ్చితంగా పట్టుకొని శిక్షిస్తామని హెచ్చరించింది. అయినప్పటికీ ఈ బాంబు బెదిరింపు కాల్స్ ఆగడం లేదు. అంతర్జాతీయ మార్గాల్లో నడిచే విమానాలకు ఈ బెదిరింపులు ఎక్కువగా వస్తున్నాయి. 80కి పైగా అంతర్జాతీయ విమాన సర్వీసులకు బాంబు బెదిరింపులు వచ్చాయి.

ఈ బెదిరింపు కాల్స్ అంతకంతకూ పెరిగిపోతుండడంతో భారతీయ విమానయాన సంస్థలకు పెద్ద తలనొప్పిగా మారింది. గురువారం ఒక్క రోజే ఏకంగా 95 విమానాలకు బాంబు బెదిరింపు కాల్స్ వచ్చాయంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఎయిరిండియా, ఇండిగో, విస్తారా, ఆకాశ ఎయిర్‌లైన్స్, స్పైస్‌జెట్‌తో పాటు ఇతర ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానాలు ఈ జాబితాలో ఉన్నాయి. తాజాగా శంషాబాద్ నుంచి చండీగఢ్ వెళుతున్న విమానానికి కూడా బాంబు బెదిరింపు వచ్చింది. దీంతో సీఐఎస్ఎఫ్ సిబ్బంది వెంటనే అప్రమత్తమయ్యారు. విమానంలోని 130 మంది ప్రయాణీకులను కిందికి దించి క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

మరోవైపు రెండు రోజుల క్రితం దేశంలోని సీఆర్‌పీఎఫ్ స్కూళ్లకు కూడా బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈ–మెయిల్ ద్వారా బెదిరింపు సందేశాలను పంపించారు. నైట్రేట్ ఆధారిత పేలుడు పదార్థాలను తరగతి గదుల్లో అమర్చినట్టు మెయిల్స్‌లో పేర్కొన్నారు. ఢిల్లీలో ఉన్న రెండు సీఆర్‌పీఎఫ్ స్కూళ్లకు సికింద్రాబాద్‌లోని మరో సీఆర్‌పీఎఫ్ స్కూల్‌కి ఈ బెదిరింపులు వచ్చాయి. ఇవన్నీ అర్ధరాత్రి సమయంలో వచ్చినట్టు తెలుస్తోంది. కాగా ఢిల్లీలోని ఓ స్కూల్ వద్ద బాంబు పేలడంతో భయాందోళనలు నెలకొన్నాయి.

మరోవైపు తిరుపతిలోని నాలుగు హోటళ్లకు కూడా బాంబు బెదిరింపులు వచ్చాయి. అర్ధరాత్రి సమయంలో మెయిల్స్ రావడంతో అప్రమత్తమైన పోలీసులు వెంటనే తనిఖీలు చేపట్టారు. హోటళ్లలోని ప్రతి రూమ్‌ని డాగ్, బాంబు స్క్వాడ్‌తో తనిఖీ చేశారు.

జీవితఖైదు విధించేలా కేంద్రం చర్యలు

బెదిరింపు కాల్స్, మెయిల్స్ పెడుతున్నవారికి కేంద్ర ప్రభుత్వం స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. ఇలాంటి కాల్స్ చేసేవారికి జీవిత ఖైదు విధించేలా చట్టసవరణ చేస్తామని హెచ్చరించింది. అంతేకాదు నో ఫ్లయర్స్ జాబితాలో చేర్చుతామని పేర్కొంది. అయినప్పటికీ ఈ బెదిరింపు కాల్స్ ఆగడం లేదు. ఈ వరుస బెదిరింపు కాల్స్ పౌర విమానయాన రంగానికి భారీ నష్టం జరుగుతోంది. అంతేకాదు ప్రయాణీకులకు అవాంతరాలు ఏర్పడుతున్నాయి. సోషల్ మీడియాలో విమానాలకు వచ్చిన బెదిరింపులు నకిలీవని తేలినప్పటికీ వాటిని పోస్ట్ చేసిన వ్యక్తులు ఎవరనేది అధికారులు గుర్తించలేకపోతున్నారు.

75 శాతం గృహాల నీటిలో ఈ.కొలి బ్యాక్టీరియా



న్యూఢిల్లీ– నవభూమి: రాజధాని నగరం చెన్నైలో ఉన్న 75 శాతం గృహాల్లో వినియోగించే నీటిలో ఈ.కొలి బ్యాక్టీరియా(%జు. ఎశీశ్రీఅ ఎఖ్ష్ఖవతీఱుఖ%) ఉన్నట్లు ఐఐటీ మద్రాసు(%××ు మ్ఖీఎతీఖం%) జరిపిన పరిశోధనల్లో వెల్లడైంది. మద్రాసు ఐఐటీ ప్రొఫెసర్లు, విద్యార్థులు సంయుక్తంగా 'పీపుల్స్ వాటర్ డేటా ఇనిషివేటివ్' కార్యక్రమంలో భాగంగా నగరంలోని 752 గృహాల నుంచి తాగునీటి నమూనాలు సేకరించారు. గృహాల్లోని కొళాయిలు, బావులు సహా ఇతర నీటి వనరుల నుంచి నీరు సేకరించి ల్యాబ్‌కు పంపారు. ఆ పరిశోధనల్లో తాగునీటిలో 'ఈ.కొలి' బ్యాక్టీరియా కాలుష్యం కలిసినట్లు వెల్లడైంది.

ఈ బాక్టీరియా ప్రభావంతో విరోచనాలు, వాంతులు వంటివాటితో తరచుగా అనారోగ్యానికి గురవుతారని తెలుస్తోంది. నీటి పైపులు, ట్యాంకులు, కంటైనర్లలో ఈ బ్యాక్టీరియా ఉంటుందని తెలిపారు. కొళాయిలు, బోరు బావులు, ఇతర వనరుల నుంచి నేరుగా వచ్చే నీటి నుంచి మాత్రమే ఈ బ్యాక్టీరియా కలుషితం అనుకోవడం పొరపాటని పరిశోధక బృందం సభ్యులు తెలిపారు. నీటిని శుభ్రంగా ఉంచుకొనే కొన్ని గృహాల్లోనూ ఈ బాక్టీరియా కనిపిం చడం దిగ్భ్రాంతి కలిగించిందని వారు వ్యాఖ్యానించారు.

ఈ విషయమై ఐఐటీ మద్రాసులోని వాటర్ ప్రోగ్రామ్ కోర్స్ కో–ఆర్టినేటర్ ప్రదీప్ మాట్లాడుతూ... బ్యాక్టీరియాతో కలుషితమైన ఇళ్లలో 75 శాతం మంది పిల్లలు నివసిస్తున్నారని, వారు కూడా బ్యాక్టీరియా కు గురయ్యే అవకాశముందని అధ్యయనంలో వెల్లడైందని తెలిపారు. ఇలా బ్యాక్టీరియా కలుషితం కాకుండా ఉండాలంటే వాటర్ ప్యూరిఫైయర్ తయారీదారులు ఇచ్చే సూచనలు పాటించాలని, కాచి చల్లార్చిన నీటిని తాగడం శ్రేయస్కరమని ఆయన తెలిపారు.

ఈ.కొలి అంటే ఏమిటి...?

ఈ.కొలి అంటే 'ఎచేరిచియా కొలి అని సారాంశం. ఇది మనుషులు, జంతువుల ఉదర పేగుల్లో సాధారణంగా కనిపించే బ్యాక్టీరియా. ఈ బ్యాక్టీరియా ఎలాంటి హాని చేయకపోగా ఆహారం జీర్ణం అయ్యేందుకు దోహదం చేస్తుం ది. అలాగే, హాని కలిగించే క్రిములను ఈ బాక్టీరియా నాశనం చేస్తుంది. శరీరానికి కావాలసిన విటమిన్లను కూడా ఈ బ్యాక్టీరియా ఉత్పత్తి చేస్తుందని వైద్యులు పేర్కొన్నారు. విరోచనాలు, మూత్రాశయ మార్గంలో క్రిములు, సిఫిలిస్, నుమోనియా వంటి వ్యాధులు ఏర్పడవచ్చని తెలిపారు. ఉడికించని గొడ్డు మాంసం తింటే, వేడి చేయని పాలు, శీతల పానీయాలు, అపరిశుభ్రమైన నీరు, నిల్వ ఉంచిన ఉల్లిపాయల ద్వారా ఇవి వ్యాపిస్తాయి.

టీమ్ ఇండియాలో ఇంగ్లిష్ క్రికెటర్.. ఎవరీ వాషింగ్టన్?

న్యూఢిల్లీ– నవభూమి: అమ్మ భాషకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చే తమిళనాడుకు చెందిన అతడి పేరులో ఇంగ్లిష్ వ్యక్తి పేరు ఉండడం ఆశ్చర్యమే. 150 కోట్ల జనాభా ఉన్న భారత దేశంలో కనీసం 50 కోట్ల మంది క్రికెట్ ఆడే దేశంలో.. ఒక విదేశీయుడి పేరున్న ఆటగాడు టీమ్ ఇండియాలోకి వచ్చాడు. అయితే, అతడేమీ విదేశీయుడు కాదులెండి.. అచ్చమైన భారతీయుడు.. అందులోనూ నిఖార్సయిన తమిళుడు.. కానీ, పేరులో మాత్రం ఇంగ్లిష్. ఇంతకూ అతడు ఎవరు అంటే..? షాకింగ్.. న్యూజిలాండ్ పై తొలిసారి టెస్టు సిరీస్ ఓటమి అంచున భారత్? టీమ్ ఇండియాలో 2018లోనే అరంగేట్రం చేశాడు తమిళనాడు ఆఫ్ స్పిన్నర్ వాషింగ్టన్ సుందర్. కేవలం 17 ఏళ్ల వయసులోనే జాతీయ జట్టుకు ఎంపికైన అతడు 2018లో శ్రీలంకలో జరిగిన నిదహాస్ ట్రోఫీలో కొత్త బంతితో బౌలింగ్ చేశాడు. ఏమాత్రం బెరుకు లేకుండా బంతులేసిన సుందర్.. పరుగులు ఇవ్వడంలో పిసినారితన చూపాడు. దీంతో ఆ టోర్నీలో మ్యాన్ ఆఫ్ ద సిరీస్ గా నిలిచాడు. కాగా, సుందర్.. ఆ తర్వాత టీమ్ ఇండియాలోకి వస్తూ పోతూ ఉన్నాడు. ముఖ్యంగా టి20ల్లోకి. అయితే, వన్డేలు, టెస్టుల్లో స్థానం మాత్రం పదిలం కాలేదు. . న్యూజిలాండ్ తో పుణెలో జరిగే రెండో టెస్టుకు వాషింగ్టన్ సుందర్ ను అనూహ్యంగా ఎంపిక చేశారు. బెంగళూరులో జరిగిన తొలి టెస్టులో ఓటమి అనంతరం సుందర్ అవసరాన్ని గుర్తించాడు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్. దీంతో వెంటనే జట్టుతో చేర్చారు. వాస్తవానికి 45 నెలల తర్వాత అంతర్జాతీయ టెస్టు మ్యాచ్ ఆడుతున్నాడు సుందర్. అయినా 23.1 ఓవర్లలో ఏకంగా ఏడు వికెట్లు పడగొట్టాడు. న్యూజిలాండ్ 259 పరుగులకే ఆలౌటైంది అంటే అది సుందర్ కారణంగానే. కాగా, తమిళనాడుకు చెందిన సుందర్ పేరులో వాషింగ్టన్ అని ఉండడంతో మొదటి నుంచి అందరూ ఎవరితడు? అని ఆశ్చర్యంగా చూశారు. రిటైర్డ్ ఆర్మీ అధికారిపై ఉన్న అభిమానంతో సుందర్ తండ్రి మణి సుందర్.. తన కుమారుడికి వాషింగ్టన్ సుందర్ అని పేరు పెట్టాడు. మణి ఒకప్పుడు రంజీ ఆటగాడు. చాలా పేద కుటుంబం నుంచి వచ్చిన మణికి క్రీడలంటే చాలా ఇష్టం. అతడికి పీడీ వాషింగ్టన్ అనే రిటైర్డ్ ఆర్మీ అధికారి క్రికెట్ ఆడేందుకు ఆర్థిక సాయం చేశారు. చదువుకూ సహకరించారు. ఆయనపై ప్రేమతోనే కుమారుడికి 'వాషింగ్టన్' అనే పేరు పెట్టారు. 2018 నిదహాస్ టోర్నీ, 2020–21 ఆస్ట్రేలియా పర్యటనలో సుందర్ రాణించినా జాతీయ జట్టులో చోటు సుస్థిరం కాలేదు. ఆసీస్ సిరీస్ నాడు నెట్ బౌలర్ గా వెళ్లిన సుందర్.. సీనియర్ ఆటగాళ్లంతా గాయాలకు గురికావడంతో 'గబ్బా టెస్టు'లో అనూహ్యంగా ఆడాడు. రెండు ఇన్నింగ్స్ ల్లో కలిపి నాలుగు వికెట్లు పడగొట్టాడు. మళ్లీ ఇప్పుడు కూడా అనుహ్యంగా జట్టులోకి వచ్చాడు. రంజీ మ్యాచ్ లో ఢిల్లీపై వన్ డౌన్ లో దిగి భారీ సెంచరీ (152బీ 269 బంతుల్లో 19 ఫోర్లు, సిక్స్) సాధించడం సుందర్ ను గంభీర్ పట్టుబట్టి జట్టులో చోటు కల్పించేలా చేసింది.

రేడియో స్టేషన్‌లో జర్నలిస్టుల స్థానంలో ఏఐ..

న్యూఢిల్లీ– నవభూమి: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వల్ల పెద్ద ఎత్తున ఉద్యోగాలు పోతాయని నిపుణులు చెప్పిన విషయాలను ఎంతోమంది జర్నలిస్టులు చదవడం, రాయడం చేసి ఉంటారు! అయితే అనూహ్యంగా ఆ జర్నలిస్టుల ఉద్యోగాలకే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎసరు పెట్టిన విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. దీనిపై ప్రజలు తీవ్ర స్థాయిలో ఫైరవుతున్నారు. పోలాండ్ లోని ఓ రేడియో స్టేషన్ లో తన జర్నలిస్టులను తొలగించి ఏఐ రూపొందించిన ప్రజెంటర్ లను నియమించింది. దక్షిణ సిటీ క్రాక్ లో ఓ.ఎఫ్.ఎఫ్. రేడియో ఇటీవల ఈ ప్రయత్నం చేసింది. దీన్ని... "ది ఫస్ట్ ఎక్స్ పెరమెంట్ ఇన్ పోలాండ్" అని పిలిచింది! ఈ విషయాలపై స్టేషన్ హెడ్ స్పందించారు. . ఎల్జీబీటీక్యూం (లెస్బియన్, గే, బైసెక్సువల్, ట్రాన్స్ జెండర్, క్వశ్చనింగ్, ఇంటర్ సెక్స్, అలైంగిక మొదలైన..) సమస్యలతో సహా.. సాంస్కృతిక, సామాజిక అంశాల గురించి చర్చించడం ద్వారా యువ వీక్షకులను ఆకట్టుకునే లక్ష్యంతో తమ మూడు ఏఐ అవతార్ లు ఉన్నాయని తెలిపారు. దీనిపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి! ఈ సమయంలో మాజీ హోస్ట్, సినిమా క్రిటిక్, జర్నలిస్ట్ మాటెస్ట్ డెమ్స్కి బహిరంగ లేఖను విడుదల చేశారు! దీంతో... ఈ వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది! మీడియా, క్రియేటివ్ ఇండస్ట్రీలో ఉద్యోగులను బెదిరించే ప్రమాదకరమైన పరిస్థితులను ఇది సెట్ చేస్తుందని ఆయన విమర్శించారు! ఇదే సమయంలో... ఈ వ్యవహారంపై స్పందించిన పోలాండ్ డిజిటల్ వ్యవహారాల మంత్రి.. ఏఐ పెరుగుదల ప్రజలకు ప్రయోజనం చేకూర్చాలి లానీ.. వారికి హాని కలిగించకూడదని పేర్కొంది. మరోపక్క... ఈ నిర్ణయంపై స్థానిక జర్నలిస్టులు మండిపడగా.. నెటిజన్లు ఆందోళన వ్యక్తం చేస్తూ, యాజమాన్యానికి లేఖలు రాస్తున్నారని తెలుస్తోంది!

ఇకనుంచి రేషన్ దుకాణాల్లో 'ఖాతా'..

చెన్నై: నవభూమి: రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు బ్యాంకింగ్ సేవలు అందించేలా సహకార బ్యాంక్‌ల్లో పొదుపు ఖాతాలు ప్రారంభించాలని సహకార శాఖ మండల జాయింట్ రిజిస్ట్రార్లకు సహకార శాఖ ఉత్తర్వులు జారీచేసింది. ఈ విషయమై సహకార సంఘాల రిజిస్ట్రార్ సుబ్బయ్యన్, మండల జాయింట్ రిజిస్ట్రార్లకు పంపిన ఉత్తర్వుల్లో.. కేంద్ర సహకార బ్యాంకుల ద్వారా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో రైతులకు పంట రుణం సహా పలు రకాల రుణ సహాయాలు అందజేస్తున్నారు.

2023లో 18.36 లక్షల మంది రైతులకు రూ.15,500 కోట్ల పంట రుణాలు అందజేశారు. యువతను ఆకర్షించేలా కొత్త బ్యాంకింగ్ పథకాలు రూపొందించి సహకార సంఘాల సభ్యత్వంలో చేర్పించేలా చర్యలు చేపట్టారు. అన్ని వర్గాలను కలుపుకొని బ్యాంక్ అందించే సేవలు, ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా కేంద్ర సహకార బ్యాంక్‌ల కార్యకలాపాలు ఉండాలి.

కార్డుదారులకు బ్యాంకింగ్ సేవలు..

సహకార బ్యాంకుల్లో వినియోగదారుల సరాసరి వయస్సు 53 ఏళ్లుగా ఉంది. సహకార సంఘాల ద్వారా నడుపుతున్న రేషన్ దుకాణాల్లో సరుకులు తీసుకొనే కార్డుదారులకు, పలుశాఖల సహాయాలు రేషన్ దుకాణాల ద్వారా అందజేస్తున్నారు. సహకార రేషన్‌దుకాణాల ద్వారా సహకార బ్యాంకు ల్లో పొదుపు, పరపతి సేవలు అందేలా ఆ ప్రాంతాల్లోని కేంద్ర సహకార బ్యాంకు శాఖల్లో పొదుపు ఖాతాలు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలి. అన్ని రేషన్ దుకాణాల్లో కేంద్ర సహకార బ్యాంకు పొదుపు పథకాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలు, రుణాలు అందించే ప్రక్రియ, పొదుపు ఖాతా, ఏటీఎం కార్డు తదితరాలతో కూడిన హ్యాండ్ బుక్ అందుబాటులో ఉంచుకొని, ప్రజలు పొదుపు ఖాతాలు ప్రారంభించేలా దరఖాస్తులు అందజేయాలి. ఈ ఖాతాలు ప్రారంభించేలా కృషిచేసిన సిబ్బందికి ఒక ఖాతాకు రూ.5 ప్రోత్సాహకంగా అందించాలని సహకార శాఖ సర్క్యులర్‌లో పేర్కొంది.

భర్తను చెట్టుకు కట్టేసి.. భార్యపై ..

భోపాల్– నవభూమి:: మధ్యప్రదేశ్‌లో దారుణం చోటే చేసుకుంది. రాష్ట్రంలోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు మహిళలపై లైంగిక దాడికి తెగబడ్డారు. రేవాలో భర్తను చెట్టుకు కట్టేసి.. భార్యపై లెంగిక దాడి చేశారు. అంతేకాకుండా దానిని వీడియో సైతం తీశారు. ఈ విషయాన్ని పోలీసులకు తెలియజేస్తే.. సోషల్ మీడియాలో ఈ వీడియో పోస్ట్ చేస్తామని దంపతులను బెదిరించారు. ఈ ఘటన అక్టోబర్ 21వ తేదీన చోటు చేసుకుంది. ఈ ఘటనపై దంపతులు పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అందులోభాగంగా పలువురు అనుమానితులను అరెస్ట్ చేశామని పోలీసులు వెల్లడించారు. దంపతులు పిక్నిక్‌లో భాగంగా రేవాకు వచ్చారని తెలిపారు. ఆ క్రమంలో ఈ దారుణం చోటు చేసుకుందని పేర్కొన్నారు.

ఇండోర్‌లో దారుణాతి దారుణం...ఇక మరో ఘటన దేశంలోనే అత్యంత పరిశ్రుభమైన నగరంగా పేరు పొందిన ఇండోర్‌లో చోటు చేసుకుంది. నరాల సంబంధిత వ్యాధితో బాధపడుతున్న మహిళపై లైంగిక దాడి జరిగింది. అనంతరం బాధితురాలు అయిన మహిళ.. సదర్ బజార్ ప్రాంతంలో అర్ధనగ్నంగా తిరుగుతుండడాన్ని పోలీసులు సీసీ ఫుటేజ్‌లో గమనించారు. దీంతో అంతకు ముందు ఏం జరిగిందనే విషయాన్ని పోలీసులు నిర్ధారణ చేసుకున్నారు. దీంతో లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తి సోనుగా గుర్తించారు. నిందితుడు సోనుగా నిర్ధారించి.. అతడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని పోలీసులు ప్రశ్నించారు. తానే ఈ నేరం చేసినట్లు ఒప్పుకున్నాడు. దీంతో అతడిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. సోను దినసరి కూలిగా పని చేస్తున్నాడని పోలీసులు తెలిపారు. ఇక ఈ రెండు వేర్వేరు ఘటనల్లో లైంగిక దాడి జరిగిన మహిళలను వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.

ఈ వరుస ఘటనలపై మధ్యప్రదేశ్ పీసీసీ చీఫ్ జీతూ పట్వారీ అధికార బీజేపీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఈవెంట్‌లో ఉంటే... ఓ ఆడ కూతురు రోడ్డుపై నగ్నంగా తిరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఇండోర్ మహిళను ఆయన పంచమవేదం మహాభారతంలోని ద్రౌపది వస్త్రాపహరణంతో పోల్చారు, తనను తాను దేవుడుగా భావించే ముఖ్యమంత్రి ఈ ద్రౌపది వస్త్రాపహారణాన్ని చూడలేదా? అని ప్రశ్నించారు. మా ఆడబిడ్డల దీనస్థితిపై తనకు కోపంగా, ఆందోళనగా ఉందన్నారు. మా ఆడబిడ్డలపై నేరాలు మాత్రం ఆగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి మాత్రం కళ్లు మూసుకుని కూర్చున్నారని మండిపడ్డారు. మధ్యప్రదేశ్ ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం గతంలో లాడ్లీ బెహన్ యోజన పథకాన్ని తీసుకు వచ్చిందని గుర్తు చేశారు. ఈ పథకం మరోమారు బీజేపీని అధికారంలోని తీసుకు వచ్చేందుకు దోహదపడిందని పీపీసీ చీఫ్ జీతూ పట్వారీ స్పష్టం చేశారు. అలాంటి రాష్ట్రంలో ఈ ఘటనలు చోటు చేసుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

వయసు ధ్రువీకరణకు ఆధార్ సరైన పత్రం కాదు

న్యూఢిల్లీ– నవభూమి: వయసు ధ్రువీకరణకు ఆధార్ సరైన పత్రం కాదని



గురువారం సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. జువినైల్ జస్టిస్ చట్టం–2015లోని సెక్షన్ 94 ప్రకారం స్కూల్ లీవింగ్ సర్టిఫికెట్‌లో పేర్కొన్న పుట్టిన తేదీనే ప్రామాణికంగా తీసుకోవాలని తెలిపింది. రోడ్డు ప్రమాదంలో మరణించిన వ్యక్తి వయసును ఆధార్ కార్డు ఆధారంగా నిర్ణయించి, ఆ మేరకు నష్ట పరిహారాన్ని తగ్గిస్తూ పంజాబ్–హరియాణా హైకోర్టు ఇచ్చిన తీర్పును కొట్టివేసింది. ఆధార్ గుర్తింపు కార్డుగా పనికొస్తుందే తప్ప, పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రంగా ఉపయోగపడదంటూ కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ జారీ చేసిన సర్క్యులర్‌ను ఈ సందర్భంగా గుర్తు చేసింది. రోడ్డు ప్రమాదంలో మరణించిన వ్యక్తి వయసును స్కూల్ లీవింగ్ సర్టిఫికెట్ ఆధారంగానే నిర్ణయించాల్సి ఉంటుందని కేసును విచారించిన జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌ల ధర్మాసనం తెలిపింది. 2015లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన వ్యక్తి కుటుంబానికి రూ.19.35 లక్షల పరిహారం ఇవ్వాలని రోహ్‌తక్‌లోని మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రైబ్యునల్ (ఎంఏసీటీ) ఆదేశించింది. స్కూల్ లీవింగ్ సర్టిఫికెట్ ఆధారంగా వయసు 45 ఏళ్లు అని నిర్ధారించి పరిహారాన్ని లెక్కించింది. ట్రైబ్యునల్ తీర్పుపై హైకోర్టులో అప్పీలు దాఖలు కాగా ఆధార్ కార్డు ఆధారంగా వయసు 47 ఏళ్లు అని లెక్కించి దానికి అనుగుణంగా పరిహారాన్ని రూ.9.22 లక్షలకు తగ్గించింది. దీనిపై మృతుని కుటుంబ సభ్యులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆధార్ ఆధారంగా వయసు లెక్కించడం సరికాదన్న ధర్మాసనం ట్రైబ్యునల్ తీర్పును సమర్థించింది.

ఘోరం అంటే ఇదే.. ప్రభుత్వ ఉద్యోగం వచ్చాక భర్తను వదిలేసిన భార్య..

పాట్నా–నవభూమి: జ్యోతి మౌర్య కేసు గుర్తుందా.. దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది ఈ కేసు. ఫ్యూన్ అయిన భర్త.. తన భార్యను ఉన్నత చదువులు చదిపించాడు. ఆమె ప్రభుత్వ ఉద్యోగం పొందే వరకు ప్రోత్సహించాడు. చివరికి అతని కష్టం, ఆమె ప్రయత్నం ఫలించి ప్రభుత్వ ఉద్యోగం వచ్చింది. కానీ, అక్కడే ట్విస్ట్ చోటు చేసుకుంది. ప్రభుత్వం వచ్చిన తరువాత ఎంతో కష్టపడి చదివించిన తన భర్తను వదిలేసి మరో వ్యక్తితో వెళ్లిపోయింది ఆమె. ఆ ఘటన దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్ అయ్యింది. ఇప్పుడు కూడా అలాంటి కేసు ఒకటి సంచలనం సృష్టిస్తోంది. భార్య పోలీస్ ఉద్యోగం సాధించేందుకు అన్ని విధాలుగా సహకరించిన భర్తకు బిగ్ షాక్ తగిలింది. పోలీస్ ఉద్యోగం వచ్చా.. మహిళ తన భర్తను వదిలిపెట్టేసింది. ఈ ఘటన బీహార్‌లోని గయాలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. గయా జిల్లాలోని షేర్‌ఘటి పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉంటున్న మిథిలేష్ కుమార్.. తన భార్య చదువుకునేందుకు చాలా ప్రోత్సహించాడు. బీహార్‌లో పోలీస్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ రాగా.. ఆమె ఆ జాబ్ సాధించేందుకు అన్ని విధాలుగా ప్రోత్సహించాడు. అయితే, తీరా జాబ్ వచ్చాక ఆమె అతన్ని విడిచిపెట్టింది. ఇదే విషయాన్ని చెబుతూ మిథిలేష్ జిల్లా ఎస్పీ అశిష్ భారతీకి ఫిర్యాదు చేశాడు. దీంతో ఎస్పీ ఈ కేసుపై విచారణకు ఆదేశించారు. మిథిలేష్ కుమార్ భార్య ప్రీతి బీహార్ పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో 2021లో ఉద్యోగం సాధించింది. కొంతకాలం ఇద్దరూ బాగానే ఉన్నారు. వీరిద్దరికీ ఆరేళ్ల పాప కూడా ఉంది. కానీ, ఉద్యోగం వచ్చినప్పటి నుంచి ఆమె ప్రవర్తనలో మార్పు కనిపించింది. మెళ్లగా తన భర్తకు దూరమవుతూ వచ్చింది. ఇప్పుడు ఇంటి నుంచి వెళ్లిపోయిందని.. కనీసం ఫోన్ కాల్స్ కూడా లిఫ్ట్ చేయడం లేదని భర్త మిథిలేష్ తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. తన భార్య తనకు కావాలని.. మీరే న్యాయం చేయాలంటూ పోలీసులను వేడుకుంటున్నాడు మిథిలేష్.

మిథిలేష్ భార్య వాదన మరోలా..

మిథిలేష్ వాదన ఇలా ఉంటే.. అతని భార్య ప్రీతి వాదన మరోలా ఉంది. మిథిలేష్ తనను టార్చర్ పెడుతున్నాడని, కట్నం కోసం వేధింపులకు గురి చేస్తున్నాడని ఆరోపించింది. అతని చేష్టలు, అలవాట్లతో విసిగిపోయానంది. అందుకే అతని నుంచి దూరంగా ఉండాలనుకుంటున్నట్లు చెప్పింది. తన ఏటీఎం కార్డు లాక్కొని అందులోంచి డబ్బులు మొత్తం డ్రా చేసేవాడని వాపోయింది ప్రీతి. అతనితో కలిసి బతకాలనుకోవడం లేదని.. తాను తన బిడ్డతో ఒంటరిగా ఉండాలనుకుంటున్నట్లు ఉన్నతాధికారులకు వివరించింది ప్రీతి. మరి ఈ వ్యవహారం ఎంత వరకు వెళ్తుందో.

ప్రేమికులను విడదీస్తావా అంటూ 'లవ్ రెడ్డి' నటుడిని చితకబాదిన మహిళ..

చిన్న సినిమాగా విడుదలై హౌజ్‌ఫుల్ కలెక్షన్స్‌తో నడుస్తుంది లవ్ రెడ్డి అనే చిత్రం. యువ నటులు అంజన్ రామచంద్ర, శ్రావణి జంటగా నటించిన చిత్రం 'లవ్‌రెడ్డి'. ఇటీవల ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. గురువారం ఈ చిత్రబృందం సినిమా రెస్పాన్స్ ఎలా ఉంది అని హైదరాబాద్‌లోని థియేటర్లను సందర్శించింది.అయితే ఇందులో భాగంగా నిజాంపేట జీపీఆర్ మల్టీప్లెక్స్ థియేటర్‌కు వెళ్లిన చిత్రయూనిట్‌కు ఒక చేదు అనుభవం ఎదురైంది. ఈ సినిమా అయిపోయిన అనంతరం బాగుందా అంటూ చిత్రయూనిట్ ప్రేక్షకులను అడుగుతుండగా.. ఒక మహిళ వచ్చి లవ్ రెడ్డి తండ్రి పాత్రలో నటించిన ఎన్టీ రామస్వామిపై దాడి చేసింది. ఈ సినిమా చూసి ఎమోషనల్ అయిన మహిళ ప్రేమికులను విడదీస్తావా? అంటూ రామస్వామిని చితకబాదింది. అయితే పక్కనే ఉన్న నటులు హీరో అంజన్ రామచంద్ర, హీరోయిన్ శ్రావణి, దర్శకుడు స్మరణ్ రెడ్డి ఇతర కాస్ట్ ఆమెను అడ్డుకొని ఇది మూవీ అని నచ్చజెప్పారు. దీంతో దీనికి సంబంధించిన వీడియోలో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇదిలావుంటే ఈ ఘటన ప్రమోషన్స్‌లో భాగంగా వైరల్ అవ్వడానికి చేసినట్లు ఉందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

కృతిసనన్

కృతిసనన్ అలియాస్ సీతమ్మ గురించి పరిచయం అవసరం లేదు. చిన్న వయసులోనే జాతీయ ఉత్తమ నటి అవార్డు అందుకుని భారతీయుల మదిలో ప్రత్యేక స్థానం సంపాదించింది. ఎంతో మంది సీనియర్ నటీమణులు.. సహ చరులు ఉన్నా ఎవరికీ సాధ్యం కానిది చిన్న వయసులోనే సాధ్యం చేసింది. ఇండస్ట్రీకి ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా వచ్చి అనతి కాలంలో నే స్టార్ హీరోయిన్ గా ఎదిగింది. నేడు నవతరం భామలకు ఆదర్శంగానూ నిలుస్తోంది. అలాంటి భామకు సెట్లోకి వెళ్తే నిద్ర వచ్చేస్తుందని ఎంత మందికి తెలుసు. అవును ఈ విషయాన్ని కృతిసనన్ స్వయంగా తెలిపింది. ఇప్పటి వరకూ ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో నటించాను. అద్భుతమైన నటులతో , అనుభవం ఉన్న దర్శకులతో పనిచేసాను. కానీ నేను ఛాలెంజింగ్ పాత్రల్లో నటిస్తేనే సెట్ లో ఉత్సాహంగా ఉంటాను. ఎప్పుడెప్పుడు వెళ్లి సెట లో నా

సెట్స్‌కి వెళ్తే నీరసం.. నిద్ర వచ్చేస్తున్నాయ్!

పాత్ర సన్నివేశాలు పూర్తి చేస్తానా? అనే ఉత్సాహంతో ఎదురు చూస్తాను. కొన్నిసార్లు సవాల్ లేని పాత్రలు చేయాల్సి వస్తుంది. అప్పుడు సెట్ లో ఉత్తేజంగా ఉండలేను. నీరసం..నిద్ర వచ్చేస్తాయి. ఇలాంటి పాత్రలు చేయడం వల్ల ఎలాంటి సంతృప్తి కూడా కలగదు. కెరీర్ ఆరంభంలో ఎలాంటి పాత్రలు ఎంపిక చేసుకోవాలో తెలిసేది కాదు. పాత్రల గురించి తెలుసుకోవడానికి పదేళ్లు సమయం పట్టింది. ఎలాంటి పాత్ర చేయాలి? ఎలాంటి వాటిని రిజెక్ట్ చేయాలి? పాత్రను ఎలా ఎనాలసిస్ చేసుకోవాలి? కథను అర్థం చేసుకునే విధానం ఇవన్నీ ఇప్పుడు బాగా అలవాటు అయ్యాయి అని తెలిపింది. ఇటీవలే అమ్మడు క్రూతో మంచి విజయం అందుకుంది. తాజాగా నేడు దో పత్తి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ చిత్రాన్ని తానే స్వయంగా నిర్మించింది.

ముంబైలో ఒకేసారి 10 ఫ్లాట్స్‌ను కొనుగోలు చేసిన బిగ్‌బీ.. ఎన్ని కోట్లంటే..?

బాలీవుడ్ స్టార్ నటుడు అమితాబ్ బచ్చన్ ఫ్యామిలీ గత కొంత కాలంగా రియల్ఎస్టేట్ రంగంలో భారీగా పెట్టుబడులు పెడుతున్న విషయం తెలిసిందే. ముంబై సహా పలు ప్రాంతాల్లో భారీగా ఆస్తులు కొనుగోలు చేస్తోంది. గత 20 ఏళ్లలో బచ్చన్ ఫ్యామిలీ ఏకంగా రూ.200 కోట్లు రియల్ ఎస్టేట్ కోసం వెచ్చించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే అమితాబ్ ఫ్యామిలీ తాజాగా ఒకేసారి పది ఫ్లాట్స్‌ను కొనుగోలు చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ నివేదిక ప్రకారం.. అమితాబ్ బచ్చన్, ఆయన కుమారుడు అభిషేక్ బచ్చన్ ముంబైలోని ములుంద్ వెస్ట్ లో రూ.25 కోట్ల విలువైన రెసిడెన్షియల్ ప్రాపర్టీస్‌ను కొనుగోలు చేశారు. ఇవి ముంబైలోని ములుంద్ ప్రాంతంలో గల ఒబెరాయ్ రియాల్టీకి చెందిన ప్రీమియం రెసిడెన్షియల్ ప్రాజెక్ట్, ఎటర్నియాలో ఉన్నాయి. మొత్తం 10 ఫ్లాట్స్‌ను ఒకేసారి కొనుగోలు చేశారు. వీటి విలువ దాదాపు రూ.24.95 కోట్లు ఉంటుందని అంచనా. ఇందులో 3, 4 బీహెచ్‌కే ఫ్లాట్స్ రెడీ టు మూవ్ కండీషన్‌లో ఉన్నట్లు తెలిసింది. ఈ ఫ్లాట్స్ మొత్తం 10,216 చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉన్నాయి. ప్రతి ఫ్లాట్‌కు రెండు కార్ పార్కింగ్ స్థలాలు ఉంటాయి. అక్టోబర్ 9న రిజిస్ట్రేషన్ కూడా పూర్తైనట్లు సదరు నివేదిక పేర్కొంది. ఈ డీల్ కోసం మొత్తం రూ.1.50 కోట్లు స్టాంప్ డ్యూటీ కింద తండ్రీ కొడుకులు చెల్లించినట్లు వెల్లడించింది. ఇక మొత్తం 10 అపార్ట్‌మెంట్స్‌లో రూ.14.77 కోట్ల విలువైన ఆరు ఫ్లాట్స్ అభిషేక్ బచ్చన్ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించగా.. మిగతా నాలుగు అపార్ట్‌మెంట్స్ బిగ్‌బీ పేరు మీద కొనుగోలు చేసినట్లు వెల్లడించింది.

చిరంజీవికి అక్కినేని నాగార్జున ఆహ్వానం

మెగాస్టార్ చిరంజీవి(%జష్ట్రఱతీఖఱయివవజఱ%) అక్కినేని జాతీయ అవార్డుకు ఎంపికయ్యారని తెలిసిందే. అక్టోబర్ 28న అవార్డు ప్రదాన కార్యక్రమం జరుగనుంది. %ూాచీ= చీఖ్ఱశీఱఖ్రీ ూాఖతీఎ% 2024 కార్యక్రమానికి ప్రముఖ బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో చిరంజీవికి ఆహ్వానం అందించాడు అక్కినేని నాగార్జున. చిరంజీవిని కలిసి అవార్డ్ సెర్మనీకి రావాల్సిందిగా ఆహ్వానపత్రికను అందించాడు నాగార్జున. దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఆర్కే సినీ ప్లెక్స్‌లో ఏఎన్నార్ శత జయంతి వేడుకలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమానికి నాగార్జునతో పాటు కుటుంబ సభ్యులు, ప్రముఖ దర్శకుడు రాఘవేంద్ర రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. రెండేళ్లకోసారి ఏఎన్నార్ అవార్డులు ఇస్తున్నామని.. ఈ సారి చిరంజీవికి ఇవ్వాలని నిర్ణయించుకున్నామని చెప్పాడు.

12 ఫెయిల్ నటుడి కొత్త చిత్రం.. 'ది సబర్మతి రిపోర్ట్' ట్రైలర్ రిలీజ్

బాలీవుడ్ నటుడు విక్రాంత్ మస్సే నటిస్తున్న తాజా చిత్రం 'ది సబర్మతి రిపోర్ట్' . రాశీ ఖన్నా, రిద్ధి డోగ్రా కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి రంజన్ చందేల్ దర్శకత్వం వహిస్తున్నాడు. గోద్రా రైలు దహనకాండ ఆధారంగా రూపొందుతున్న ఈ చిత్రాన్ని బాలీవుడ్ స్టార్ నిర్మాత ఏక్తా కపూర్ ఈ సినిమాను నిర్మిస్తుంది. ఈ సినిమాను నవంబర్ 15న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేసింది.

ఈ ట్రైలర్ చూస్తుంటే.. విక్రాంత్ మస్సే ఇందులో జర్నలిస్ట్ పాత్రలో కనిపించబోతున్నాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. 2002లో ఫిబ్రవరి 27న గుజరాత్‌లో జరిగిన గోద్రా ఘటన ఆధారంగా ఈ సినిమా రానుంది.అసలు ఏం జరిగిందంటే.. 2002లో ఫిబ్రవరి 27న గుజరాత్‌లోని గోద్రా రైల్వేస్టేషన్ నుంచి అహ్మదాబాద్‌కు వెళ్లేందుకు సబర్మతి ఎక్స్‌ప్రెస్ రైలు బయలుదేరుతుండగా ఎవరో చైన్ లాగడంతో రైలు నిలిచిపోయింది. ఒక్కసారిగా కొన్ని బోగీలపై రాళ్ల వర్షం మొదలైంది. ఎవరో దుండగులు ఓ బోగీపై పెట్రోల్ చల్లి నిప్పు పెట్టారు. దాంతో ఆ బోగీలోని 59 మంది సజీవదహనమయ్యారు. ఈ రైలు అయోధ్య నుంచి తిరిగి వస్తున్న యాత్రికులతో ఉంది. ఆ ఘటనను ఆధారంగా చేసుకుని ఈ సినిమాని రూపొందిస్తున్నారు. గోద్రా ఘటన అనంతరం అల్లర్లు గుజరాత్ అంతటా వ్యాపించాయి. ఈ అల్లర్లలో వెయ్యి మందికి పైగా మరణించారు.

అప్పుడే ఓటీటీలోకి శ్రీవిష్ణు స్వాగ్.. ఏ ప్లాట్‌ఫాంలోనంటే..?

టాలీవుడ్ యాక్టర్ శ్రీ విష్ణు ఇటీవలే ఎ౯ వ౧౯ ని నివాతో ప్రేక్షకుల ముందు కొచ్చాడని తెలిసిందే. హసిత్ గోలి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో పెళ్లి చూపులు ఫేం రీతూ వర్మ, దక్షా నగార్కర్ మరో కీ రోల్స్‌లో నటించారు. అక్టోబర్ 4న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రానికి బాక్సాఫీస్ వద్ద మిక్స్ డ్ రెస్పాన్స్ వచ్చింది.ఈ సినిమాను థియేటర్లలో మిస్సయిన వారి కోసం ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ వచ్చేసింది. స్వాగ్ ఇక డిజిటల్ ప్లాట్‌ఫాంలో తన అదృష్టాన్ని పరీక్షించుకోనుంది. స్వాగ్ ప్రస్తుతం పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతోంది. థియాట్రికల్ రిలీజ్ తర్వాత కేవలం మూడు వారాల్లోనే సర్‌ప్రైజ్ ఎంట్రీ ఇచ్చిన స్వాగ్ మరి ఓటీటీలో ఎలాంటి రెస్పాన్స్ రాబట్టుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది.హసిత్ గోలి చారిత్రక నేపథ్యం ఉన్న శ్వాగణిక వంశం కథకు కామెడీ టచ్‌ను జోడిస్తూ తెరకెక్కించిన ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూచిబొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. వివేక్ సాగర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.శ్రీవిష్ణు స్వాగ్‌లో దివాకర్ పేట ఎస్ఐ భవభూతితోపాటు మరో మూడు పాత్రల్లో నటించి వన్ మ్యాన్ షోలా సినిమాకు ముందుకు నడిపించా డనంలో ఎలాంటి సందేహం లేదు. ఇక వింజా మర వంశపు రాణి రుక్మిణి దేవిగా రీతూవర్మ రాజసం ఉట్టిపడే రాయల్ లుక్‌లో మెస్మరైజ్ చేసిందనే చెప్పాలి.

'నిద్ర పట్టడం లేదు.. సాయం చేయండి'.. ధావన్‌కు ఏమైంది..?

న్యూదిల్లీ-నవభూమి: ఈమధ్యే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన శిఖర్ ధావన్ లెజెండ్స్ లీగ్ క్రికెట్‌లో మెరిశాడు. తనదైన షాట్లతో అభిమానులను అలరించిన గబ్బర్.. ఉన్నట్టుండి ఓ పోస్ట్‌తో నెట్టింట వైరల్‌గా మారాడు. దాంతో, అసలు గబ్బర్‌కు ఏమైంది? అతడికి ఆరోగ్యం బాగానే ఉందా? అని అభిమానులు కంగారు పడుతున్నారు. ఇంతకూ ధావన్ ఏం పోస్ట్ పెట్టాడు? అది ఎందుకంత వైరల్ అయింది? తెలుసుకుందాం.ఇంటర్నేషనల్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన ధావన్ నిత్యం సోషల్ మీడియాలో చురుకుగా ఉంటాడు. ఏ విషయాన్నైనా అభిమానులతో పంచుకుంటాడు. అలాంటిది అతడు గురువారం రాత్రి 1030 గంటలకు నిద్ర పట్టడం లేదు. సాయం చేయండి అనే పోస్ట్ పెట్టాడు. దాంతో, అతడి ఆరోగ్యం దెబ్బతినిందా? ఏమై ఉంటుంది? అని ఫ్యాన్స్ ఒకింత ఆందోళనకు గురవుతున్నారు.ఆ పోస్ట్ చూసిన చాలామంది ధైర్యంగా ఉండు చాంపియన్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. భార్య అయేషా ముఖర్జీతో విడాకులు, కుమారుడు జొరావర్‌కు దూరంగా ఉండాల్సి రావడం కారణంగానే ధావన్ మానసికంగా సతమతం అవుతున్నాడని కొందరు అంటున్నారు. అయితే.. ఈ పోస్ట్ వెనుక మర్మం ఏంటో ధావన్ చెబితేగానీ తెలియదు అంటూ మరికొందరు వాపోతున్నారు.

115 ఇన్నింగ్స్‌లో

టీమిండియా తరఫున విజయవంతమైన ఓపెనర్లలో ధావన్ ఒకడు. రోహిత్ శర్మకు జోడీగా ఈ లెఫ్ట్ హ్యాండర్ ఎన్నో గొప్ప ఇన్నింగ్స్‌లు ఆడాడు. హిట్‌మ్యాన్ జతగా 2012 నుంచి 2021 మధ్య 115 ఇన్నింగ్స్‌లో 5,148 పరుగులు జోడించాడు. అయితే.. శుభ్‌మన్ గిల్ దూసుకు రావడంతో అతడి స్థానానికి ఎసరొచ్చింది. స్వదేశంలో శ్రీలంక, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్‌లలో గిల్, రోహిత్ ద్వయం బాగా హిట్ అయింది.

ఆధిక్యంలో న్యూజిలాండ్.. లాథమ్ కీలక ఇన్నింగ్స్

పుణె-నవభూమి: భారత్‌తో జరుగుతున్న రెండో టెస్టులో న్యూజిలాండ్ బ్యాటర్ టామ్ లాథమ్ కీలక ఇన్నింగ్స్ ఆడుతున్నాడు. రెండో రోజు టీ విరామ సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో.. న్యూజిలాండ్ జట్టు 20 ఓవర్లలో రెండు వికెట్లకు 85 రన్స్ చేసింది. దీంతో న్యూజిలాండ్ ప్రస్తుతం 188 రన్స్ ఆధిక్యంలో ఉన్నది. ఓపెనర్ టామ్ లాథమ్ 37 రన్స్ చేసి క్రీజ్‌లో ఉన్నాడు. టీ బ్రేక్‌కు ముందు 23 రన్స్ చేసిన విల్ యంగ్ ఔటయ్యాడు. అంతకుముందు ఉదయం కివీస్ స్పిన్నర్ సాంట్నర్ ఇండియన్ బ్యాటింగ్ లైనప్‌ను దెబ్బతీశాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఇండియా 156 రన్స్‌కు ఆలౌటైంది.

జీవితకాల నిషేధం ఎత్తేసిన ఆస్ట్రేలియా.. వార్నర్ కల నిజమయ్యేనా..?

పుణె-నవభూమి అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన ఆస్ట్రేలియా మాజీ ఓపెనర్ డేవిడ్ వార్నర్‌కు పెద్ద ఊరట. సుదీర్ఘ కెరీర్‌లో మాయని మచ్చలా నిలిచిన సాండ్ పేపర్ వివాదం నుంచి ఎట్టకేలకు డేవిడ్ భాయ్ బయటపడ్డాడు. ఆరేండ్లుగా అతడిని కెప్టెన్‌గా కాకుండా విధించిన జీవితకాల నిషేధాన్ని క్రికెట్ ఆస్ట్రేలియా ఎత్తేసింది. దాంతో, ఇకపై వార్నర్ బిగ్‌బాష్ లీగ్‌లో సారథిగా ఎంపికయ్యే అవకాశముంది. ఇంతకూ వార్నర్ ఈ వివాదంలో ఎలా చిక్కుకున్నాడో తెలుసా?

ఆస్ట్రేలియా జట్టు 2018 మార్చిలో దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్లింది. కేప్‌టౌన్‌లో టెస్టు మ్యాచ్ సమయంలో ఆసీస్ ఆటగాడు కామెరూన్ బ్యాన్‌క్రాఫ్ట్ (%ఝుఎపతీశీఅ ఢీఖఅఖతీఖ్%) సాండ్‌పేపర్‌తో బంతిని రుద్దుతూ కెమెరా కంట పడ్డాడు. అతడిపై విచారణ జరపగా.. బాల్ ట్యాంపరింగ్‌లో వార్నర్, స్టీవ్ స్మిత్‌ల హస్తం కూడా ఉందని తేలింది. దాంతో, ఆసీస్ ఆటగాళ్లపై మీడియాలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**